# అభిసారిక

Oct. 1955

8 అణాలు



## ఈ సంచికలో

ధనికొండ, భరద్వాజ, వజ్రపాణి, మొదలైన వారి రచనలూ, దిగంబరత్వం, సందేహాలకు సమాధానాలు, వార్తాప్రపంచం మొదలైన వైజ్ఞానిక విషయాలూ, అవీ, ఇవీ, ఇంకా ఎన్నో-


లైంగిక విజ్ఞానం కొరకు చదివి తీరవలసిన పుస్తకాలు.
అత్యుత్తమ శాస్త్రీయ గ్రంథాలకు సామాన్యులకు కూడా
అర్థమయ్యే తెనిగింపు.

| | | |
|---|---|---|
| 1. సిగ్గు | హావలాక్ ఎల్లీస్ | రూ. 1-0-0 |
| 2. ఋతుధర్మాలు | .... | రూ. 1-0-0 |
| 3. లైంగిక విజ్ఞానం | .... | రూ. 1-0-0 |
| 4. ప్రణయ కళ | .... | రూ. 1-0-0 |
| 5. స్వరతి | ... | రూ. 1-0-0 |
| 6. గర్భనిరోధం (సచిత్రం) | .... | రూ. 0-8-0 |

పుస్తకాల ఖరీదుకు రూ. 0-8-0 అధికంగా పంపినవారికి రిజిష్టర్డు పోష్టులో పంపబడుతవి.

అభిసారిక కార్యాలయం, మద్రాసు, 17.

# జ్యోతి

అక్టోబర్ సంచిక విడుదలైంది.

ఈ సంచికలో—

ధనికొండ, బులుసు-జీ-ప్రకాష్, దాసు, వనశ్రీ, పాంచాలి, ఖాండేకర్, వి. రామకృష్ణ, సులోచన, మొదలైనవారి కథలూ, చిన అంకయ్య నాటిక, వజ్రపాణి, సోమసుందర్, జీవన్, ఉషశ్రీ, కవిరావు మొదలైన వారి గేయాలూ, గ్రంథసమీక్షలు, లోకసంచారం, పతితల ఉత్తరాలూ, వ్యంగ్యచిత్రాలు, నవ్వుపువ్వులు, సుభాషితాలు మొదలైన వివిధ విషయాలు, చిత్రసీమ, ప్రశ్నలు జవాబులు, ప్రజాభిప్రాయం, మొదలైన సినిమావిషయాలూ అవీ, ఇవీ, ఇంకా ఎన్నో-

160 పేజీలు : త్రివర్ణ ముఖచిత్రం.

విడిప్రతి 8 అణాలు.

సంవత్సర చందా : రూ. 6-0-0

లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.

జ్యోతి కార్యాలయం,

4, బాలుమొదలి వీధి, మద్రాసు-17.

# అభిసారిక

సచిత్ర విచిత్ర మాస పత్రిక

సంపాదకుడు: ధనికొండ హనుమంతరావు

సంపుటి: 3 | అక్టోబర్, 1955 | సంచిక 4


అణుశక్తి కనుగొనబడిన తర్వాత ప్రపంచం అతివేగంగా ముందుకు దూకుతోంది. అణుశక్తిని శాంతియుత కార్యాలయకు ఉపయోగించటం సర్వమానవ శ్రేయోదాయకమనే సంగతి కొత్తగా చర్చించనవసరంలేదు.

యీ అణుశక్తితో అనేక వ్యాధుల్ని నివారించటం, చికిత్స చేయటంలో శాస్త్రజ్ఞులు కృషిచేస్తున్నారు.

గర్భనిరోధం ప్రపంచానికి కంతకూ సంబంధించిన సమస్యగా వుంది. రేడియో ధార్మికశక్తివల్ల వీర్యకణాలు తమ శక్తిని కోల్పోయి, గర్భధారణకు నిరుపయోగాలు కావటం శాస్త్రజ్ఞులకు తెలిసిన విషయమే. యీ ధార్మికశక్తిని ఉపయోగించి, అవసరమైనప్పుడు శాశ్వత గర్భనిరోధాన్ని అమలుజరిపే విధానాలను శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు. ధార్మికశక్తి ఎంతవరకూ ప్రసారితం కావాలనేది ముఖ్య సమస్య.

త్వరలోనే శాస్త్రజ్ఞులు ఒక నిర్ణయానికివస్తే, అతి చౌకగా, నలుగురికీ అందుబాటులో ఉండేట్లు కొత్తరకం గర్భనిరోధక సాధనం మనకు లభ్యమవగలదు. ★

# వార్తాప్రపంచం

గర్భాన్ని నిశ్చయించేందుకు కొత్తరకం పరీక్ష కనిపెట్టబడింది. స్టిగ్మోనేని బ్రోమైడ్ అనబడే రసాయనిక పదార్థాన్ని కండలోకి ఇంజక్ట్ చేసినప్పుడు, ఆమె గర్భవతి కానట్లయితే బహిష్టు స్రావం కనిపిస్తుంది. యీ విధంగా 3 ఇంజక్షన్లతో దాదాపు ఖచ్చితంగా గర్భవతి అవునా కాదా అని తేల్చవొచ్చు. 83 స్త్రీలమీద చేసిన పరిశోధనల్లో యీ విధానం 94.1% విజయవంతమైంది. యీ రసాయనిక పదార్థంవల్ల దుష్ఫలితాలు లేవు. అనవసరంగా ఆలస్యమైన బహిష్టును సక్రమ పరిచేందుకు కూడా ఉపయోగపడుతోంది.

★

బ్రిటన్‌లోని కారాగారసంస్కరణలో, శిక్షల్ని అనుభవించే వారిలో మార్పులు తెచ్చేందుకు సంగీతం ఒక సాధనంగా గుర్తించబడింది. మరి సంగీతాన్ని అనుభవించటం, సాధనచేయటంవల్ల మానవత్వమే తిరిగిపొందే అవకాశాలుంటవనే అభిప్రాయాన్ని మేధావులు ఒప్పుకున్నారు.

★

టైఫాయిడ్ జ్వరానికి 'సిన్నామిటన్ బి' అనబడే కొత్తరకం ఏంటిబయాటిక్ కనిపెట్టబడింది. $2\frac{1}{2}$—11 సం. ల వయసుల్లోవున్న 16 మంది పిల్లలమీద యీ కొత్తమందు ప్రయోగించబడింది. వీరిలో ముగ్గురిస్థితి మరీ అధ్వాన్నంగానూ, తొమ్మిదిమందిస్థితి అధ్వాన్నంగానూ, నలుగురిస్థితి ఒక మాదిరిగానూ వుంది.

2 నుంచీ 6 రోజుల్లోగా యీ పిల్లలందరూ వ్యాధితీవ్రత నుంచి బైటపడ్డారు. మిగతా మందులవలె టైఫాయిడ్ క్రిములు పెరగ

కుండా చూడటమే కాకుండా, యీ కొత్తమందు, వాటిని పాత మారుస్తుంది.

★

ఆటమిక్ పవర్ స్టేషన్‌లో పనిచేసేవారిలో వంధ్యత్వం ప్రాప్తించటం, లేదా అసాధారణమైన శిశుజననాలు కలగటం జరిగే అవకాశాలు ఎన్నోఉన్నవి. ఒక్కసారే శక్తివంతమైన రేడియోధార్మిక శక్తిని ఎదుర్కోవటంకన్న, చాలాకాలంగా కొద్దికొద్ది మోతాదుల్లో ఎదుర్కోవటం ఎక్కువ హానికరం. కంటికిరాగల హానికూడాగొప్పది.

ఐతే రేడియో ధార్మికశక్తి సహాయంతో శాశ్వత గర్భనిరోధం సాధ్యమా అనే ప్రశ్నవొస్తుంది. యీ పద్ధతిలో ఐతే చాలా తేలిగ్గానూ, చౌకలోనూ జరగొచ్చు. కానీ ఎంత మోతాదులో ఇది జరగాలో ఇంకా కనుగొన బడవలసివుంది. స్త్రీ కన్న పురుషునికి యీ మోతాదు అధికంగా కావాలని కూడా తేలింది.

★

ఇండియాలో జననాల రేటు క్రమంగా తగ్గుతోంది. 1939-వ సం. నుంచీ 1954 వరకూ, వివిధ రాష్ట్రాలలో సరాసరిన వెయ్యి జనాభాకు 39.9 పెరుగుదల ఉండేది. 1940-50 సం. ల మధ్య యీ సరాసరి, వెయ్యి జనాభాకు 25.5 కు దిగింది.

అస్సాంలో యీ తగ్గుదల చాలా అధికంగావుంది. 1949 లో జననాల రేటు వెయ్యికి 29.5 వుంటే 1952 లో ఇది 14.8 మాత్రమే వుంది. బొంబాయి రాష్ట్రంలో చెప్పుకోదగ్గ మార్పులేదు—34.5 నుంచి, 33.3కు దిగింది.

★

అమెరికన్ శాస్త్రకారులు కొత్తరకం ఆటమిక్ ఎక్స్‌రే యంత్రాన్ని కనిపెట్టారు. ఇది టైప్‌రైటర్‌కన్న చిన్నదే కాకుండా, విద్యుత్‌శక్తి అవసరం లేకుండానే పనిచేస్తుంది. దీనిబరువు 20 నుంచీ 50 పౌన్లు మాత్రమే ఉండటంవల్ల, ఎక్కడికిపడితే అక్కడికి తేలిగ్గా

మోసుకొని వెళ్ళొచ్చు. ఏ ఎముకలు విరగటమన్నా జరిగినప్పుడు, వెనువెంటనే ఆ రోగి స్థితి తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. రోగి వేరొక స్థలానికి తీసుకొనిపోవటంవల్ల శ్రమే కాకుండా, దెబ్బతిన్న అంగం మరింతగాయానికి గురవకుండా, యీ యంత్రం కాపాడగలదు. అణుశక్తిని ఉపయోగించటంవల్ల దీంతో పనిచేయటం తక్కువ ఖర్చులోనే కుదురుతుంది.

బొమ్మతీశాక, దాన్ని కడిగేందుకు నీరుకానీ, మరే ఇతర రసాయనిక పదార్థం కానీ అవసరం లేదు.

★

ఏదైనా నెప్పితో డాక్టర్ దగ్గిరికివెళ్తే, ముందు ముందు రేడియో ఏక్టివ్ మాత్ర ఇవ్వబడుతుంది: చాలా కొద్ది మోతాదులోనే యీ ఏక్టివిటీ ఉంటుంది. ఇందువల్ల డాక్టర్ సరైన కారణాన్ని తేలిగ్గా తెలుసుకోగలుగుతాడు.

★

పైకి చాలా ఎత్తుకు వెళ్ళటంవల్ల కాస్మిక్ కిరణాలవల్ల మానవునికి ప్రమాదమనేది నిజంకాదని తేలింది. యీ కిరణ ప్రసారంవల్ల జుట్టుమాత్రం తెల్లబడుతుంది. 17 నుంచీ 23 మైళ్ళ ఎత్తువరకూ పంపబడిన ఎలుకలూ, కోతుల్లో జరిగిన మార్పుల్నిబట్టి యీ విషయాన్ని తేల్చారు.

★

ఇండియా ఏటా పరదేశాలనుంచి 18 నుంచీ 20 కోట్ల విలువగల మందుల్ని దిగుమతి చేసుకొంటుంది. యీ మందుల తయారీలో రష్యా సహాయం చేసేందుకు ఒప్పుకుంది. ఇందువల్ల సగం ధరలకే మందులు తయారు కాగలవు.

★

35 దేశాలనుంచి వొచ్చిన 100 మంది వనితలు, ఇటీవల కొలంబోలో సమావేశమై, స్త్రీలు తమతమ ప్రభుత్వాలను వొత్తిడిచేసి, వ్యభిచారాన్ని నిర్మూలించేదాకా నిద్రపోరాదని తీర్మానించారు. దేశానికొక నీతి అంటూ లేదనీ, వ్యభిచారానికి ఒక స్త్రీయే కాకుండా,

పురుషుడుకూడా అవసరం కనుక, ఉభయులూ శిక్షార్హులనీ, చిత్రాలలో కామోద్రేక సన్నివేశాలూ, ముద్దులూ ఉండరాదనీ, వీటిని సాధించటం తమ కనీస కర్తవ్యమనీ నిర్ణయించి, సమావేశమైన వారందరూ, తమ శక్తివంచన లేకుండా ఆదర్శ సాధనకు నడుం కడతామని ప్రమాణాలు చేశారు.

★

కొరియాలో చో-కి-ఛోక్ అనే 19 సం. ల యువకుడు శస్త్ర చికిత్స ద్వారా స్త్రీగా మారిపోయ్యాడు. పోలీసులు ఇలాంటి దానికి తమ అభ్యంతరాన్ని ప్రకటించారు. యువకులందరూ యువతులవుతారని వారి భయమట.

★

కుష్టువ్యాధి వెనువెంటనే చికిత్స తీసుకోవటంవల్ల, కుదిరేదే ననే అభిప్రాయాన్ని ప్రముఖ వైద్యులు వెల్లడించారు. సల్ఫోన్ అనబడే రసాయనిక పదార్థం దీనికి ఉపయోగిస్తుంది. సంవత్సరంపాటు దీన్ని సేవించేందుకు అయే ఖర్చు రూ 3-12-0 మాత్రం.

★

ఏ దాంపత్యం ఎంతవరకూ సౌఖ్యదాయకమౌతుందో ముందుగానే చెప్పగలిగేందుకు ఒక యంత్రాన్ని బ్రిటిష్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. శారీరక లోపాలకన్న, మానసికమైనవే దాంపత్యాలకు చెరుపుగా పరిణమిస్తున్న సంగతి కలకాలంగా గమనించబడుతూ వుంది.

ఇక యీ యంత్రం అబద్ధాలు చెప్పేవాణ్ని కనిపెట్టే యంత్రానికి నకలుగా వుంటుంది. దంపతులు కాబొయ్యే స్త్రీ పురుషుల తల మీాద ఒక డిప్పను పెట్టటంవల్ల వారి మెదడులోని ఆలోచనా తరంగాల శక్తి కనుగొనబడుతుంది. ఇది దాదాపు సమానంగా ఉన్నట్లయితే. ఆ దాంపత్యం సాఫీగా సాగవొచ్చని అంచనా వేయబడుతుంది.

★

తలమీాది వెంట్రుకల్ని పరీక్షించి ఒకవ్యక్తి స్త్రీయో పురుషుడో చెప్పడమేకాకుండా, ఎంత వయస్సోకూడా చెప్పగలిగే పద్ధ

తిని శాస్త్రకారులు కనుగొన్నారు. దీనికి పోలరైజింగ్ మైక్రాస్కోప్, రిఫ్రాక్టోమీటర్ సహాయపడుతవి.

శిశుజననం నుంచీ 20 సం. ల వయస్సువరకూ శిరోజాలలో కలిగేమార్పుల్ని జాగ్రత్తగా పరిశీలించటం వల్ల కొన్ని సామాన్య సత్యాలు బైటపడినవి. శిశువు పుట్టినప్పుడుండే వెంట్రుకలు రాలి పోయి, మెత్తని వెంట్రుకలు రా నారంభించటం మొదటి పెద్దమార్పు. మొదటి 2 సం. లలోనూ తలవెంట్రుకలు చాలా త్వరత్వరగానూ, స్పష్టంగానూ మార్పుచెందుతవి. 3-వ సంవత్సరంనుంచీ, 7-వ సంవత్స రంవరకూ, దాదాపు ఏ మార్పూవుండదు. ఈ వయస్సులో మొగపిల్లల శిరోజాలకూ, ఆడపిల్లల శిరోజాలకూ భేదాన్ని కనిపెట్టటంచాలాకష్టం.

8-వ సంవత్సరందాటాక ఆడపిల్లల శిరోజాలు రిఫ్రాక్టివ్ ఇండె క్స్‌లో విశేషంగా పడిపోతుంది. ఇది 16-వ సంవత్సరంవరకూ సాగు తుంది. యీ వయస్సులో మొగపిల్లల్లోకూడా యీ మార్పు జరుగు తుంది. 16-వ సంవత్సరానంతరం ఆడపిల్లల శిరోజాల్లోనూ, మొగ పిల్లల శిరోజాల్లోనూ పెద్దభేదం వుండదు.

★

గర్భం ధరించాక స్త్రీ తన పూర్వపు బరువుకు నూటికి 17 పౌంతులు అధికంగా తూగుతుంది. సామాన్యంగా 20 నుంచీ, 25 పౌన్ల పెరుగుదల వుంటుంది. ★

---



# రూపవాణి

సెప్టెంబరు సంచిక విడుదలయింది

లోకంతీర్పు, కన్యాశుల్కం అభిప్రాయ సేకరణోద్యమం, గోపాలరెడ్డి, స్థానంవారి విజ్ఞానమింతేనా? ఫిలింజర్నలిస్టులకర్తవ్యం.... ఇంకా ఎన్నో!!

వివరములకు:

16, సుంకురామచెట్టి వీధి, మద్రాసు 1.




[ఉపక్రమణిక]

వాతావరణం ఉత్సాహకరంగా లేదు.

వస్తువుల మీదా, పరిసరాల మీదా బద్ధకం దోబూచులాడుతున్నది. ముడి సరుకు లొక్కొక్కటే తరిగి పోతున్నాయి; కొంగ్రొత్త రూపాలు ధరించి ఒక ప్రక్కకు జేరు కొంటున్నాయి. అప్పటికే కాలాతీతమయింది. అయినా బ్రహ్మదేవుడిది గమనించినట్లు లేదు. ఇంకా క్రొత్త క్రొత్తవి సృష్టిస్తూనే ఉన్నాడు. ఒక మూలకు జేరుస్తూనే ఉన్నాడు. ఇటువంటి పొరబాట్లు, ఇటీవల తరుచుగా చేస్తున్నాడు సృష్టికర్త. నిజానికి విశ్రుంతవ్యాలు కానే కావు. కానీ పెద్ద వాడన్న గౌరవం కొందీ, చూసీ చూడనట్లు పోనిస్తున్నారు. పోనిస్తున్నారన్న సంగతి బ్రహ్మకు తెలియనే తెలియదు.

బోలెడంత వేళ మించి పోయిందన్న స్పృహ లేని వాడల్లే బ్రహ్మదేవుడు తలవంచుకొని ఇంకా సృష్టిని నిర్వహిస్తూనే ఉన్నాడు. జ్ఞాపకం చేయవలసిన బాధ్యత ఉన్నా, జ్ఞాపకం చేయలేక పోతున్నాడు భాండారికుడు. ఉన్నట్టుండి బ్రహ్మదేవుడు ఇలా అన్నాడు: 'ఓయీ! భాండాగారంలో, ఇంకా ఏమేమి మిగిలి ఉన్నాయి?'

ఏమేమి ఉన్నదీ సృష్టికర్తకు తెలీదు. ఆ లెక్కా డొక్కా చూస్తున్న వాడు భాండారికుడేనూ.

'అన్నీ అయిపోయాయి స్వామీ! ముఖ్యమైనవేమీ లేవు' అన్నాడు భాండారికుడు.

'ముఖ్యాముఖ్యాలతో నిమిత్తం లేదుతా భాండారికా! ఉన్నవేమిటో చెప్తే చాలు.'

భాండారికుడు లెక్కల పుస్తకం తిరగవేసి పెదవి విరుస్తూ ఇలా అన్నాడు.

'నిరంతరం, అత్యధికంగా తమరు సృష్టి జరపడంవల్ల, ప్రధాన పదా

ర్థాలన్నీ ఖర్చయిపోయాయి. దాదాపు ఏమీ లేవనే చెప్పవచ్చు. కాకపోతే, పెద్ద మొత్తంలో 'కాంతి' కొద్దిగా 'కరుణ' మిగిలి ఉన్నాయి. దేవరవారు-కావలిస్తే-ఈ లెక్క తనిఖీ చేసుకోవచ్చు ..

'అక్కర్లేదు' అన్నాడు బ్రహ్మదేవుడు 'వాటినే ఇలా తీసుకురా!'

విసుక్కుంటూ భాండారికుడు కాంతినీ కరుణనూ తెచ్చి బ్రహ్మ ముందుంచాడు.

'ఇక నువ్వు వెళ్ళవచ్చు' సంతోషంతో భాండారికుడు వెళ్లిపొయ్యాడు.

బ్రహ్మదేవుడు తాపీగా కుర్చీలో కూచుని, ఈ రెండు పదార్థాలతోటీ ఓ మూర్తిని తయారుచేశాడు. వాతావరణం నిశ్శబ్దంగా ఉండటంవల్లా, త్వరగా చేయవలసిన అవసరం లేకపోవటంవల్లా, మరొకరుచూస్తారన్న భయం, అంతకన్నా లేకపోవటంవల్లా బ్రహ్మదేవుడు మనస్ఫూర్తిగా ఆ మూర్తిని నిర్మించాడు. తీరా తయారైన తరువాత, బ్రహ్మకే ఆశ్చర్యం వేసింది. తను ఇటువంటి మూర్తిని, అందునా స్త్రీమూర్తిని చేయాలని అనుకోలేదు. ఇలా చేయగలనని కూడా తనకు తెలీదు. ఈ తెలియక పోవడానికి కారణం, బహుశః బాహ్యవాతావరణం కావచ్చు. సమూహాల వత్తిడికి తన మనస్సు లొంగిపోయి, సౌందర్య మూర్తులను తయారించడానికి వెనుకంజ వేసిఉండవచ్చు. ఏది ఏమయినా, తను చాలాకాలంగా కలలు గంటున్నదేదో ఈనాడు చేతికి దొరికినట్లు బ్రహ్మ మనస్సు ఉల్లాసంగా ఉన్నది.

బ్రహ్మదేవుడు పరిశీలనగా ఆ స్త్రీ మూర్తివైపు చూశాడు. బ్రహ్మాండాన్ని తన సౌందర్య తీవ్రతలో తపింప చేసే లాగున్నదా మూర్తి. తన గొప్పకు తానే సంతోషించాడు. భుజాలెగరేశాడు. ఆ స్త్రీ మూర్తికి ప్రాణంపోశాడు.

స్త్రీ మూర్తి మెల్లగా కళ్ళు విప్పింది. దిశాంతాలలోని తమోరాసులు భయంతో ముక్కలయినాయి. పెదవులు కదిలించింది. నెల వంక సిగ్గుపడ్డది.

ఆసక్తిగా ఆ స్త్రీ వైపే చూస్తున్నాడు బ్రహ్మ. ఛట్టున తన జీవితపు తొలి సంజ వేళలు జ్ఞాపక మొచ్చాయి. తనూ సరస్వతీ కలిసి, పాడిన పాటలు, ఆడిన ఆటలు, మందాకినీ సైకత స్థలాలలో, వెన్నెల క్రీడలు... కేవలం శిథిల స్మృతులు. కాలం గడిచింది. యౌవనం దిగజారిపోయింది. సరస్వతి శరీరం ఆనాటి పోడిమిని కోల్పోయింది. కానీ తను మాత్రం అలా కాదు. తనింకా యౌవనవంతుడే! తన మనస్సింకా— అంత వైరాగ్య దశకు రాలేదు...

హఠాత్తుగా బ్రహ్మదేవుడు పాతికేళ్ళ కుర్రవాడైనాడు. కనీసం అయినట్టు అనుభూతి పొందాడు. వెనుకటి జవసత్వాలు తిరిగి వచ్చినట్లు భావించాడు. ఆ మహా సౌందర్య రాశిని సమీపించి, తన అభీష్టాన్ని ఎరుకపరిచాడు.

కానీ,

ఆ స్త్రీ అంగీకరించలేదు. బ్రహ్మదేవుడి నాలుగు తలకాయలు, ఆవిడకు వికారంగా కనిపించాయి. అతని వార్థక్యం ఆవిడకు ఎబ్బెట్టు కలిగించింది.

బ్రతిమిలాడాడు. భంగపడ్డాడు. మహోన్నతమైన ఆశలు చూపించాడు.

ఈ చతుర్దశ భువనాలకూ నిన్ను అధికారిణిని చేస్తానన్నాడు బ్రహ్మ.

అతని క్షుద్రత్వం మరింత నగ్నంగా ఆమెకు గోచరించింది. నిర్లక్ష్యంగా ఓ నవ్వునవ్వి, బయలు దేరింది.

బ్రహ్మదేవుని అనురాగం అంతరించింది. ఆ స్థానం ఆగ్రహం ఆక్రమించింది. తనలాంటి గొప్పవాడు కోరితే, ఇదితిరస్కరిస్తుందా? ఎంత అహంకారం అనుకొన్నాడు. ఈ అహంకారాన్ని అణచాలను కొన్నాడు.

'ఓ ఆడదానా! నిన్ను శపిస్తున్నాను.'

'మంచిది' అన్నదా స్త్రీ, వెనక్కు తిరక్కుండానే.

'నీ సౌందర్యానికి, యౌవనానికి విలువలేకుండా పోవుగాక.' అని శపించాడు బ్రహ్మదేవుడు 'శ్యామిలకా!'

'ప్రభూ!' అన్నాడు శ్యామిలకుడు.

'ఈ స్త్రీ దేవలోకంలో ఉండదగదు.'

'చిత్తం'

శ్యామిలకుడు, ఆ స్త్రీని బ్రహ్మలోకంనుండి తక్షణమే, భూలోకం వైపు గెంటి వేశాడు.

ప్రచండమైన కాంతులను విరజిమ్ముతూ, శరవేగంతో, ఒక దీధితీ శకలం, భూలోకంవేపు దూసుకుపోనారంభించింది.

బ్రహ్మదేవుడు, ఆ కాంతి ఖండం వేపు తదేకంగా చూశాడు. అది క్రమక్రమంగా, అతని దృక్పథంనుండి అంతర్హితం కాసాగింది.

'జయా!' అని కేక వేశాడు బ్రహ్మ.

ఆ కేక నలుదిక్కులకు ప్రసరించి, దిశాభిత్తికలను తాకి, ముక్కలయి, ఛిద్రుపలైంది. ఆ శిధిలాలను చూస్తుంటే అతని గుండె, లవిసిపోయాయి. ఒక్క అడుగైనా కదలలేక, అక్కడే కూలబడ్డాడు పాపం!

★

## [పూర్వ కథ]

శివరామయ్య భార్య ప్రసవించింది. అత ననుకొన్నట్టు మగ నలుసు కలగలేదు. ఆడముండే పుట్టింది. మగవాడయి నట్లయితే శివరామయ్య ఆనందానికి, అవధులుండేవిగావు...ఏది ఏమయితే నేంగాక, అనుకొన్నది అనుకొన్నట్లు జరగలేదు. అందుకే అతని కేకోశానా సంతోషంలేదు. లేదు సరిగదా విచారంగూడా ఉన్నది.

చూడవచ్చిన అమ్మలక్కలు శివరామయ్య అదృష్టాన్ని ఆకాశానికెత్తారు. పిల్ల బంగారపు బొమ్మట. చూడటానికి రెండు కళ్ళూ చాలవట. ఒక ముసలమ్మ ఈ మాటే శివరామయ్యతో అన్నది గూడాను. పైపై మెరుపులకుగాను శివరామయ్య 'ఆఁ ఏదోలెండి' అన్నాడు, లేని నవ్వును తెచ్చిపెట్టుకొని.

బారసాల జరిగింది. పిల్లకు జయమ్మ అని నామకరణం చేశారు.

## [ఉత్తర కథ]

ఇది జరిగి ఇప్పటికి పదహారేళ్ళయింది. అప్పటికీ ఇప్పటికీ శివరామయ్య పరంగా; చెప్పుకోదగిన పరిణామాలు చాలా జరిగాయి. అతని భార్య వరసాగ్గా ముగ్గురు ఆడపిల్లల్నీ, ఇద్దరు మగ నలుసుల్నీ ప్రస

యితే, జయకూ తనకూ ఎప్పుడు పరిచయం కలిగిందో, ఎలా కలిగిందో చెప్పగలిగి ఉండేవాడు. ఒకవేళ ఎలాకలిగిందో ఇతరులతో చెప్పడానికి సుందరానికి కొన్ని అభ్యంతరాలుండొచ్చు. అలా చెప్పడంవల్ల ఏవో ఇబ్బందులున్నాయి గనుక చెప్పలేదని సరిపెట్టుకోవచ్చు. అయితే తనకు తను చెప్పుకోవడానికి ఏ అభ్యంతరాలూ, ఇబ్బందులూ ఉండనవసరంలేదు. అయినా సుందరం చెప్పుకోలేకపోయినాడంటే, అది ఏవిధంగానూ సమర్థనీయంకాదు. కొన్నిసార్లు సరదాగానూ, ఇంకొన్నిసార్లు పట్టుదలతోనూ, సుందరం ఆలోచించాడు. అదేమి గ్రహచారమోగానీ, సుందరం తనకు తనైనా చెప్పుకోలేక పోయాడు.

ఇదొక ముఖ్య సమస్యగా సుందరం ఎప్పుడూ భావించలేదు. నిజానికటువంటిది కానుగూడా కాదు. అంతగా అవసరమొస్తే జయను అడగొచ్చు. ఆవిడ ఎటుగూడీ చెబుతుంది. ఇప్పుడున్న ఉద్ధృతదశలో, జయ ఇదే గాదు: ఏ పనైనా చేస్తుంది. ఏ సాహసానికైనా సిద్ధపడుతుంది. ఎందుకంటే జయ మనస్ఫూర్తిగా సుందరాన్ని ప్రేమించింది. ఇలా ప్రేమించడానికి గల కారణాలు ఆమెవద్ద సిద్ధంగా ఉన్నాయి. ఒకటేమిటంటే సుందరం మాంచి తెలివిగలవాడు. టెక్కులేదు. గీర్వాణంలేదు. మీదుమిక్కిలి ఆడవాళ్ళంటే గౌరవభావమున్నది. స్త్రీలను ఉద్ధరించాలనీ, ఏవో హక్కులివ్వాలనీ, పురుషుల్తో సమానఫాయిదాలో వారూ ఉండేందుకు అవకాశమివ్వాలనీ, ఆస్థిపాస్తుల్లోగావును-మగవారితోబాటు భాగస్వామ్యం ఉండాలనీ, కాలేజీ సమావేశాల్లో అనడం తనకు తెలుసు. ఈ విషయాలమీద అతను పత్రికల్లో వ్రాసిన వ్యాసాలుగూడా చదివింది. అవి చదువుతుంటే సుందరం మానవమాత్రుడుగా జయకు కనిపించలేదు. దిక్కుమాలింది-ఆవిడకు నమ్మకం లేదుగానీ, ఉంటే సుందరాన్ని దేవతుల్యుడనే అనేది. అన్నింటికంటే ఆమెనాకర్షించిన సుగుణం ఇదేనూ. వేలాది సంవత్సరాల నుండీ, దారుణంగా, అమానుషంగా అణచివేయబడిన వర్గానికి ప్రతినిధి జయ. దిక్కుతోచక, అల్లాడిపోతున్న తరుణంలో, కొత్త గొంతుకతో అభయ ప్రదానం చేశాడు సుందరం. కృతజ్ఞతాపూర్వకంగా, ఆమె మనస్సును సుందరానికి అర్పితం చేసింది. ఇందులో జయను తప్పుపట్టడానికి అవకాశం లేదు. దాహంతో గిలగిల్లాడుతూ దిక్కుతోచక అల్లాడిపోతున్నప్పుడు, 'అదుగో! అక్కడ విశ్రాంతిశాల ఉంది. రండి. విశ్రమించం'డంటూ ఆహ్వానించిన వ్యక్తికి కృతజ్ఞత చెప్పకపోతే నువ్వేం మనిషివి?

అయితే ఈ కృతజ్ఞతను స్వీకరించేందుకు సుందరానికన్నో అభ్యంతరాలున్నాయి. నిజమే! జయ లక్షణంగా ఉంటుంది. ఆవిడ కేలోపమూ లేదు. భగవంతుడింత అందమిచ్చాడు. ఇన్ని తెలివితేటలిచ్చాడు. వారి వంశంగూడా, ఎక్కడా మచ్చలేనిది. అదీగాక ఆవిడ తనను ప్రేమిస్తున్నది. ఇంతకంటే-నిజంగా తను కోరవలసిందిగూడా ఉండదు. ఇటువంటిది లభించాలన్నా, పూర్వజన్మ సుకృతం ఉండాలి. అయినా తను జయను ప్రేమించలేదు. ప్రేమించినా పెళ్లిచేసు

కోలేదు. ఏవోబులబుచ్చకం కబుర్లు చెప్పి, ఆవిణ్ణి అన్యాయం చెయ్యడానికి తన మనస్సు అంగీకరించదు. చాలామంది వెధవలను కొంటున్నట్లు తమ మధ్య మరొక సంబంధం ఏదీ లేదు. ఆ 'మరొక సంబంధం, కలిగించుకోవడం కష్టమనీ కాదు, ఆ అవకాశాలు లేకా కాదు. తనకే ఇష్టం లేదు. ఈ ఏణ్ణర్థం పరిచయంలో, తను ఏ నిమషాన ఓ అడుగు ముందుకేసినా, జయ తన కౌగిలిలోకి వస్తుంది. అలా రావడానికి ఆమెగూడా సిద్ధంగా ఉన్నట్టు తనకు తెలుసు. అయినా తను 'ముందడుగు' వెయ్యనూ లేదు, జయను కౌగలించుకోనూ లేదు. కావాలనే తనా పనికి దూరంగా ఉన్నాడు. అంతేగానీ, చలపతి రావన్నట్లు, పిరికితనంతో కానే కాదు.

అంత మాత్రాన జయపట్ల తనకు సుహృద్భావం లేదనుకోవడం, ఏమంత వివేక మనిపించుకొంటుందీ? నిజమే! ఆవిణ్ణి తను 'భార్య'గా చేసుకోదలిచినట్లయితే, కాలుజారినా తప్పులేదు. తనకా ఉద్దేశ్యం ఎంత మాత్రం లేదే! ఉన్నదని జయ అనుకొంటున్నది. పిచ్చిపిల్ల! ఈ భ్రమతో ఆవిడ గాలిమేడలు కట్టిందన్నా ఆశ్చర్యం లేదు. ఎప్పుడో ఒకప్పుడా మేడలు విధిగా కూలిపోతాయి. ఆ శిధిలాల వైపు దిగ్భ్రమతో చూసే జయను ఊహించుకొంటుంటే మనస్సు వికావికలయి పోతున్నది. ఆ క్షణాన జయ ఆత్మహత్యకు పాల్పడ్డా పాల్పడవచ్చు. అయినా అది తన తప్పుకాదు. తను సాధ్యమైనంత వరకూ దూరం జరగాలనే ప్రయత్నిస్తున్నాడు. ఆ ప్రయత్నాలను ఆవిడే స్వయంగా పడగొడుతున్నది. తను దూరమైన కొందికీ, రెట్టింపు శక్తితో తన సమీపానికొస్తున్నది. కనీసం రావాలని యత్నిస్తున్నది. ఆవిడ చేస్తున్న ఈ కర్మకాండకు తనా బాధ్యుడు?

ఈ విషయమై, గట్టిగా చెబుదామని తను రెండుమూడుసార్లు ప్రయత్నం చేశాడు. పనిగట్టిన దానిలా, జయ తనకా అవకాశ మివ్వలేదు. ఆవిడ ధోరణి చూస్తుంటే, తను ఏదో ఓ క్షణాన జారిపోక తప్పదనీ, అలా జారిపోకుండా తను జాగ్రత్తగా వ్యవహరించాలనీ అనుకొంటున్నట్లుంటుంది. నిజంగా అటువంటి అభిప్రాయం జయకు లేకపోవచ్చు. కానీ తన అంతరాత్మ సుందరానికిదే చెబుతున్నది.

ఎంత పిచ్చిది గాకపోతే, తన సమాధానమేమిటో తెలుసుకోకుండానే, తన పెళ్ళి—దాదాపు జరిగిపోయినట్లు—అందరితోనూ కాకపోవచ్చు-ప్రాణ స్నేహితురాంద్రకే - ఇప్పటికే వాడవాడలా ప్రచారం చేసివేసింది. రేపు తను కాదని రెఫ్యూజ్ చేసినప్పుడు, జయ గతేం కావాలో అదే అవుతుంది.

కనీసం ఈ విషయమైనా ఆవిడెందుకు ఆలోచించదా అని? తన మీద అటువంటి మూఢనమ్మకం ఎందుకు కలిగించుకోవాలి? ఏమో! లోపం తనదే కావచ్చు, అనుమానించ దగిందేమీ తనలో జయకు కనిపించక పోవచ్చు. ఇదే నిజమయితే ఇందునా తన దోషం లేదు. జయ ఒక రకమైన అర్భకురాలు కావాలి. కాకపోతే తనలో, అటువంటి 'వాసన' గోచరించకుండా ఉండదు. ఇప్పటికే చాలా ముదిరిపోయింది. తను ఎప్పుడో

జాగ్రత్త పడవలసింది.! అది జయ చేస్తుం దని ఇంతకాలం సుందరం ఆశించాడు. అవిడా ప్రయత్నంలో లేనట్టు రూఢిగా తేలింది. కనీసం తనన్నా మేలుకోవాలి.

★

సుందరం చెప్పినమాటలన్నీ విన్న తరువాత జయ మూర్ఛపోయినంత పని చేసింది. ముందు కళ్ళవెంట ;నీరు పెట్టు కొంది. తరువాత, ఆపనిచేసే ఓపికగూడా లేక మానేసింది.

'ఈ మాట ఎప్పుడో చెప్పిఉండవల సింది సుందరం! ఇంతకాలం ఊరుకొని, ఇప్పుడు నన్నిలా అన్యాయం చెయ్యడం భావ్యంగాదు' అన్నది జయ.

సుందరానికి నిజంగా నవ్వొచ్చింది. నవ్వితే జయ మరీ ఏడిచిపోతుందని మాని వేశాడు.

'అది కాదమ్మా' అన్నాడు సుంద రం. 'ఉద్రేకంలో ఉండి నువ్వు ఆలో చించడం మానేస్తున్నావు, ఇంతకాలం ఉండి, ఇప్పుడిలా మారడం-నిజం చెబు తున్నాను జయా! నా తప్పుకాదు. పరి చయంగా—'

'మనిద్దరి మధ్యా ఉన్నది పరిచయ మేనా?' అన్నది జయ, మధ్యలో అందు కొని.

'కాదు' అన్నాడు సుందరం. 'ప్రగాఢ స్నేహమే ననుకొందాం. అంత మాత్రాన పెళ్ళాడెయ్యాలని ఎక్కడా లేదు. మనం ఇంకెంత కాలమైనా ఇలాగే ఉండవచ్చు. నా కభ్యంతరం లేదు'

'అంటే?'

'ఏదో నాతో వాగించాలని కాక పోతే, ఇందులో నీ కర్థం కాని దేమున్న దమ్మా? అప్పటికీ ఇప్పటికీ, మనది స్నేహమే ననుకొంటున్నాను నేను. నువ్వూ అలాగే అనుకోవాలని నా అభి మతం. కానీ కథ అలా జరగడం లేదు. దానికి నువ్వు 'ప్రేమ' అని కొత్త పేరు పెట్టావు. ఏదో పెళ్ళీ, గిళ్ళీ అంటు న్నావు...అఁహ. నన్ను చెప్పనివ్వు. అవే నాకు గిట్టవు. అదీగాక—' అని ఆగిపోయాడు సుందరం.

కొన్ని నిముషాలపాటు జయ మాట్లాడ లేదు. సర్వస్వం ఊడ్చుకుపోయిన దాని లా దిగాలుపడి కూచుంది.

'నేను ఎంతో ఆశించాను. ఎన్నో కలలు కన్నాను...' గొణిగింది జయ.

'నామట్టుకు నాకూ ఎన్నో ఆశ లున్నాయి. అవన్నీ ఎక్కడ తీరుతాయి జయా! అనుకొన్నవి అనుకొన్నట్లు జరి గితే, నా చిన్నప్పుడు ఈ లోకానికే రాజును కావాలని ఉబలాట పడ్డాను. ఏమయిందంటావ్? ఏమీ కాలేదు.'

'అదీ ఇదీ ఒకటి కాదు సుందరం!' అన్నది జయ. 'అది విధి చేతిలో ఉన్నది. ఇది మనచేతిలో ఉన్నది. కాదా?'

'అబ్బే!' అని చప్పరించేశాడు సుం దరం 'మన కసాధ్యమయినవి విధి చేతి లోనూ, సాధ్యమైనవి మన చేతిలోనూ, ఉన్నయ్యనుకోవడమంటే, ఆ విధిగాడి వునికి మనకే సందేహాస్పదమని చెప్పుకో వలసి ఉంటుంది. అయినా నువ్వంటు న్నట్లు - ఇది నాచేతిలోగూడా లేదు.'

'మీవాళ్లు - ఒప్పుకోరంటావు, అం తేనా సుందరం?'

'ఎంతమాత్రం కాదు.' అన్నాడు సుందరం. 'నువ్వేదో చవకబారు కథలు చదివి ఇలా మాట్లాడుతున్నావన్న అనుమానం నాకు వేస్తోంది. నాయికీ, నాయకుల మధ్య, నిజంగా, తీవ్రమైన ప్రణయమే ఉంటే, అమ్మానాన్నలు అడ్డొచ్చినా, అడ్డిపోయేదేమీ ఉండదని ఆ కథకులకు తెలీదు. అంచేత, వాళ్లిద్దరిదీ, పవిత్రము, నిర్మలము, అయిన ప్రేమయినట్టూ, పై వాళ్ళొచ్చి నాశనం చేసినట్టూ వ్రాస్తారు. ఎంత అవివేకం! కథకుడాశిస్తున్న ప్రేమయే ఉంటే, వాళ్లు, అడ్డుకొన్న వాటిని విధిగా దాటుతారు. అదిలేదు...ఇన్నిటికీ నేను చెబుతున్నదేమిటే? ఆఁ. అదీ, సంగతి జయా! ఇందులో మావాళ్ళ ప్రసక్తేమీ లేదు. ఉండదు. నేనెవర్ని చేసుకొన్నా వాళ్ళ కభ్యంతరం నాస్తి.'

'అమ్మయ్య!' అని నిట్టూర్చింది జయ. 'మరింకేం?'

'వస్తున్నాను' అంటూ ప్రారంభించాడు సుందరం. 'ఉన్న అభ్యంతరమల్లా నాదే! ఒకటేమిటంటే, నాకు ప్రేమలో నమ్మకం లేదు. ఐనా అదంత ముఖ్య విషయం కాదు...వస్తున్నానుండు...నువ్వంటే నాకు చాలా యిష్టం! అందుకు కారణాలు చాలా ఉన్నాయి. నీ చక్కదనం నన్ను ముగ్ధుణ్ణి చేసింది. కొంత కాలంగా, సన్నిహితంగా, ఉండటం మూలాన్ని, నీ తత్వాన్ని బాగా అర్థం చేసుకోగలిగాను. చదువు కొన్న దానివి గూడాను.'

'మరి—అందుకేనా...?'

'ఇక్కో!' అని సైగచేసి జయ మాటను నొక్కేశాడు సుందరం. 'ఇన్ని యోగ్యతలున్న స్త్రీ అందునా ప్రేమిస్తున్న స్త్రీ; భార్యగా రావడం కన్నా పురుషుడు కోరవలసింది లేనిమాటా నిజమే! అయితే—' అని ఆపేశాడు సుందరం.

జయ ఆత్రుతగా అతనివేపు చూసింది.

'వీటన్నింటినీ మించింది డబ్బు! అయ్యో ఎందుకలా ఆశ్చర్య పోతావు జయా!' అన్నాడు సుందరం. 'ఇవన్నీ ఉన్నా, డబ్బులేని వాడు ఎందుకూ కొరగాడు. చక్కదనము, చదువు, సుగుణాలు, డబ్బు చేసుకోవు. సౌందర్య సంపత్తి, విద్యా సంపత్తి ఉన్నవాడు, సుఖంగా బ్రతకలేడు. మహాకురూపి, బండరాముడు, అయినా—డబ్బున్నవాడు సుఖపడుతాడు. పడుతున్నాడు.'

'డబ్బు శాశ్వతమా సుందరం?' అన్నది జయ.

'మరి ఏది శాశ్వతమంటావో చెప్పు చూదాం'

'డబ్బును దొంగలెత్తుకు పోవచ్చు. కాక...'

'ఆలిస్టంతా చదవకు. ఆ లెక్కకొస్తే, నీ అందం, చదువు శాశ్వతమా ఏమిటి? స్ఫోటకం పోస్తే, పిచ్చెక్కితే ఇవెందుకూ పనికిరావే?'

జయ మాట్లాడలేదు.

'నువన్నట్టు-మనం పెళ్ళి చేసుకోవటమే జరిగితే-జరగదనుకో; సుఖంగా బ్రతకాలనేగదా! ఆ సుఖం డబ్బుమీదే ఆధారపడ్డది. కాదనకు. నువ్వూ, నేనూ ఇంత వరకూ సుఖపడి ఎరగం. ఇక ముందు భార్యాభర్తలమై, ఏదో సాధి చేయగల మనుకోవడం భ్రమ.'

ఈసారీ జయ మాట్లాడలేదు.

'మావాళ్లు - అంటే మేము - చాలా పేదవాళ్ళం జయా! ఎంతో ప్రయాస

మీద ఈ చదువు చదువుతున్నాను. ఈ నాటివరకూ నీకు తెలీదు; కొన్ని రోజులు నేను భోజనం మానేసి కాలేజీ కొస్తున్నాను. నాకు బోలెడంత బలగముంది. మా నాన్న ముదివగ్గయినాడు. నేనే ఉద్యోగంచేసి వారిని పోషించాలి. కేవలం ఉద్యోగం కోసరమనే నేను చదువుతున్నాను. నా ఇద్దరు తమ్ముళ్ళు, చెల్లెలు ఇంకా చిన్నపిల్లలు. వీరందరి భవిష్యత్తూ నామీదనే ఆధారపడి ఉన్నది. కాగా- ఇదంతా మరిచిపోయి నిన్ను పెళ్ళాడి కులుకుతూ ఇక్కడ కూచోనా? కూచోడానికయినా నా కభ్యంతరంలేదు. మీ నాన్న ఎన్నివేలు కట్నమివ్వగలడో నువ్వు చెబుతావా? చెప్పలేవు. నా కా సంగతి తెలుసు. నా ఆర్థిక అవసరాలు తీర్చే 'మామగారు' నాకు కావాలి. నా భార్య ఎటువంటిదైనా, నే నావిడతో సుఖపడతాను. ఆవిణ్ణి సుఖపెట్టటానికి ప్రయత్నిస్తాను...'

జయ చాలాసేపు మాట్లాడలేదు. చివరికి మెల్లగా తలెత్తి అన్నది:

'ఇంకొకరికోసం మీరు మీ సుఖాన్ని వదులుకొంటారా?'

'ఆ' అన్నాడు సుందరం. 'ఎందుకంటే, వాళ్ళ సుఖంలోనే నాకూ సుఖమున్నది కనుక; అదీగాక - కన్నతల్లినీ, పెంచిన తండ్రినీ, తోబుట్టువులనూ, దయగా చూడలేనివాడు, ఓ స్త్రీని - ఆ విడ భూలోక సుందరే అవుగాక - కలకాలం ఆదరిస్తా డనుకోవడం వెర్రితనం. ఇంతమంది రక్తబంధువుల్ని, ఒక్క ఆడదానికోసం వదులుకొన్నవాడు, ఇంకా దేనికోసమో, ఈ ఆడదాన్నీ వదలవచ్చు. అటువంటి త్యాగాన్ని నేనెంతమాత్రం అభినందించలేను. ఏమో? లోకంలో మహా రసికులు, మహానుభావులూ ఉండవచ్చు. ప్రేమించిన వ్యక్తి కోసం, సర్వస్వాన్నీ, గడ్డిపోచ సమంగా త్యజించనూ వచ్చు. వారెటువంటి పుణ్యజీవులే! వారికి నా వందనాలు. కానీ, నా కటువంటివి గిట్టవు. నా అభిరుచి చౌకబారుదే కావచ్చు, జయా! మరి నాకున్న దటువంటిదే!'

జయ నిర్విణ్ణురాలయింది. కొన్ని నిమిషాలపాటు, భూతాన్ని చూసినట్టు సుందరాన్ని చూసింది. ఈ మాటలన్నీ సుందరమే అన్నాడని ఆమెకు అనిపించలేదు. సుందరానికి బదులు, తన శత్రువు లెవరో అని ఉండాలి. లేదా, సుందరాన్ని ఏ గ్రహమో ఆవేశించి ఉండాలి. కాకపోతే తన సుందరం నోటినుండి ఇటువంటి మాటలా?

కాలం గడిచి పోతోంది. ఎవ్వరూ మాట్లాడటం లేదు. ఆకాశంమీద అందంగా, సాయంత్రం సాగిల పడ్డది. మబ్బులు బంగారు కాంతితో బరువెక్కి అందంగా విచ్చుకొంటున్నాయి. నీడలు రొప్పుకొంటూ, అస్తమయ వార్తను తెలిపేందుకు, తూర్పుకు పరుగులెత్తుతున్నాయి.

ఆ సాంధ్య కాంతిలో జయ సౌందర్యం వెల్లి విరిసి పోతున్నది. ముంగురులు నుదురుతో దోబూచులాడుతున్నాయి. నయనాలు అశ్రుతప్తాలయినాయి. పెదవులదురుతున్నాయి.

సుందరం దీర్ఘంగా నిట్టూర్చాడు.

'లేదు జయా!' అన్నాడు సుందరం 'నీ వంటి అందగత్తెను భార్యగా చేసుకొనే అదృష్టం నాకు లేదు. ఉంటే

నాకీ దరిద్రం ఉండేదిగాదు. కనీసం మీ నాన్నలా, ఇంత కలవాడయి ఉండేవాడు... నువ్వేమిటో అనుకొంటున్నావు గానీ, నేనెంత బాధపడుతున్నానో చెబితే నువ్వు నమ్మవు. అదంతా, తప్పుకొందుకు, నే వేస్తున్న ఎత్తులేనన్న అభిప్రాయం, నీకు విధిగా కలుగుతుంది. అందుకే మానేశాను. నీ పరిస్థితిలో నేనే ఉంటే, తప్పకుండా అలానే అనుకొంటాను. అయినప్పుడు నిన్నెలా తప్పు పట్టగలనూ ?'

జయ, రెండుచేతుల్లో ముఖం దాచుకొంది.

'క్షమించు జయా! నేను చాలా అసమర్థుణ్ని. ఎన్నో రాత్రులు, ఈ విషయమై నేను తీవ్రంగా ఆలోచించాను. నాతో నేనే, వాదోపవాదాలు చేసుకొన్నాను. ప్రేమకంటే, అన్నం ముఖ్యం! నాది కేవలం జాంతవికమే కావచ్చు. ఐనా నేను దాన్ని కాదనలేక పోతున్నాను. ముందు నేను బ్రతకాలి. నా వాళ్ళు బ్రతకాలి. మన వివాహంవల్ల ఈ రెండు సమస్యలూ పరిష్కారం కావు. సరిగదా చాలా తీవ్రరూపం దాల్చవచ్చు. దరిద్రమంటే ఏమిటో నీకు తెలీదు. నాలుగేసి రోజులు పచ్చి మంచినీళ్ళతో ఉండటం నువ్వెరగవు. పదిరూపాయల మందుతో, నీ తమ్ముడు బ్రతికే అవకాశమున్నా, అది తేలేనికారణంతో, నీ తమ్ముడు నీ ఎదటనే, భయంకరంగా తన్నుకొంటూ ప్రాణాలు వదలటం నువ్వుచూసిఉండవు. అవన్నీ నే ననుభవించాను. అందుకేనాకు నీకంటే, డబ్బు ముఖ్యమంటున్నాను. ఇటువంటి యాతనలేమీ లేనివారు, ప్రేమనుగురించి గంటలాది వర్ణించవచ్చు. ఇంకేమయినా చేయవచ్చు. నేనలా చేయలేను జయా! ముమ్మాటికీ చేయలేను...'

చివరి మాట అంటున్నప్పుడు అతని గొంతు పూడిపోయినట్లయింది. అప్రయత్నంగా గోడకు జారగిలబడి, జయ చూడకుండా కళ్ళొత్తుకొన్నాడు.

## 2

పూర్వ జన్మలో చేసిన పాప పుణ్యాలనుబట్టే, ఈ జన్మలో కష్టసుఖాలుంటాయన్నమాట నిజమే అయితే, వసంత-పూర్వజన్మలో మణుగుల కొద్దీ పుణ్యం చేసి ఉండాలి. కాకపోతే ఆవిడ పురుషోత్తంగారికి కూతురయి పుట్టటానికి వీల్లేదు. ఈ మాట వసంత స్నేహితులు గూడా అనేకసార్లు అన్నారు. కేవలం డబ్బు మాత్రమే ఉన్నట్లయితే, పురుషోత్తంగారి పేరు ఎక్కువమందికి తెలిసి ఉండేదికాదు. దాదాపు పది పదిహేను సంవత్సరాల క్రిందట ఆయన పేరు ఆంధ్రదేశమంతా మోగి పోయింది. అప్పట్లో ఆయనగారి నాటక సమాజమంటే జనం పడి చచ్చేవారు. బ్రహ్మాండమైన నటీనటులతో, బ్రహ్మాండమైన సెట్టింగులతో బ్రహ్మాండమైన ఆర్కెస్ట్రాతో, ఆయనగారు ఆడించిన నాటకాలు, బ్రహ్మాండంగానే ఉన్నాయి. చేస్తున్న ప్లీడరీ వదులుకొని, ఇటువంటి జూలాయిపనులు చేస్తున్నందుకు అప్పట్లో కోప్పడిన బంధువులుగూడా, అతని నాటకాలు చూచి, దిమ్మతిరిగి పోయారు. సినిమాలువచ్చాయి. వాటి పోటీకి పురుషోత్తంగారు తట్టుకోలేక కంపెనీ ఎత్తేశారు. నిశ్శబ్దంగా ప్లీడరీ ప్రారంభించాడు. రెండు చేతులా ఆర్జిస్తున్నాడు. ఇప్పటికీ, నాటకాలన్నా నటకులన్నా పడిచస్తాడు. ఎంత తుక్కు

మాటకోనికై నాసరే, ఆయనగారు హాజరు కావలసిందేనూ! అటువంటి వాడి కడుపున పుట్టటమంటే మాటలా మరి?

ఇటువంటివాడికి కూతురై పుట్టినందుకు, అనేకసార్లు, తనను తనే అభినందించుకొంది వసంత. కాకపోతే-మరొక తండ్రి అయినట్లయితే, ఈ పనికి ఒప్పుకొంటాడా? కాకపోగా, ఇంకా 'కట్టడి' అధికంచేసి ఉండేవాడు. తన తండ్రి అలా కాదే! వెర్రిబాగుల్ది; నాన్న సంగతి సరిగ్గా తెలీక, భయపడుతూ, భయపడుతూ, తనామాట అన్నది. అప్పుడు నాన్న నవ్విన నవ్వు జ్ఞప్తికొస్తుంటే, ఇప్పటికీ ఎంతో 'ఇది' గా ఉంటుంది తనకు. నిజమే! నాన్నను తను సరిగ్గా అర్థంచేసుకోలేదు. చేసుకొన్నట్లయితే, అలా భయపడేదా? నాన్నగూడా తన అభిప్రాయిం గ్రహించిన వాడులా, ఓ నవ్వు నవ్వి, 'అలాగే నమ్మా! నీమాట కాదంటానా?' అన్నాడు. నిజంగా నాన్న ఎంతో మంచివాడు! ఎంతో మాంఛి వాడు!!

ఇప్పటికే ఆరువందల తొంభై ఆరు సార్లు వసంత నాన్నను అభినందించింది. పనిలో పనిగా-తననూ అభినందించుకొంది. ఇందుక్కారణాలు వసంత దగ్గర సిద్ధంగా ఉన్నాయి. ఒక టేమిటంటే, సుందరం, అప్పటికే జయతో 'లావాదేవీలు' జరుపుతున్నట్టు తనకు తెలుసు. వాళ్ళిద్దరూ, కొద్దిరోజుల్లో పెళ్ళాడబోతున్నవార్తలుగూడా ఆ మధ్య వచ్చాయి. అందరితోబాటు తనూ నిజమే ననుకొన్నది. కానీ ఉన్నట్టుండి, తప్పైన ఆ వార్తలు తేలిపోయాయి. 'ఎందుకా-అని చాలామంది చాలా రకాల కూపీలు తీశారు. వెధవలకు, కారణం తనే నన్న సంగతి స్ఫురించిందిగాదు. అవును. నిజంగా తనే కారణం!

సుందరం ఓ కథ రాశాడు. అదో పత్రికలో అచ్చయింది. వసంత చదివింది. నిజంగా అదేమంత మంచి కథ కాదు. కాదని వసంత అభిప్రాయం. కథలో ఒక అబ్బాయీ, అమ్మాయీ ఉంటారు. ఆ అమ్మాయి అబ్బాయిని గాఢంగా ప్రేమిస్తుంది. ఆ ప్రేమలో, దోషం లేదు. స్వార్థంలేదు. ఏదో ఓ అవసరం కోసమూ కాదు. ఆ అబ్బాయి రవంత కళోపాసకుడు. స్త్రీల ఉద్ధరింపును గురించి, కొంత బరికాడు. ఈ కారణం వల్లనే, అమ్మాయి, అబ్బాయిని ప్రేమించిందనటానికి రుజువెక్కడా కథలోలేదు. అబ్బాయి గూడా అదే పద్ధతిలో ఉన్నట్టయితే చిక్కు ఉండేదిగాదు. కానీ కాదు. అతను ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నాట్ట. ఆమెగారంటే, ఎంతో ఇష్టమట. కానీ, డబ్బు చిక్కులేవో ఉన్నాయిట. అంచేత 'నిన్ను పెళ్ళాడను ఫో' అన్నాట్ట అబ్బాయి. అమ్మాయి ఏడుస్తూ వెళ్ళిందట. ఇదీ కథ. ఇటువంటి 'చచ్చు కథ' ను వసంత అది వరకు చదవలేదు. చదివినా బాగున్నదని అనలేదు. కనీసం అనుకోలేదు. న్యాయానికి ఈ కథగూడా వసంతకు నచ్చలేదు. అలా అని ఎక్కడా వసంత అనలేదు. అనలేదు సరిగదా, బ్రహ్మాండంగా ఉన్నదని అడిగిన వారికీ, అడగని వారికీ చెప్పింది. ఇందుగ్గూడా వసంత దగ్గర కారణం సిద్ధంగానే ఉన్నది. ఏమిటంటే-ఇక్కడ కథ ముఖ్యం కానేకాదు. కథకుడే ముఖ్యం!

తనేదైతే అనుకొన్నదో, అతురాలా

అదే జరిగినందుకు వసంత చాలా సంతో షించింది. ఆ కథను ఆకాశాని కెత్తేయ్య డంతో, సుందరం మైమరిచి పోయినట్టు ఆవిడ గ్రహించింది.

'కానీ నాకో సందేహమండీ!' అన్నది వసంత.

'ఏమిటది?' అన్నాడు సుందరం!

'ఆకథలో హీరోను గురించి—'

'హీరోను గురించి మీకున్న సందేహ మేమిటి?'

'నిజంగా అతగాడా అమ్మాయిని ప్రేమిస్తుంటే, ఆ కారణంతో ఆమెను పెళ్ళాట్టం మానతాడంటారా?' అన్నది వసంత.

సుందరం మందహాసం చేశాడు.

'మానవచ్చును కొంటాను.'

'అర్థం లేదండీ!' అన్నది వసంత. 'నిజమైన ప్రేమ డబ్బు, కులము, మతము చూడదు. కావలిస్తే ఈ పుస్తకాలు చూడండి...' అంటూ వంద పుస్తకాల పేర్లు (?) ఏకరువు పెట్టింది వసంత.

సుందరం నిశితంగా వసంత ముఖం లోకిచూశాడు. కొన్నిక్షణాలు మౌనంగా ఆలోచించాడు. ఫక్కున నవ్వాడు. వసంత బిత్తరపోయింది.

'ఏమి? నేనన్నదాంట్లో తప్పున్న దంటారా?' అన్నది వసంత.

'అబ్బే' అన్నాడు సుందరం. 'అందు గ్గాదు. ఇది కేవలం కథ. అంటే కథకుని సృష్టి. కథకుని ఇష్టప్రకారం పాత్రలు నడుస్తుంటాయి (!) అంతేగానీ లోకం లో అటువంటి వారుంటారని గాదు. అథవా ఉంటే, ఆ బాపతు జనాన్ని నేను ఎంతో అసహ్యించు కొంటాను.'

'అసహ్యించు కొంటారా? ఎందు కని?'

'కాకపోతే, అదేం బుద్ధులు వసంతా? అవతలి అమ్మాయి, అంత గాఢంగానూ ప్రేమిస్తున్నది గదా? వీడు కాదనటంలో అర్థమేమిటి? అమ్మా నాన్నా బాధపడ తారనా, వీడు చెప్పే కారణం? వాళ్ళ నుద్ధరించటానికి వీడు పెళ్ళిమా నేస్తాడా? రేపు-వీడు రైలు క్రింద పడుకొంటే నే గానీ, వాళ్ళ ప్రాణం సుఖపడని సంద ర్భం రావచ్చు. అప్పుడు వీడు రైలు క్రింద పడుకొంటాడా?' అన్నాడు సుందరం.

'ఏమో? మీరే చెప్పాలి.' అన్నది వసంత.

'పడుకోడు.' అన్నాడు సుందరం. ఒకవేళ అటువంటి దిక్కుమాలిన పనే గనక వాడు చేస్తే, వాడికంటే నాప ప్రపంచంలో మరొకడుండబోడు. ఒకరి సుఖం కోసం మరొకరు బలికావాలన్న సిద్ధాంతం నాకు బొత్తిగా కిట్టదు వసంతా! ఆ మాటకొస్తే, ఇతని సుఖం కోసం, ఇతగాడి తల్లి దండ్రులే ఎందుకు బలి కాగూడదూ?'

'ఏమో? అదీ మీరే చెప్పాలి'అన్నది వసంత చిరుగా నవ్వి. 'అయినప్పుడు అటువంటి పాత్ర నెందుకు సృష్టించా రండీ?'

సుందరం గతుక్కుమన్నాడు. అం తలో తేరుకుని—'మరేంలేదు. లోకంలో అటువంటి సరుకెక్కడున్నా ఉంటే, వారికి కనువిప్పు కావాలని.'

'రక్షించారు.' అన్న[illegible] వసంత.

'మీరే అపాయంలో చిక్కుకొన్నా రని—?'

వసంత పగలబడి నవ్వింది.

'మీరు అసాధ్యులండీ! నేనేమో అనుకొన్నాను. అవునుమరి; కథకులాయె!' అని ఉబ్బేసింది.

సుందరం మాట్లాడలేదు.

'మా నాన్న ఆకథ చదివి ఎంతో మెచ్చుకొన్నారు. మిమ్మల్ని చూడాలని ఒకటి రెండుసార్లు ప్రయాణమయ్యారు గూడాను. పోనీ, వీలుంటే మాయింటికో సారి రాగూడదూ?' అన్నది వసంత.

'అంతకంటెనా? అలాగే!'

తన పాచిక అత్యద్భుతంగా పారినందుకు, మరొకసారి తనను తనే అభినందించుకొన్నది వసంత.

★

ఇన్నిటికీ సుందరం ఆ ఇంట్లో అడుగు పెట్టినవేళావిశేషం అటువంటిది! అతన్నీ, అతని కథల్నీ, అమితంగా అభినందించడమే కాక, అప్పుడప్పుడు, వీలయితే ప్రతి రోజూ తనను కలుసుకొందుకు అభ్యంతరమేమీలేదు గదా, అన్నాడు పురుషోత్తం. ఎంత మాత్రం లేదన్నాడు సుందరం. అలాగే ప్రతిరోజూ నిరభ్యంతరంగావచ్చి పోతున్నాడు.

ఒక నాడు వసంతే అడిగింది, 'నేను ఒక పని చెబుతాను చేస్తావా సుందరం?' అని.

ఆవిడ సుందరానికి 'గారు' తగిలించటం మానేసి మూడు నెలలయింది.

'ఆఁ. చేస్తాను'

'తప్పకుండా చేస్తావా?'

'ఆహా! నిప్పుల్లో దూకమన్నా దూకుతాను.' అన్నాడు సుందరం నవ్వి.

'అంతదాకా అక్కర్లేదు. నీ బెడ్డింగూ పుస్తకాలూ ఇక్కడికే తెచ్చుకో, ఆ గది కాళీ చేసెయ్యి.' అన్నది వసంత.

'అమ్మయ్యో! అంతపనే!' అని భయం నటించాడు సుందరం.

'నిప్పుల్లో దూకే త్యాగజీవివి, నీకిదో లెఖ్ఖా సుందరం?'

'చచ్చాను' అన్నాడు సుందరం.

'ఫర్వాలేదు. తిరిగి నిన్ను బ్రతికిస్తాను కానీ, ఆ గది ఖాళీ చెయ్యి. నాన్నతో ఇందాకనే చెప్పాను. 'అంత కంటే ఇంకేం కావాలమ్మా, అన్నాడు నాన్న.'

'ఇలా దయ తలిచారేం-?'

'మరేంలేదు. చదువులో నాకొక్కం చెం తోడుగా ఉంటావని!...ఏమిటాలోచిస్తున్నావు సుందరం?'

'రావటానికి నా కేమీ అభ్యంతరం లేదు గానీ, ఆ తోడుగా ఉండటం, చదువుతోటే ఆగిపోదేమోనని భయంగా ఉన్నది!'

'సిల్లీ ఫెలో! త్వరగా వెళ్ళిరా! హిచ్ కాక్ పిక్చర్ ఈ రోజే రిలీజయింది. ఫస్ట్ షో కని బాక్సు రిజర్వు చేయించాను...'

సుందరం అన్నంతపనీ జరగటానికి ఎక్కువ కాలం పట్టలేదు. నిజంగా అతగాడి 'తోడు' చదువుతోటే ఆగలేదు. అతివిశాలంగా విస్తరిల్లింది. ఆ విస్తీర్ణాన్ని చూస్తుంటే, ఒకొక్కసారి సుందరానికి ఆశ్చర్య మేసేది. తనింట్లోకి-అంటే, వసంతగారింట్లో కొచ్చి నాల్గు నెలలయినా కాలేదు. ఈ నాల్గు నెలల కాలంలో తనకెన్నో నూతనానుభవాలు కలిగాయి. సాధారణ జీవితంలో, ఎప్పుడూ అటువంటి అనుభవాలు జరిగేందుకు అస్కారం ఉండదు. ఎందుకంటే అటు

వంటివి జరగటానికి, పురుషోత్తంగారి
కుటుంబాల వంటివే కావాలి. కేవలం
డబ్బుగానీ, కేవలం విద్యగానీ, ఉన్నా
లాభంలేదు. డబ్బుకు డబ్బూ, తగు
మాత్రం విద్యా, కించిత్సంస్కారం, ఆ
అనుభవాలకు బీజ మాత్రాలు! ఇందువల్ల
తన సంస్కారం పెరిగిందా, తరిగిందా
అన్న ఆలోచన సుందరానికి రానేలేదు.
తప్పులేదు. సుందరం తనను సంస్క-
రించుకొందామన్న సదభిప్రాయంతో ఈ
కొంపలో కాలు పెట్టలేదు. వసంత మన
స్ఫూర్తిగా - అవును - మనస్ఫూర్తిగానే
తను అనుకొంటున్నాడు; ఆహ్వానించింది.
తను కాదనలేదు.

'ఎందుకు కాదనకూడదూ?'

ఈ ప్రశ్న తనకుతనే వేసుకొన్నాడు.
ఎన్నో సమాధానాలు చెప్పుకొన్నాడు.
అదేమి గ్రహచారమో గానీ, ఒక్కటీ
అతని అంతరాత్మకు నచ్చలేదు. నచ్చ
చెప్పుకొందామని - పాపం - ఆత్మ
సాక్షిగా ప్రయత్నం చేశాడు సుందరం.
కానీ అంతరాత్మ విని చావందే అతనేం
చేయగలడూ?

వసంత భువనమోహిని కాకపోవచ్చు
గానీ, కురూపికూడా కాదు. ఆమెపాటి
అందంకూడా లేనివారితో కాపరాలు
చేసేవాళ్లు చేస్తుండగా తను చెయ్యడాని
కేమీ? చదువు సంగతా? తనకా విష
యంలో ఎప్పుడూ అభ్యంతరంలేదు.
వినా వసంత చదువుకొన్నది కూడానూ.
అదీగాక ఆవిడ వెనక లకారాలు మూలు
గుతున్నాయి. డబ్బు చెయ్యలేని పనే
ముంది గనక? డబ్బు - కురూపులకు అం
దాన్నిస్తుంది. పశువులకు పాండిత్య
మిస్తుంది. జడులకు కవిత్వాన్నీ, కళనూ
ఇస్తుంది. తనాసంగతి అనుభవంమీద
తేల్చుకొన్నాడు.

ఇందులో తను వసంతను గానీ, పురు
షోత్తంగారిని గానీ, పైకెత్తిందేమీ
లేదు. తను పనిబడి వారివెంట వెళ్ళాడిం
దీలేదు, ప్రాధేయ పడిందీలేదు. ఒక
రకంగా వాళ్ళే తన వెంటపడ్డారు. ఇం
దులో వారికేదో స్వార్థం ఉండే ఉండ
వచ్చు. ఓ కళాకారుణ్ణి మొగుణ్ణిగా
తెచ్చుకొన్నానన్న సంతృప్తి వసంతకూ,
తన అల్లుడు కథకుడని నలుగురితో చెప్పు
కొనే అవకాశం ముసలాయనకూ అభిస్తే
లభించవొచ్చుగాక! అందువల్ల తనకొచ్చే
నష్టమేమీలేదు. కాకపోగా తన తీరని
సమస్యలెన్నో, సులువుగా తీరిపోతాయి.
వసంత కిటువంటి అభిరుచి ఉండడం
ఎంతో మేలయింది. లేకపోతే తనకీ
యింట్లో ప్రవేశం లభించునా?

వసంతను పెళ్ళాడ్డం అన్నివిధాలా
ఉత్తమకార్యంగాతోచింది, సుందరానికి.
వసంతగూడా ఈ పెళ్లి ఎప్పు డెప్పుడా
అని 'తహతహ'లాడిపోతున్నది. న్యాయా
నికి తనే జాప్యం చేస్తున్నాడు. కారణ
మేమిటో చెప్పమని వసంత సాగదీసి
అడుగుతుంటే, జవాబు చెప్పేందుకు
గింజుకోవలసి వస్తున్నది. నిజమే! జాప్యా
నికి కారణం తనేమని చెబుతాడు? ఏ
మున్నదని చెబుతాడు?

ఏదో భయంతో వసంత ఊరికే ఇబ
వుతుందిగానీ, పెళ్ళికిప్పుడేమీ తొందర
లేదు. ఈ 'పెళ్ళి' తమ కార్య కలాపాలకే
విధంగానూ, దోహదకారి కాదు. రేపు
పెళ్ళాడి ఇంత కన్న ఊడబొడిచేదీ లేదు.
ఆ ఘన కార్య మేదో ఇప్పుడే చెయ్య
టానికి అభ్యంతరాలు లేవు. అథవా ఉన్నా

వసంత పగలబడి నవ్వింది.

'మీరు అసాధ్యులండీ! నేనేమో అనుకొన్నాను. అవునుమరి; కథకులాయె!' అని ఉబ్బేసింది.

సుందరం మాట్లాడలేదు.

'మానాన్న ఆకథ చదివి ఎంతో మెచ్చుకొన్నారు. మిమ్మల్ని చూడాలని ఒకటి రెండుసార్లు ప్రయాణమయ్యారు గూడాను. పోనీ, వీలుంటే మాయింటికోసారి రాగూడదూ?' అన్నది వసంత.

'అంతకంటెనా? అలాగే!'

తన పాచిక అత్యద్భుతంగా పారినందుకు, మరొకసారి తనను తనే అభినందించుకొన్నది వసంత.

★

ఇన్నిటికీ సుందరం ఆ ఇంట్లో అడుగు పెట్టినవేళావిశేషం అటువంటిది! అతన్నీ, అతని కథల్నీ, అమితంగా అభినందించడమే కాక, అప్పుడప్పుడు, వీలయితే ప్రతిరోజూ తనను కలుసుకొందుకు అభ్యంతరమేమీలేదు గదా, అన్నాడు పురుషోత్తం. ఎంత మాత్రం లేదన్నాడు సుందరం. అలాగే ప్రతిరోజూ నిరభ్యంతరంగావచ్చి పోతున్నాడు.

ఒక నాడు వసంతే అడిగింది, 'నేను ఒక పని చెబుతాను చేస్తావా సుందరం?' అని.

ఆవిడ సుందరానికి 'గారు' తగిలించటం మానేసి మూడు నెలలయింది.

'ఆం. చేస్తాను'

'తప్పకుండా చేస్తావా?'

'అవో! నిప్పుల్లో దూకమన్నా దూకుతాను.' అన్నాడు సుందరం నవ్వి.

'అంతదాకా అక్కర్లేదు. నీ బెడ్డింగూ పుస్తకాలూ ఇక్కడికే తెచ్చుకో, ఆ గది కాళీ చేసెయ్యి.' అన్నది వసంత.

'అమ్మయ్యో! అంతపనే!' అని భయం నటించాడు సుందరం.

'నిప్పుల్లో దూకే త్యాగజీవివి, నీకిదో లెఖ్ఖా సుందరం?'

'చచ్చాను' అన్నాడు సుందరం.

'ఫర్వాలేదు. తిరిగి నిన్ను బ్రతికిస్తాను కానీ, ఆ గది ఖాళీ చెయ్యి. నాన్నతో ఇందాకనే చెప్పాను. 'అంత కంటే ఇంకేం కావాలమ్మా, అన్నాడు నాన్న.'

'ఇలా దయ తలిచారేం?'

'మరేంలేదు. చదువులో నాకొంచెం తోడుగా ఉంటావని!...ఏమిటాలోచిస్తున్నావు సుందరం?'

'రావటానికి నాకేమీ అభ్యంతరం లేదు గానీ, ఆ తోడుగా ఉండటం, చదువుతోటే ఆగిపోదేమోనని భయంగా ఉన్నది!'

'సిల్లీ ఫెలో! త్వరగా వెళ్ళిరా! హిచ్ కాక్ పిక్చర్ ఈ రోజే రిలీజయింది. ఫస్ట్ షో కని బాక్స్ రిజర్వ్ చేయించాను...'

సుందరం అన్నంతపనీ జరగటానికి ఎక్కువ కాలం పట్టలేదు. నిజంగా అతగాడి 'తోడు' చదువుతోటే ఆగలేదు. అతివిశాలంగా విస్తరిల్లింది. ఆ విస్తీర్ణాన్ని చూస్తుంటే, ఒక్కొక్కసారి సుందరానికి ఆశ్చర్యమేసేది. తనింట్లోకి-అంటే, వసంతగారింట్లో కొచ్చి నాల్గు నెలలయినా కాలేదు. ఈ నాల్గు నెలల కాలంలో తనకెన్నో నూతనానుభవాలు కలిగాయి. సాధారణ జీవితంలో, ఎప్పుడూ అటువంటి అనుభవాలు జరిగేందుకు ఆస్కారం ఉండదు. ఎందుకంటే అటు

వంటివి జరగటానికి, పురుషోత్తంగారి కుటుంబాల వంటివే కావాలి. కేవలం డబ్బుగానీ, కేవలం విద్యగానీ, ఉన్నా లాభంలేదు. డబ్బుకు డబ్బూ, తగు మాత్రం విద్యా, కించిత్సంస్కారం, ఆ అనుభవాలకు బీజ మాత్రాలు! ఇందువల్ల తన సంస్కారం పెరిగిందా, తరిగిందా అన్న ఆలోచన సుందరానికి రానేలేదు. తప్పులేదు. సుందరం తనను సంస్కరించుకోందామన్న సదభిప్రాయంతో ఈ కొంపలో కాలు పెట్టలేదు. వసంత మనస్ఫూర్తిగా - అవును - మనస్ఫూర్తిగానే తను అనుకొంటున్నాడు; ఆహ్వానించింది. తను కాదనలేదు.

'ఎందుకు కాదనకూడదూ?'

ఈ ప్రశ్న తనకుతనే వేసుకొన్నాడు. ఎన్నో సమాధానాలు చెప్పుకొన్నాడు. అదేమి గ్రహచారమో గానీ, ఒక్కటీ అతని అంతరాత్మకు నచ్చలేదు. నచ్చ చెప్పుకొందామని - పాపం - ఆత్మసాక్షిగా ప్రయత్నం చేశాడు సుందరం. కానీ అంతరాత్మ విని చావందే అతనేం చేయగలడూ?

వసంత భువనమోహిని కాకపోవచ్చుగానీ, కురూపికూడా కాదు. ఆమెపాటి అందంకూడా లేనివారితో కాపరాలు చేసేవాళ్లు చేస్తుండగా తను చెయ్యడానికేమి? చదువు సంగతా? తనకా విషయంలో ఎప్పుడూ అభ్యంతరంలేదు. వినా వసంత చదువుకొన్నది కూడానూ. అదీగాక ఆవిడ వెనక లకారాలు మూలుగుతున్నాయి. డబ్బు చెయ్యలేని పనేముంది గనక? డబ్బు - కురూపులకు అందాన్నిస్తుంది. పశువులకు పాండిత్యమిస్తుంది. జడులకు కవిత్వాన్నీ, కళనూ ఇస్తుంది. తనాసంగతి అనుభవంమీద తేల్చుకొన్నాడు.

ఇందులో తను వసంతనుగానీ, పురుషోత్తంగారినిగానీ, పైకెత్తిందేమీ లేదు. తను పనిబడి వారివెంట వెళ్ళేడిందీలేదు, ప్రాధేయ పడిందీలేదు. ఒకరకంగా వాళ్ళే తన వెంటపడ్డారు. ఇందులో వారికేదో స్వార్థం ఉండే ఉండవచ్చు. ఓ కళాకారుణ్ణి మొగుణ్ణిగా తెచ్చుకొన్నానన్న సంతృప్తి వసంతకూ, తన అల్లుడు కథకుడని నలుగురితో చెప్పుకొనే అవకాశం ముసలాయనకూ అభిస్తే లభించవొచ్చుగాక! అందువల్ల తనకొచ్చే నష్టమేమీలేదు. కాకపోగా తన తీరని సమస్యలెన్నో, సులువుగా తీరిపోతాయి. వసంతకిటువంటి అభిరుచి ఉండడం ఎంతో మేలయింది. లేకపోతే తనకీ యింట్లో ప్రవేశం లభించనా?

వసంతను పెళ్ళాడ్డం అన్నివిధాలా ఉత్తమకార్యంగాతోచింది, సుందరానికి. వసంతకూడా ఈ పెళ్లి ఎప్పుడెప్పుడా అని 'తహతహ'లాడిపోతున్నది. స్వయానికి తనే జాప్యం చేస్తున్నాడు. కారణమేమిటో చెప్పమని వసంత సాగదీసి అడుగుతుంటే, జవాబు చెప్పేందుకు గింజుకోవలసి వస్తున్నది. నిజమే! జాప్యానికి కారణం తనేమని చెబుతాడు? ఏమున్నదని చెబుతాడు?

ఏదో భయంతో వసంత ఊరికే ఇదవుతుందిగానీ, పెళ్ళికిప్పుడేమీ తొందరలేదు. ఈ 'పెళ్ళి' తమ కార్యకలాపాలకే విధంగానూ, దోహదకారి కాదు. రేపు పెళ్ళాడి ఇంతకన్న ఊడబొడిచేదీ లేదు. ఆ ఘనకార్యమేదో ఇప్పుడే చెయ్యటానికి అభ్యంతరాలు లేవు. అథవా ఉన్న

వంటివి జరగటానికి, పురుషోత్తంగారి కుటుంబాల వంటివే కావాలి. కేవలం డబ్బుగానీ, కేవలం విద్యగానీ, ఉన్నా లాభంలేదు. డబ్బుకు డబ్బూ, తగు మాత్రం విద్యా, కించిత్సంస్కారం, ఆ అనుభవాలకు బీజ మాత్రాలు! ఇందువల్ల తన సంస్కారం పెరిగిందా, తరిగిందా అన్న ఆలోచన సుందరానికి రానేలేదు. తప్పులేదు. సుందరం తనను సంస్కరించుకొందామన్న సదభిప్రాయంతో ఈ కొంపలో కాలు పెట్టలేదు. వసంత మనస్ఫూర్తిగా - అవును - మనస్ఫూర్తిగానే తను అనుకొంటున్నాడు; ఆహ్వానించింది. తను కాదనలేదు.

'ఎందుకు కాదనకూడదూ?'

ఈ ప్రశ్న తనకుతనే వేసుకొన్నాడు. ఎన్నో సమాధానాలు చెప్పుకొన్నాడు. అదేమి గ్రహచారమో గానీ, ఒక్కటీ అతని అంతరాత్మకు నచ్చలేదు. నచ్చచెప్పుకొందామని - పాపం - ఆత్మసాక్షిగా ప్రయత్నం చేశాడు సుందరం. కానీ అంతరాత్మ విని చావందే అతనేం చేయగలడూ?

వసంత భువనమోహిని కాకపోవచ్చుగానీ, కురూపిగూడా కాదు. ఆమెపాటి అందంగూడా లేనివారితో కాపరాలు చేసేవాళ్లు చేస్తుండగా తను చెయ్యడానికేమి? చదువు సంగతా? తనకా విషయంలో ఎప్పుడూ అభ్యంతరంలేదు. వినా వసంత చదువుకొన్నది గూడానూ. అదీగాక ఆవిడ వెనక లకారాలు మూలుగుతున్నాయి. డబ్బు చెయ్యలేని పనేముంది గనక? డబ్బు - కురూపులకు అందాన్నిస్తుంది. పశువులకు పాండిత్యమిస్తుంది. జడులకు కవిత్వాన్నీ, కళనూ ఇస్తుంది. తనాసంగతి అనుభవంమీద తేల్చుకొన్నాడు.

ఇందులో తను వసంతను గానీ, పురుషోత్తంగారిని గానీ, పైకెత్తిందేమీ లేదు. తను పనిబడి వారివెంట వెళ్ళిందీ లేదు, ప్రాధేయ పడిందీ లేదు. ఒక రకంగా వాళ్ళే తన వెంటపడ్డారు. ఇందులో వారికేదో స్వార్థం ఉండే ఉండవచ్చు. ఓ కళాకారుణ్ని మొగుణ్నిగా తెచ్చుకొన్నానన్న సంతృప్తి వసంతకూ, తన అల్లుడు కథకుడని నలుగురితో చెప్పుకొనే అవకాశం ముసలాయనకూ అభిస్తే లభించవొచ్చుగాక! అందువల్ల తనకొచ్చే నష్టమేమీ లేదు. కాకపోగా తన తీరని సమస్యలెన్నో, సులువుగా తీరిపోతాయి. వసంత కిటువంటి అభిరుచి ఉండడం ఎంతో మేలయింది. లేకపోతే తనకీ యింట్లో ప్రవేశం లభించునా?

వసంతను పెళ్ళాడ్డం అన్నివిధాలా ఉత్తమకార్యంగాతోచింది, సుందరానికి. వసంతగూడా ఈ పెళ్లి ఎప్పుడెప్పుడా అని 'తహతహ'లాడిపోతున్నది. న్యాయానికి తనే జాప్యం చేస్తున్నాడు. కారణమేమిటో చెప్పుమని వసంత సాగదీసి అడుగుతుంటే, జవాబు చెప్పేందుకు గింజుకోవలసి వస్తున్నది. నిజమే! జాప్యానికి కారణం తనేమని చెబుతాడు? ఏమున్నదని చెబుతాడు?

ఏదో భయంతో వసంత ఊరికే ఇదవుతుందిగానీ, పెళ్ళికిప్పుడేమీ తొందర లేదు. ఈ 'పెళ్ళి' తమ కార్య కలాపాలకే విధంగానూ, దోహదకారి కాదు. రేపు పెళ్ళాడి ఇంతకన్న ఊడబొడిచేదీ లేదు. ఆ ఘన కార్యమేదో ఇప్పుడే చెయ్యటానికి అభ్యంతరాలు లేవు. అథవా ఉన్న

అయిదారు వేలు కావాలి. అది శుద్ధ దండగ. మనమే కథరాసుకుని, రెండొందలిస్తే ఏ గొప్ప కవిగారైనా నోరెత్తకుండా, పేరు టైటిల్‌కిస్తాడు. ఇదొక ఆదా. యాక్టర్స్‌కి బోలెడంత డబ్బివ్వడం ఫూలిష్‌నెస్. పిక్చర్ మొత్తానికి అయిదు వేలల్లో చచ్చేట్టు పనిచేసే వాళ్ళు అరడజను మంది దాకా ఆంధ్రనుండి కొట్టుకు రావచ్చు. స్టూడియోలు నిక్షేపంగా అరువేస్తాయి. సంగం వరకూ ఫిలిం తయారయిందంటే డిస్ట్రిబ్యూటర్స్ ఈగల్లా ముసురుతారు. నిజం చెబుతున్నాను పురుషోత్తంగారూ! మన పెట్టుబడి పోను ప్రతి పిక్చరుకూ, అధమం లక్ష రూపాయలు లాభంచూసుకొని, అప్పుడే మనం అమ్ముకోవచ్చు. అలా అమ్మి బాగుపడ్డ కంపెనీలు మద్రాసులో బొచ్చెడున్నాయి. మనవాళ్ళు ఊరికే దడిచి ఛస్తారుగానీ, ఇంత కంటె లాభాలిచ్చే వ్యాపారం ఏమున్నదండీ?'

ఏమున్నదో పురుషోత్తం చెప్పలేకపోయినాడు. సుధాకర్ మాట విన్న తరువాత, ఆయనగారి నోరు ఆర్చుకు పోయింది. అన్ని విషయాలూ సాకల్యంగా మాట్లాడటం కోసరం సుధాకర్‌ను తనతో రమ్మన్నాడు. నా షూటింగ్స్ దెబ్బతింటాయో-అని కాసేపు గోలపెట్టి, చప్పుగా అంగీకరించాడు సుధాకర్.

ఇద్దరూ కలసి ఆరాత్రే బండెక్కారు.

నెల రోజులు దాటినా సుధాకర్ తన షూటింగుల మాట ఎత్తలేదు. పురుషోత్తంగారు గూడా ఆ ప్రసక్తి తీసుకు రాలేదు. తన కంపెనీకి రాజీనామా ఉత్తరం రాశానన్నాడు సుధాకర్. మంచి పని చేశావని అభినందించాడు పురుషోత్తం.

ఆయన గారు ఎంతో ఆలోచించిగాని, సుధాకర్ చేత రాజీనామా లేఖ వ్రాయించలేదు. ఇతగాడికి, ఇంకా, ఆకంపెనీతో సంబంధ ముండటంవల్ల అనేక చిక్కులున్నాయని అతని ప్లీడరు బుర్ర పనిగట్టింది. అతని టాలెంటును సంపూర్ణంగా, తనే ఉపయోగించుకొందుకు, ఆ సంబంధాలడ్డు రావచ్చు. కుర్రవాడు తెలివైన వాడులాగే ఉన్నాడు. వీణ్ణి అడ్డం పెట్టుకుని బండినడిపితే, ఫలితం వీడిదాకా పోనవసరంలేదు. జీతం డబ్బులు ఆఖర్న ముఖాన గిరవాటెట్టవచ్చు. నమ్మటానికీ, నమ్మక పోవటానికీ డబ్బు తన చేతిమీదుగానేకదా వాడేది? ఇంక వాడు మోసంచేసేందుకు దోవెక్కడున్నదీ చచ్చి? అదీగాక, తనబుద్ధి మళ్ళీ కళారంగం వేపుకు మళ్లుతున్నది. నాటకం కంపెనీతో ఒకసారి యావదాంధ్రనూ తను తుకతుక లాడించాడు. ఆ అనుభవం నిక్షేపంలా ఉండనేఉన్నది. ఇప్పుడు, తిరిగీ మరొక్కసారి ఆంధ్రం అట్టుడికినట్టుడికిపోవాలి. అప్పుడు కేవలం తనది కళాదృష్టి. అందుచేత కొంత నష్టపడ్డాడు. ఇప్పుడది కానేకాదు. కళాదృష్టితోబాటు వ్యాపారదృష్టిగూడా ఉన్నది. నష్టమన్నమాటే లేదు. డబ్బు నిలవుంటే గిడిసబారి పోతుంది. చలనముంటేనే అభివృద్ధి. తను నిరాటంకంగా ముందుకు సాగిపోవడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఒకటి: కథకుడు తనింట్లోనే ఉన్నాడు. డైరెక్టరుగూడా తనింట్లోనే ఉన్నాడు. అమ్మడు ఒప్పకొంటే, నాయికగూడా ఉన్నట్టేలెఖ్ఖ. ఇన్నీ సమకూడిన తరువాత, మిగతావి అడ్డిపోతాయా?

పోవని సమాధానం చెప్పుకొన్నాడు పురుషోత్తం. ఆయన కళాహృదయం ఆనందంతో సొమ్మసిల్లింది. కానీ అడ్డి పోయాయి, దానికి కారణం సుందరం! అకాత్తుగా సుందరంలో ఏవో మార్పు లొచ్చాయని పురుషోత్తం గ్రహించాడు. కనీసం గ్రహించా ననుకొన్నాడు. పురుషోత్తం వివరాలడగనూ లేదు. సుందరం చెప్పనూ లేదు.

ఈ ముభావం సుందరాన్ని మరింత ఖేద పరచింది. అతను అడిగితే బైటపడ దామని సుందరం కాచుకూర్చున్నాడు. ముసలాయన నోరు మెదపక పోవటం, తనను అవమానించినట్లు ఫీలయ్యాడు. నిజంగా అటువంటి దురుద్దేశం, పురుషోత్తం గారికి లేక పోవచ్చు. ఉన్నదని తన అంతరాత్మ చెబుతున్నది మరి.

ఒంటరిగా కూచుని గది నాలుగు మూలలా చూశాడు. డబ్బుతో కొన గలిగే 'నాగరికత' తాండవిస్తున్నది. ఖరీదైన కుర్చీలు, సోఫాలు, పంకాలు, సిల్కు పరుపులు, ఆయిల్ పెయింటింగ్స్, రేడియో సెట్టు, దూరంగా చిన్న తోట, షెడ్డులో కారు, అన్నీ ఉన్నాయి. కానీ అన్నీ కలిసి మనిషికి ఇస్తున్న దాంట్లో ఏదో లోపమున్నది. ఏదో కొరత కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. అదేమిటయి ఉంటుంది?

సుందరం ఊహించలేక పోయాడు. మనస్సునిండా దుమ్ము పడినట్లయింది. ముందు, రవంత, దాన్ని శుభ్రం చేసు కోవాలి...

సుందరం వేళ్ళమీద లెక్కించాడు. ఆరు వేళ్ళు లెఖ్ఖకొచ్చాయి. గత ఆరు రోజులనుండీ, వసంత, సుందరానికి తరుచుగా కనిపించటం మానివేసింది. కారణం సులభంగానే గ్రహించాడు, సుందరం. అతని మనస్సు వికా వికలయింది. వసంత క్రమక్రమంగా అతనికి దూరమౌతున్నది. గత రెండు రోజులనుండీ వసంత పడుకొందుకు రావడంలేదు. కారణం ఆమె నోటి మీదుగా వినాలన్న కుతూహలం కలిగింగి. అడగ బుద్ధికాక మాని వేశాడు. ఈ ఆందోళనతో సతమతమయి పోతున్నాడు తను. రాత్రులు నిద్ర పట్టటంలేదు. ఒకటి రెండుసార్లు వసంతను పిలుద్దామనుకొని లేచాడు. తను మరింత చులకనయి పోగలడన్న భయం కలిగింది. అంత చల్లని గాలిలోనూ, ఊపిరాడక ఉక్కిరి బిక్కిరయ్యాడు.

ఓ రాత్రివేళ సుందరం, కిటికీకి ముఖం ఆన్చి, తోటవేపు చూస్తున్నాడు. ఎదురు గదిలోంచి మాటలు వినపడుతున్నాయి. ఒళ్ళు ఝల్లుమన్నది. దొంగలా తలుపు తీసుకొని బైటికొచ్చాడు. తలుపు సందులోంచి ఎదరుగదిలోకి చూశాడు. వసంత కుర్చీలో కూచునిఉన్నది. సుధాకర్ రెండుచేతులూ ఆమె భుజంమీదవేసి నవ్వుతున్నాడు.

'నిజంగానా సుధా?' అన్నది వసంత.

'సర్టెన్లీ మైడార్లింగ్' అన్నాడు సుధాకర్. 'నువ్వెందుకు భయపడుతున్నావో గానీ, ఫిలింలో యాక్ట్ చేయడం ఏమాత్రం కష్టంగాదు. నీకేమీ ప్రీవియస్ ఎక్స్పీరియన్స్ ఉండఖ్ఖర్లేదు. ఆ తంటాలు నేను పడతా. సరా? నా మాట విని హీరోయిన్‌గా నువ్వుండు.'

'మొదటిసారే హీరోయినా?'

'ఎందుకు కూడదూ? ఇప్పుడున్న స్టార్స్‌లో సగంమందిచేత, తొలిసారిగా

హీరోయిన్ వేషం వేయించింది నేనే! వాళ్ళు నీలానే భయపడ్డారు. నేనే ప్రోత్సాహించాను. ఇప్పుడు వాళ్ళ దశ చూడు; ఓ-వెలిగిపోతున్నారు. బై ఛాన్స్ నేనూ మీ ఇంటికొచ్చాను. నీ చక్రం తిరిగింది...ఏదీ? నీ చెయ్యిలా ఇవ్వు.'

వసంత చెయ్యిచ్చింది.

రెండు నిమిషాలు చేతిని పరీక్షగా చూసి ముద్దుపెట్టుకొన్నాడు సుధాకర్.

'ఏమిటిది?' అన్నది వసంత ఫక్కున నవ్వి.

సుధాకర్ రెండు చేతులతోనూ, వసంతను కుర్చీలోంచి లేవదీశాడు....

ఇక చూడలేక ఇవతలికొచ్చాడు, సుందరం. గుండెలు భగ్గుమంటున్నాయి. కణతలు లోపలికి తోసుకుపోతున్నాయి. కాళ్ళు తేలిపోతున్నాయి. ఈడ్చుకొంటూ గదిలోకొచ్చి పడ్డాడు...

ఈరోజు ఉదయం, ఇదేదో తేల్చివేదామని, పనిగట్టుకొని వసంతను పిలిపించాడు సుందరం. విసుక్కుంటూ వచ్చింది వసంత.

'ఏమిటి సుందరం?'

సుందరం తలెత్తి వసంతనుచూశాడు.

'ఇలానువ్వుచూస్తూ కూచోవాలంటే, నాకు టైంలేదు. అవతల బోలెడు పనులున్నాయి. ఏమిటో త్వరగాచెప్పు. డబ్బేమయినా కావాలా? కావలిస్తే, ఆ బీరువాలో ఉంది తీసుకో. ఆం ఆం వస్తున్నాను సుధా! వెయిటె మినిట్.'

హైహీల్ బూట్ టిక్కు టిక్కులు దూరంలోకి వెళ్ళాయి. కారు కదిలిన చప్పుడు.

క్రోంచి ముఖాన ఉమ్మినట్లయింది. శరీరంలోంచి రక్తం తోడేస్తున్నట్లు గిల గిల లాడాడు సుందరం. గుండెలు బద్దలయ్యేలా వసంతను తన్ని సందుకు విచారించాడు సుందరం.

కానీ అలా తన్నసందుకు సుందరం తనను తనే అభినందించుకొన్నాడు. వసంతను తన్నవలసిన అవసరం తనకేమిటి? తనకా అధికారమెవరిచ్చారు? ఆలోచిస్తే ఏమీలేదు. ఇంతకాలమూ ఏదో ఉన్నదనుకొంటున్నాడు తను. అది తను అనుకోవటమేగానీ, వాస్తవంగా అక్కడలేదు. వసంతను తప్పుపట్టవలసిన అవసరం లేదు. అది ఆవిడ సహజగుణం. ఈ విషయం, తను చాలా ఆలస్యంగా తెలుసుకొన్నాడు. ఇది తన తప్పు. వసంతకు ఏ మాత్రమో కళాభిమానం ఉన్నది. అందుకే, తన కోసం జాగ్రత్తగా వల పన్ని, తనను బంధించింది. అనుకోవటమేగానీ, తెలిసీ, తను బంధించబడ్డాడు. కళాశక్తికి సరిహద్దులంటూ లేవు. ఏదో ఒక ఔన్నత్యాన్ని చూసి, అభిమానించే మనుషులు, అంతకన్న అధికమైన ఔన్నత్యం లభ్యపడినప్పుడు, మొదటి దానిని తృణీకరించడం చాలా సహజం. వసంత ఆ పనే చేసింది. పురుషోత్తం ఆ పనే చేశాడు. రేపో, మహోన్నత మూర్తి సందర్భపడినప్పుడు సుధాకర్ కూడా తన జాబితాలోకే వస్తాడు. ఆ విషయం అప్పటిదాకా, అతనూ తెలుసుకోలేడు.

ఏదో ఉద్రేకంలోపడి అలా అనుకొన్నాడే గానీ, సుధాకర్‌ది మాత్రం దోషమవుతుందా? దోషమే అయితే, అంతకన్నా ముందు, అటువంటి దోషమే తనూ చేశాడు. తనే డబ్బు నాశించి ఈ కొంపలో అడుగు పెట్టాడో, అతనూ

అందుకే వచ్చాడు. తను డబ్బుకోసం వసంతను ప్రేమించాడు. కనీసం అలా నటించాడు. ఆవిడ అభిరుచుల్ని రెచ్చగొట్టాడు. బహుశః సుధాకర్ గూడా ఈ అభిప్రాయంతోనే వసంతను ప్రేమించవచ్చు-ప్రేమించినట్టు నటించవచ్చు. తన అవసరాలు తన కెటువంటివో, అతనివి అతనికీ అంతేగదా? ఇక్కడ తనకున్న హక్కు, అతనికీ ఉన్నది. తను సుధాకర్ మీద అసూయపడటంలో అర్థంలేదు.

ఐతే—

ఇంతకాలం ఇక్కడ ఉండి తను సాధించిం దేమిటి? ఏదో ఆకాశాని కెగబాకాలను కొన్నాడు. తననూ, తన కుటుంబాన్నీ, ఉద్ధరించుకొందామనుకొన్నాడు. అందుకోసం, తనకై పరవటిల్లిన జయను చేజేతులా వదులుకొన్నాడు. ఆమె హృదయాన్ని విచ్ఛిన్నంచేశాడు. మధురమైన స్వప్నాలను పీడకలలుగా మార్చాడు. మార్చి తను బావుకొన్న దేమీ లేదు. పుట్టెడు బరువుతో కుంగి పోతున్నాడు.

ఇంతకాలమూ జయ తనకు జ్ఞాపకం రాక పో లేదు. తను విచారపడకనూ పోలేదు. కానీ వాటి నన్నింటినీ మరిచిపోయేందుకు ప్రయత్నించాడు...కొసకు తన సమస్య అపరిష్కృతంగానే ఉన్నది. మానవత తొణికిసలాడే ఒక కారుణ్యమూర్తిని మాత్రం తను జారవిడిచాడు.

డబ్బు సంపాదించవచ్చు. వెచ్చించనూవచ్చు. అది సులభంకానిమాట నిజమే! అంతకన్నా సులభంకానిది— నిన్ను సర్వస్వంగా ఎంచుకొనే ఓ యువ హృదయం నీకు లభించటం! విశేష పరిశ్రమతో విద్య, పరాక్రమంతో విశాల సామ్రాజ్యమూ సంపాదించవచ్చు. కానీ అనురాగ పూరితమైన ఒక మనస్సు, ప్రేమార్ద్రమైన ఓ పిలుపు లభించేందుకు, ఇవి చాలవు...

సుందరం ఉత్సాహంతో లేచి కూచున్నాడు. మనస్సు చాలా తేలిగ్గాఉన్నది. ఒళ్ళు విరుచుకొని నిలబడ్డాడు. కిటికీ లోనించి తోట వేపు చూశాడు.

చీకట్లు మరణ యాతనతో తొక్కిసలాడుతున్నాయి. వెలుగు బీజాలు ప్రాగ్దిశాక్షేత్రంలో మొలకలెత్తుతున్నాయి. చెట్లు వెయ్యికళ్ళతోనూ పక పక లాడుతున్నది.

ఇంట్లో నిశ్శబ్దం, బరువుగా మూర్ఛపోయినట్లున్నది. బైట పులుగుల మెలుగులు చైతన్యాన్ని రేకొడుతున్నట్లున్నాయి. తనింత కాలం, ఈ మూర్ఛలో ఉన్నాడు. ఇప్పుడే చైతన్యంలోకి అడుగు పెడుతున్నా ననుకొన్నాడు సుందరం.

## 4

అది వాస్తవిక కవిత్వంలా, ఎండ మిట మిట లాడుతున్నది. వచన పద్యాల్లా వీధులు మెలికలు తిరిగి ఉన్నాయి.

సుందరం అలసిపోయి చెమటలు కక్కుతున్నాడు. అతను నిన్ననే-అక్కడ వాకబు చేశాడు. శివరామయ్య కుటుంబం అయిదారు నెలల క్రిందట ఈ పల్లెటూరొచ్చిందని తెలిసింది. కాళ్ళు కాళ్ళు కొట్టుకొంటూ సుందరం వచ్చి పడ్డాడు.

రాగానే ఇటువంటి వార్త వినవలసి వస్తుందని అతనూ అనుకోలేదు. దుర్భర

మైన దారిద్ర్యాన్ని అనుభవించలేక శివరామయ్య ఉరివేసుకొని చచ్చిపోయ్యాడుట. భార్య ఎవరో దూరపు బంధువుల సాయంతో, ఈ మధ్యనే జయను పెళ్ళి చేసిందిట. ఇప్పుడు తన బిడ్డలతో సహా ఇక్కడే అల్లుడిగారింట్లో ఉన్నదట.

సుందరం నీళ్ళు కారి పోయాడు. లేని ఓపిక తెచ్చుకొని, లేచి నిలబడ్డాడు. కళ్ళు బరువుగా మూతలు పడుతున్నాయి. ప్రయత్న పూర్వకంగా, అడుగులు వేసుకొంటూ ఆ ఇల్లు చేరాడు. వాకిట్లో నే శివరామయ్య భార్య కనిపించింది. అపరాధిలా ముఖం దాచుకొన్నాడు సుందరం.

'అమ్మాయ్! కాళ్ళకు నీళ్ళు తీసుకురావే!' అన్నది, శివరామయ్య భార్య మంచం వాలుస్తూ.

'ఎవరే?' అంటూ జయ బైటికొచ్చింది.

సుందరం, ముఖమెత్తి, జయను చూశాడు. స్వచ్ఛంగా, నిర్మలంగా, అమాయకంగా, వెలిగిపోతున్న ముఖం, పైటచెంగు పట్టుకొని పదేళ్ళ కుర్రాడు... ఆపైన సుందరం చూడలేక పోయాడు. అప్పటికే అతనికళ్ళు నీటితో నిండాయి.

'అమ్మా! ఈ అబ్బాయెవరే?' అన్నాడు కుర్రాడు, ఏడుస్తున్న సుందరాన్ని చూపిస్తూ.

'ఎవరో పిచ్చివాడుగావును బాబూ! నాకూ సరిగ్గా తెలీదు.' అన్నది జయతల్లి.

జయ పైటచెంగు నోటికడ్డం పెట్టుకొని లోపలికెళ్ళింది.

విద్యుద్ఘాతం తగిలినవాడులా సుందరం ఉలిక్కిపడ్డాడు. దిమ్మెర పోయాడు. ముక్కలు ముక్కలయ్యాడు.

'జయా!'

అని కేక వేశాడు సుందరంలోనివాడు. ఆ కేక నలుదిక్కులకు ప్రసరించి, దిశాభిత్తికలను తాకి చిద్రుపలు చిద్రుపలయింది. ఆ శిధిలాలను చూడలేక సుందరం గట్టిగా కళ్ళు మూసుకొన్నాడు!

★

ఘనతవల్లనే అగ్రస్థానం




ప్రతీ షాపులలోను దొరకును.



# దిగంబరత్వం

మనం పుట్టినప్పుడు దిగంబరులుగానే వున్నాం. చిన్నతనంలో కూడా దిసిమొలతో నేగడిపాం. కాని పెద్దవుతూన్నకొద్దీ నాగరికత నేర్పిన వస్త్రధారణను అనుసరిస్తున్నాం. ఐతే యీదిగంబరత్వంలోని రహస్య మేమిటి? నాగరికతకు దూరంగా వున్న జాతుల వారి ప్రవర్తనలూ, జీవిత విధానమూ ఎలావుంటుంది? వస్త్రధారణతాలూకుమనస్తత్వం, ఉపయోగాలు ఏ విధంగా నిత్యజీవితాన్ని రూపొందించినవి? ఇలాటి ప్రశ్నలకు యీ వ్యాసంలో జవాబులు తెలుసు కుందాం.

సృష్టిలో మానవుడు మినహా మిగత జంతుజాలమంతా దిగంబరంగానే సంచరిస్తుండటం మనం ఎరగనిది కాదు. ఇక మానవుడు ప్రకృతిలోని దుష్ట శక్తుల బారినుంచి తనను తాను కాపాడుకునే మార్గాల్ని అన్వేషించాడు. జంతు చర్మాల్ని ధరించి చలిబాధ నుంచి కాపాడుకోవటంలో మొదలై, క్రమంగా బట్టకట్టడం నేర్చాడు. ఇక ఈ వస్త్రధారణకు కళను కూడా జోడించి, ఎన్నిరకాలు సృష్టించాడో. సృష్టిస్తున్నాడో చూస్తానే వున్నాం కదా!

యీవిధంగా గుడ్డఉపయోగం క్రమంగా నాగరికతలో కలిసిపోయి, సామాజిక జీవంలో వస్త్రధారణ ఒక ముఖ్యాంగమైపోయింది. ఇదే విధంగా మరి కొన్ని జాతులు దిగంబరత్వాన్ని ఆరాధించటం ఒక ఆచారంగానే కలకాలంగా వొస్తోంది.

చిన్న పిల్లలమీద గుడ్డవేస్తే, బలవంతంగా తోసిపారెయ్యటం గమనించవొచ్చు. చలివేస్తున్నప్పటికీ చిన్నబిడ్డకు కప్పేందుకు ప్రయత్నిస్తే, మేలుకొనివున్న పక్షంలో ఆ గుడ్డను విసిరి పారేస్తాడు. దీన్నిబట్టి ప్రాథమికదశలో మానవుని తత్వమేమిటో తేలిగ్గా అర్థం చేసుకోవొచ్చు. క్రమంగా బలవంతంగానే వస్త్రధారణను నేర్చుకుంటున్నాం. చిన్న తనంలో తత్వమే పెద్దయాక కూడా ఉండటం, కొన్ని జాతుల్లో ఇదొక ఆచారంగానే అనుసరించబడటం కద్దు.

నాగరికత అతివేగంగా ప్రపంచలోని మారుమూలల్లోకి కూడా పాకుతూన్నప్పటికీ, ఆఫ్రికాలోని కొన్ని పర్వత ప్రాంతాల్లోనూ, పట్టణాలకు దూరంగావున్న పల్లెల్లోనూ, ఆయా జాతుల పురాతనపు టాచారాలు స్పష్టమాతవి.

యీ అనాగరిక జాతుల్లో (?) పురుషులు, పురుషాంగాన్ని కొద్ది దూదితో మరుగు పరుస్తారు; పురుషులందరూ గుంపుగాకూడినప్పటికీ, వారుఎలాటిసిగ్గులకూ గురవరు. యీ జాతి నైగీరియాలో, అంగాస్ అని పిలువబడుతోంది. పక్షిన్ జాతిలోని స్త్రీలు,ఆకులతో తయారుచేసిన ఆచ్ఛాదనను మొలకు చుట్టుకుంటారు.

ట్రియో జాతిలో పురుషులు మెడలో పూసలహారం వేసుకొని మొలకుచిన్నజంతు చర్మాన్ని చుట్టుకుంటారు. స్త్రీలు ఆకులనే మొలకు చుట్టుకుంటారు. యవ్వన దశలో పడబోతున్న ఆడపిల్లలు చిన్నగుడ్డ పేలికలను ధరిస్తారు.

అంగోలాప్రాంతాల్లో స్త్రీపురుషులు మొలకు మాత్రమే చిన్న గుడ్డల్ని చుట్టుకుంటారు. స్త్రీల రొమ్ములకు ఆచ్ఛాదన లుండవు. కలకాలంగా వారిలాగే ఉంటున్నారు కనుక, ఫోటో తీసుకునేందుకు కూడా సంసిద్ధులే. క్రిష్టియానిటీ, ఇస్లాం మతాల పలుకు బడులు వీరి మీద పని చేయలేదు. శీతోష్ణాలను అనుసరించి, వారి వస్త్రధారణ అనవసరమనే భావించి ఉంటారు.

నాగరికులు యీ దిగంబరుల్ని చూసి ఆశ్చర్య పోవటం, సిగ్గుపడటం, ఇందువల్ల నీతి సేలపాలయిందని తలబాదు కోవటం, మనస్సును చలింపచేసి నీచకార్యాలు చేయించేందుకు దోహద మిస్తోందని వాపోవటం జరుగు గాక! కానీ ఆ జాతుల్లో, నాగరికత ప్రపంచంలో కనిపించే అవినీతి కార్యాలు కనపడవు!

ఐతే దిగంబరత్వాన్ని ఆచరించే వారి కళ్ళు దానికి అలవడే ఉన్నవి. వారినిచూసి మనం విస్తుపోతూన్నట్లే మనను చూసి వారూ విస్తుపోతారు. ప్రకృతిని యథాతథంగా స్వీకరించి అనుసరించేందుకు అలవడ్డారు. దానికి ఎదురీది జయించామను కొని నాగరికులు మోసపోతున్నారేమో?

దక్షిణ ఆఫ్రికాలోని జూలు జాతిలో పురుషులు, పురుషాంగాన్ని చిన్న పొడుం బుర్రలాంటి దాంతో మరుగు పరిచే ఆచారంవుంది. తెల్ల జాతుల వారు యీ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పరచుకొన్నప్పటికీ, వారి ఆచారాలు మారలేదు. ఇక యీ పొడుం బుర్ర ఉపయోగమేమిటనే ప్రశ్న వొస్తుంది. అడవిలో వేటకై వెళ్తానప్పుడు పురుషాంగపు ముందు భాగానికి


అభిసారిక

1954 జులైనుంచి, 1954 డిసెంబర్ వరకూ 6 సంచికల మొదటి బైండు రూ. 3-8-0.

1955 జనవరినుంచి, 1955 జూన్ వరకూ రెండో బైండు రూ. 3-8-0.

రెండు బైండ్లు ఒకేసారి కొంటే రూ. 6-0-0.

అభిసారిక కార్యాలయం,
మద్రాసు-17.

గాయం తగలకుండానూ, రకరకాల క్రిములూ పురుషాంగాన్ని గాయపరచకుండానూ రక్షించుకోవటమే కాని, వేరొక ఉద్దేశ్యమే లేదు.

బోర్నియాలోని డ్యాక్స్ జాతిలో పురుషుడు లోహంతో తయారైన చిన్న వస్తువుల్ని పురుషాంగపు ముందు భాగానికి తొడగటం ఒక ఆచారం. ఇందువల్ల దాంపత్యంలో స్త్రీకి ఎక్కువ తృప్తి ఉంటుందని వారి నమ్మకం.

నడుముకు కింది భాగంలో స్త్రీలు ధరించే స్వల్ప ఆచ్ఛాదనలు, నిజానికి రహస్యంగాల్ని మరుగు పరచవు. పిరుదులమీద మాత్రం, దారంతో గుచ్చబడిన పూసల పేరు నడుముకు పటకా వలె వుంటుంది. ఇది లేకపోటమే, వారు సిగ్గుపడటం. ఇంతకు మినహా స్త్రీ శరీరం యధాతధంగా నిత్యజీవితంలో ప్రదర్శించబడుతూనే వుంటుంది.

ఉత్తర అమెరికాలోని మందాన్స్ తెగలో యీ నగ్నత్వం వారి ఉత్సవాల్లో మిన్ను ముట్టుతుంది. పశు సంపద పెరిగేందుకుగాను వారు ఏర్పరిచే ఉత్సవంలో, పశువుల్లో మొగ జాతికి ప్రతినిధులుగా కొంతమంది యువకులు ఎన్నుకోబడతారు. వీరు బాహాటంగా సృష్టి కార్యాన్ని నిర్వహిస్తారు. ఇది చూసిన తెల్లజాతుల వారు, ఆ జనాభాకు సిగ్గులు లేవనీ, చాలా అవినీతి కరంగా ప్రవర్తిస్తారనీ గ్రంథస్థం చేశారు. ఇక పిల్లలు చన్నీళ్ళల్లో నగ్నంగా యీతకొట్టటం, నానటం, స్నానం చేయటం చేస్తూనే వుంటారు. ఇందువల్ల వారి శరీరమంతా బిరుసెక్కి, చేతులూ, మొహానికి లేని 'సిగ్గు' మిగతా శరీరానికూడా లేకుండా పోతుంది.

ఎలూషియన్ జాతిలో స్త్రీ పురుషులు దిగంబరులుగానే కలిసి సముద్ర స్నానాలు చేస్తూంటారు. యీ అలవాటులో సిగ్గుపడేదేమీ లేదు... యీ జాతిలో లైంగిక నేరాలుకూడా చాలా తక్కువ.

ఈ పరిశోధనలవల్ల మనం గ్రహించ గలిగిందేమంటే వాతావరణస్థితికి తలొగ్గవలసిన అవసరంలేని ప్రదేశాల్లోని మనుషుల్లో దిగంబరంగా వుండటమనేది స్వాభావికమైన వాంఛేనని! పరిశోధకులు యీ నగ్నత్వానికీ, లైంగిక నీతి నియమాలకూ ముడివేసి, తప్పుడు అభిప్రాయాలనేకం జారీ చేసివున్నారు. అవి సత్యదూరమైనవి. ఎలాగో చూద్దాం:

పూర్వంనుంచీ కొద్ది దుస్తుల్ని ధరించే వారు, లేదా నగ్నంగానే జీవితాల్ని గడిపే తెగల్లో అనేక పండుగ పబ్బాలూ, ఉత్సవాలూ జరుగుతూన్నప్పుడు, లైంగిక స్వేచ్ఛ ఆమోదించబడి, అమలు జరపబడుతూండేది. ఇది యీ నాటికీ ప్రపంచంలోని అన్ని జాతుల్లోనూ కొద్దిగానో గొప్పగానో చూడనవుతుంది; మరికొన్ని ఆచారాలకు ఆ ఛాయలు మాత్రమే మిగిలినవి. దీన్నిబట్టి అంతకు పూర్వం నిత్యజీవితంలో అనుభవించని స్వేచ్ఛ ఇవ్వబడుతోందని చెప్పుకోగలం. ఐనప్పుడు వారి నిత్యజీవితం యీ పండుగల్లో గడిపే జీవితానికి విరుద్ధమైనదై ఉండాలి.

అర్ధశతాబ్దం క్రితం చరిత్రకారులు, అనాగరికజాతుల్లో వున్న అనేక విధి

[ప]త్రాచారాలు — ఉదాహరణకు కొంత మంది పురుషులు కలిసి కొంతమంది స్త్రీలను వివాహమాడటం, ఒకే స్త్రీకి ఒకరి కన్న ఎక్కువ భర్తలుండటం, ఒక పురుషుడు వేరొక కుటుంబంలోని అక్కచెల్లెండ్రందర్నీ వివాహమాడటం, భార్యల్ని ఇతరులకు ఎరువివ్వటం, తాత్కాలికంగా భార్యల్ని మార్చుకోవటం — మొదలైన వాటినిబట్టి యీ జాతుల్లో నీతి నియమాలు బొత్తిగా లేవనే అభిప్రాయాల్ని వెలిబుచ్చారు. జంతుజాలంలోని తక్కువ రకం అభిరుచుల్నే మానవుడు కూడా అనుసరిస్తున్నాడు కనుక, ఆ మానవుడిలోని పశుత్వం మాత్రమే బైటపడుతోందనే వాదం వుంది. ఐతే యీ జంతుజాలంలో కూడా ఒకే విరుద్ధజాతి జంతువుతో, కనీసం ఎదయే సమయంలో కలవటం, ఒకొకప్పుడు, జీవితమంతా ఒకే దాంతో గడపటం కూడా కద్దు. దక్షిణ ఆఫ్రికాలోని కొన్ని జాతుల్లోనూ, ఆస్ట్రేలియాలోని కొన్ని తెగల్లోనూ ఏకపత్నీత్వం కూడా వుంది. వీరి అమాయకపు జీవితం, కుటుంబజీవనంలో వారు పొందే తృప్తి, మొదలైనవి చూసినట్లయితే, వారి నగ్నత్వానికీ, నిత్యజీవితంలోని నైతికస్థాయికీ ఎలాటి సంబంధమూ ఉండేందుకు వీల్లేదని అర్థంగాక పోదు.

యీ నగ్నత్వం వల్ల ఆయా జాతుల్లో కలిగే లాభమేమిటో చూద్దాం: చిన్నతనం నుంచీ మానవ శారీరక నిర్మాణం, వివిధాంగాల పనులూ తెలిసి ఉంటవి; నాగరికుల్లోవలె చిన్నతనం నుంచీ సెక్సును దాచి, అదో మహా గొప్పదనే అభిప్రాయాన్ని కలిగించే అవకాశం లేదు. ఎప్పుడైతే ఆ రహస్యం లేదో, దానికి సాధారణ విలువలు మాత్రమే ఉంటవి. నగ్నత్వంవల్ల లైంగిక వాంఛలు చాలా వరకు తగ్గి, సహజవాంఛలు మాత్రమే ఉంటవి.

మరీ స్వరతికి అలవడే అవకాశాలు బహుకొద్ది. యీ అనాగరిక జాతుల్లో కూడా నీతి తప్పినట్లయితే కఠిన శిక్షలున్నవి. మరీ వారి కుటుంబ జీవనం, దాంపత్య జీవనం చాలా సాధారణంగానూ, సాఫీగానూ సాగిపోవటాన్ని పరిశోధకులందరూ గమనించారు.

ఇక ప్రణయారాధనను గూర్చి పరిశోధించిన వారు, యీ జాతుల్లో లైంగిక పవిత్రత గొప్పదిగా చూడబడదనీ, చాలా తేలిగ్గా స్త్రీ పురుషుల కలయికలుంటవనీ అన్నారు. ఉత్తర అమెరికాలోని కొన్ని తెగల్లో వివాహానికి ముందుగానే ప్రణయ కలాపాల్లో యువతీ యువకులు లైంగికానందాన్ని పొందే ఆచారం వుంది. ఒక విధంగా యీ కలయికవల్ల ఎవరు ఎవరికి ఎంత వరకూ నచ్చారో తెలుసుకొనే వీలుంటుంది.

మరో తెగలో స్త్రీలు నీళ్ళకు వెళ్ళినప్పుడు, యువకుడు యువతిని పట్టుకొని, దుప్పటి మూసుగ్గా కప్పటం ఒక ఆచారం. ఆమెకు అభ్యంతరం వుంటే అరుస్తుంది. ఇష్టమైతే గంటల తరబడి ఆ గుడారంలోనే వుండటం, ఐనప్పటికీ దాంపత్యం నిర్వహించకుండటం జరుగుతుంది. ఏ మాత్రం ఎగుడు దిగుడు జరిగినా ఆడపిల్ల తన తల్లి దండ్రులకు చెప్తుంది. ఆ యువకుడు కఠినంగా శిక్షించబడటం,

లేదా ఆమెనే తప్పక వివాహమాడటం జరుగుతుంది.

అంగోలాలోని ఓవిన్‌బండూ తెగలో వివాహానికి పూర్వమే యువతీ యువకుల పరిచయం, స్నేహం, కొద్ది కాలం సాగుతుంది. దంపతుల వలెనే యువతీ యువకులు ఏకశయ్యాగతులైనప్పటికీ ఉభయులూ పవిత్రతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఆచారం ఆజ్ఞాపిస్తోంది. తీరా వివాహమయ్యాక ఆమె కన్యకాదని రుజూ చేసుకోగానే, భర్త ఆమె కట్టుగుడ్డను కొద్దిగా కాల్చి బైటికి పంపేస్తాడు. ఇలాటి అనేక ఆచారాల్ని చూస్తే ఆ జాతులకూడా మనం అనుకునే నీతి నియమాలు లేక పోలేదు.

నగ్నత్వం కన్న, దుస్తుల ధారణే లైంగికాకర్షణను కలిగి వుంటుందనే సంగతి చరిత్రకారు లందరూ ఒప్పుకొన్నారు (చూ॥ సిగ్గు-హావలాక్ ఎల్లిస్ రచన) పైకి శరీరాన్ని కప్పి, అది ఆకర్షించకుండా చేయటం ఉద్దేశ్యంగా తోచవొచ్చు; కాని నిజానికి ఇందువల్లనే ఆకర్షణ అధికమౌతోంది. విశేషించి యీ నాగరికత వెర్రితలలు వేసిన యీ రోజుల్లో, వస్త్రధారణ ఎన్ని మార్పుల్ని చెందుతోందో మనకు తెలియంది కాదు. ముప్పై ఏళ్ళ స్త్రీలుకూడా లంగాలువేసి, అది కనిపించే మాదిరి చీరె కట్టటం——మొదలైనవి లైంగిక ఆకర్షణలు కాదనే సాహసం ఎవరికి వుంటుంది?

ఇలాటి లైంగిక ఆకర్షణలు ఆటవిక జాతుల్లో లేవా అనే ప్రశ్న వొస్తుంది. సామాజిక జీవనంలో యీ ఆకర్షణల అవసరంకూడా వుంది. కనుకనే యీ ఆటవికులు శరీరంమీద పచ్చ బొట్లు పొడిపించటం, శరీరానికి కాస్త రంగు పూయటం, పూసల పేర్లూ, జంతువుల బొమికలూ మెడలో వేసుకోవటం మొదలైనవి ఉండనే ఉన్నవి. యీ పచ్చబొట్లకు కొంత మతైక ప్రాముఖ్యత కూడా వుంది. ఒకో ప్రత్యేక తెగకు ఒకో ప్రత్యేకమైన పచ్చబొట్టు వుంటుంది. ఇది ఆయా తెగను గుర్తించేందుకు అనుకూలిస్తుంది. మరి కొన్ని గుర్తులు యవ్వనంలో నేర్పవలసిన విద్యా సమాప్తి ఐన దానికిది సర్టిఫికెట్ అన్న మాట (చూ॥ లైంగిక విజ్ఞానం-హావలాక్ ఎల్లిస్ రచన)

నాగరికులు ఏర్పరిచే సౌందర్య పోటీల్లోనూ, మనం సినిమాల్లోచూసే నాట్య దృశ్యాల్లోనూ లైంగిక ఆకర్షణ, దుస్తుల ధారణలోనే ఎంత గొప్పగా ప్రదర్శించబడుతోందో తెలియందికాదు. రొమ్ముల దగ్గిర ఎంత మేకప్ జరుగుతుందో, ప్రతి కదలికలోనూ గుడ్డలచాటునవున్న శరీరం ఎన్ని వొంపులుతిరిగి రెచ్చగొడుతుందో కాస్త ఆలోచిస్తే తెలుస్తుంది.

ఇక నగ్నత్వారాధనను జరిపే సమాజాలు విశేషంగా పశ్చిమదేశాల్లోఉన్నవి. నగ్నత్వాన్నిగూర్చిన వీరి ఆశయాలివి: వస్త్రధారణద్వారా మానవుని మనస్సు చలిస్తూంది; దాన్ని తొలిగించి, శారీరక సౌందర్యాన్ని యథాతథంగా చూడటమే, సౌందర్యారాధన అవగలదు. యీ పై మెరుగులన్నీ లేనట్లయితే సహజ సౌందర్యం మాత్రమే మిగులుతుంది. అనగ్న సత్యాన్ని మింగగలగటమే ఉన్నత స్థాయికి ఎగబాకటం కాగలదు. సౌందర్యాన్వేషణకు ఇదొక అడ్డతోవ.


చలిదేశాలవారికి, వేడి, విశేషించి సూర్యరశ్మి అవసరం. సూర్యరశ్మిలో వున్న విటమిన్ 'డి' తక్కువ కావటం వల్ల, వారి ఆరోగ్యం దెబ్బతినటం సర్వ సాధారణం. కనుక ఆరోగ్యదృష్ట్యా సూర్యరశ్మి శరీరాని కంతకూ తగిలేందుకు నగ్నత్వం అవసరం. అందుకనే సూర్య రశ్మిలో స్నానమాడటం (Sun-Bathing) వారు ఆచరిస్తూంటారు.

ఐతే యీ సూర్యరశ్మిని అనుభవించటంలో కూడా కొన్ని జాగ్రత్తల్ని తీసుకోవాల్సిన అవసరంవుంది. అది ఏమాత్రం ఎక్కువైనా దెబ్బతీస్తుంది. కనుకనే యీ సమాజాలవారు మిగతా శరీరమంతా నగ్నంగావున్నప్పటికీ, తలమీద పెద్ద పెద్ద టోపీలు ధరిస్తారు. కొంచెం జాగ్రత్తగా ఉండనట్లయితే కళ్లుకు చెరుపు.

శరీరాన్ని సహజమార్గాల్లో రూపొందించేందుకు నగ్నత్వారాధన సహాయ పడుతుందనటం నిర్వివాదం. దుస్తుల ధారణను అమలుజరిపే నాగరికులకన్నా, అడివిజాతులవారు, నగ్నంగా జీవిస్తూనే ఎంతటి బలశాలురో, ధైర్యశాలురో మనకు తెలియందికాదు. శరీరాంగాలన్నిటికీ ప్రకృతి ప్రసాదించిన వాతావరణం ఎప్పుడూ అందుబాటులో ఉండటమే, దాని తీవ్రశక్తుల్ని ఎదుర్కో గలిగే తాహాతును ఇవ్వగలగటం.

ఐతే నాగరికత పెచ్చుపెరిగాక నగ్నత్వం ఎబ్బెట్టుగానే తోస్తుంది. నగ్నత్వారాధకులు బైటి ప్రపంచంతో సంబంధం లేకుండా, వేరొక చిన్నప్రపంచాన్ని సృష్టించుకొని అందులోనే కొంతకాలం గడుపుతూంటారు. ఊరికి దూరంగా ఏ తోటలోనో యీ సభ్యులు కలుసుకుంటారు. ఇక్కడ మత్తుపదార్థాలు నిషిద్ధం. లైంగిక ఆకర్షణను తగ్గించుకోవటమే దీని ఆశయం కావటంవల్ల కౌగలింతలు, ముద్దులు, స్పర్శద్వారా పొందే అనుభూతులూ మొదలైనవి నిషేధించబడినవి. అవివాహితులు మరింత జాగ్రత్తగా ఉండే ఏర్పాట్లూ, పర్యవేక్షణలు అమలు జరుపబడుతవి. నగ్నత్వారాధకులు నీతివంతులుగానూ, చట్టబద్ధులుగానూ, నిరపాయకారులుగానూ వున్నారనే విషయం కలకాలంగా నిరూపించబడుతూనే వుంది. చివరకు దంపతులుకూడా యీ ప్రదేశంలో ఒకరినొకరు తాకరాదు. భోజన సమయంలోనూ, నాట్య సమయంలోనూ ఇష్టమున్న వారు వస్త్రధారణ చేసుకోవొచ్చును. ఇక్కడ శిక్షణను పొందే వారిలో నైతికస్థాయి పెరిగే అవకాశం, తేలిగ్గా ఉద్రిక్తులు కాకుండా వుండే అవకాశం ఎంతైనా వుంది.

ఇక్కడ మరో ప్రశ్న వొస్తుంది. నగ్నత్వారాధన లైంగిక వాంఛను రూపుమాపుతుందేమో? స్త్రీ పురుషుని ఎదుట, వారు దంపతులే ఐనా, పరిపూర్ణ నగ్నత్వాన్ని అంగీకరించక పోవటం, తనలోని ఆకర్షణను అంతటినీ వొడ్డటమే ననే అభిప్రాయం వల్లనే! ఐతే విశాలంగా ఆలోచించినట్లయితే, సెక్స్ అప్పీల్ నగ్నత్వపు పరిమాణంమీద ఆధారపడింది కాదు. నగ్నత్వానికి ఎన్ని అలవడినప్పటికీ, అందులోనే శారీరక సౌందర్యానికి చలించకుండటం అసంభవం. ఐతే సాధారణ మానవునికన్న చాలా తక్కువ మోతాదులోనే యీ చలనం వుంటుంది. ఇందువల్ల నష్టమేమిటి? ★




శారదకు క్రమశః గృహస్థ జీవితం మీద అసహ్యాభావం కలుగుతోంది. గృహం స్వర్గసీమకు మారుగా నరక లోకంగా తయారౌతోంది. గార్హస్థ్య జీవితంమీద యిదివరలో ఆమెకున్న సద్భావాలు కొస్తా తారు మారు కాసాగినయ్. చైతన్యమూ, ఆనందమూ ఎరుగని బండరాయిగా మారలేక పోతోంది శారద. ప్రతి పనిలోనూ చిరాకూ పరాకూ ఎక్కువగా కనిపిస్తున్నయ్.

శారద-పద్ధెనిమిదేళ్ళ శారద-పాతికేళ్ల శారదగా కనిపిస్తోంది. ఆమె కనురెప్పలు బరువెక్కుతున్నట్టుంది. శరీరంలో కొంచెం స్థౌల్యంకూడా ఏర్పడుతున్నట్టుంది. నేటి శారదలో మునుపటి ఉత్సాహం కనిపించదు.

తమ దాంపత్యం అనురాగానందాలకు ఓ లక్షణంగా ఉంటుందనీ, తాము ఆదర్శ దంపతులై 'జీవితం ముళ్ళబాట కాదు - పూలత్రోవ' అని లోకానికి ఋజువు చెయ్యగలమనీ ఆ దంపతులు కలల బరువుల్లో కరిగి పోయే వాళ్లు.

కల కలగా యిల యిలగానే నిలిచి పోయినై.

బ్రహ్మం—తన స్నేహితుల ముందు బ్రహ్మాండం బ్రద్దలైనట్టుగా పలికిన సుభాషితాలూ, ఉన్నతాదర్శాలూ హుళక్కిగా మారి పోవటంతో-తన స్నేహితులను చూడటమే మానుకున్నాడు. అథవా ఎవరైనా ఏ రోడ్డుమీదనో కనిపించినట్టయితే 'ఇప్పుడే వస్తా! కొస్త అర్జంటు పనిమీద వెళ్తున్నా!' అని ముఖం చాటు చేసే వాడు.

శారదా బ్రహ్మంలు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు! వాళ్ళ పెళ్ళికి విచ్చేసిన యువకవులు పద్యాలూ గేయాలూ చదివారు. అనగా ఆశీర్వదించారు.

'కలం పాళీకి ఉండే రెండు మొనలూ కలిసిఒకే గీత గీసినట్లు రెండు శరీరాలతో ఉన్న మీ ఉభయులూ ఒకే ఆశయాలతో, ఆదర్శాలతో జీవించి గార్హస్థ్యానికి వన్నెలు కూర్చండి! మీ యిరువురి కృషులు ఫలించి, మీ కోర్కెలు తీగెలు పాగి, బంగారు పాపలతో, భూలోక స్వర్గంలో, ఆనంద సుధా సాగర వీచికా మాలికా డోలికలలో ఊగి, జోగి, ధన్యజీవులై తరించండి!' అని అందమైన పదాలు ఏర్చి కూర్చి ఆశీర్వాద కవిత చెప్పారు స్నేహితులు.

అసలు—ఆ పెళ్లి, ఓ కవి పండితుల సదస్సుగా - విద్యార్థుల ఛలోక్తులతో, బంధు మిత్రుల చమత్కార వచన రచనలతో — ఓ సాహితీ సంస్థయొక్క స్వర్ణోత్సవంలాగు భాసించింది!

ఆశీర్వాద వర్షాలతో తడిసి బరువెక్కిపోయారు నూత్న దంపతులు.

'ప్రేమ! ప్రేమ! ప్రేమ!' అని-ప్రేమ శబ్దానికి నిఘంటువులలో, శబ్ద శాస్త్రిలలో కనిపించని విలక్షణమైన—అతి పవిత్రమైన—సామాన్య ప్రజకు అర్థం కానివైన—అర్థాలు కల్పించారు!

'మా ఉభయుల్నీ ఈ విధంగా అనుగ్రహించి ఆశీర్వదించినందుకు మా కృతజ్ఞతా పూర్వక ధన్యవాద శతము! పిన్నలకూ పెద్దలకూ మా నమోవాకాలు. మీ ఆశీర్వాదాలు కార్యరూపం తాల్చుగాక! మేమిద్దరమూ రెండేళ్లుగా ప్రేమించుకుని, ఒకరినొకరు సంపూర్ణంగా అర్థంచేసుకున్న తర్వాతనే— ఈ నాడు మీ అందరి సాన్నిధ్యంలోనూ పెళ్ళాడుతున్నాం. భగవంతుడు మాకు తగినంత ధైర్య సాహసాలూ, ధర్మాభిలాషా యిచ్చి రక్షించుగాక!' అన్నారు నూత్న దంపతులు.

అందరూ సుకుమారంగా చప్పట్లు కొట్టారు.

ఆవిధంగా దాంపత్య పథంలో జీవిత రథాన్ని నడపటానికి నడుములు కట్టారు నూతన దంపతులు.

వాళ్ళ దాంపత్య ప్రారంభదశ ఓ రసవత్తర మహత్తర కళాఖండం!

ఒకరొకరి చూపులు ప్రణయసుధా బిందు తుందిలాలై, మాటలు వీణ మీటులై, చేష్టలు ఆనంద పరాకాష్ఠలై— వారిద్దరూ మూర్తీభవించిన రతీ మన్మధులుగా ఉండేవారు. 'ఆంధ్రదేశంలోవున్న ఆదర్శ దంపతులలో అగ్రేసరు లెవరయ్యా?' అంటే, వెంటనే 'శారదా బ్రహ్మంలు' అనేసేవారు, వారిని ఎరిగిన ప్రతివారూను.

వాళ్లిద్దరూ చెట్టా పట్టాలు వేసుకుని-అటు పాశ్చాత్యమూ, ఇటు ప్రాచ్యమూ కాని వేషభాషలతో-బజారువెంట నడచిపోతోండగా - వాళ్ళ అన్యోన్యతకు మెచ్చుకునేవారూ, 'తమకు అట్టి భాగ్యాలు లేరుకదా!' అని విచారించే వాళ్ళూ, 'ఈ ముచ్చట ఎంతకాలంలే!' అని తమ ఈర్ష్యను ప్రదర్శించేవారూ, 'హవ్వ! ఇదేనా - వశిష్ఠుడూ, విశ్వామిత్రుడూ తపస్సులు చేసిన కర్మభూమి! హుఁ! అందుకే లోకం యిట్లా తగలడుతోంది!' అనేవారూ - అసంఖ్యాకులు!

వాళ్లిద్దరూ యింట్లో-యోగాభ్యాసం చేస్తూన్న మునికుమారుల మల్లే ఒకరొకరి ముఖాలు తదేక దృష్టితో - నిశ్చలమైన, నిబిడమైన, నిరుపమానమైన దృష్టితో చూసుకునేవారు.

అదే-తుదకు వారి పరస్పర వైము
ఖ్యానికి కూడా దారి తీసింది. కడుపునిండిన
వానికి గారెలు చేదు కాక తప్పదు!

వాళ్ళు ప్రపంచంలో-సమాజంలో -
ఉంటున్నారే కాని, అడవిలో కాదు!
'క్రొత్త ఓ వింత' అన్నారు కనుక—ఆ
సృష్టి వాళ్లలో తాత్కాలికంగా నశించి
పోయింది. అస్తమానూ ఒకరి కొకరు
ఎదురుగా ఉండటంతో వారి మనస్సు
లలో-వారికి తెలియకుండానే - ఓ విధ
మైన ఏవగింపు కలగసాగింది.

ఈ విధమైన 'ఏవగింపు'-సహజంగా
నే - మొదట బ్రహ్మంలో కలిగింది.
తర్వాత శారదలో. 'శారద సౌందర్య
వతే కాని - కళ్లు కొంచెం చిన్నవిగా
ఉండి, గడ్డం క్రింద ఓ సుడి వుండి,
శరీరం మరికొంచెం పొట్టిగా ఉండి
వుంటే బాగుండేది!' అనుకునే వాడు
బ్రహ్మం.

'బ్రహ్మం సుందరాంగుడే కాని-కళ్లు
కొంచెం పెద్దవిగావుండి, గడ్డం కొంచెం
కోలగా ఉండి, శరీరంకూడా మరికొం
చెం పొడవుగావుంటే ఇంకా బాగుండే
వాడు!' అనుకునేది శారద.

క్రమశః వాళ్ళ మనోగత భావ వైఖ
రులు చేష్టలలోకూడా కనిపించ సాగినై.

ఓ నాటి ఉదయం శారద అభ్యంగన
స్నానంచేసి, తల వెంట్రుకలు ఆరబెట్టు
కుంటోండగా బ్రహ్మం వెనుకనుండి
దొంగాడిలా పొంచి పొంచి వచ్చి, ఆమె
కేశ పాశాల్ని పట్టుకొని, 'ఏమి శిక్ష
కావాలో కోరుకోవె ప్రేయసీ!' అని
పాడుతూ అలవోకగా గుంజాడు.

'అబ్బ!' అని బాధ ప్రదర్శించింది
శారద. 'ఏంవిటా మోటుతనం! నాజూకు
తెలియని మనుష్యులతో కాపురం చేయ
టం నావల్ల కాదు!' అన్నది.

కొంత కాలంగా నిద్రించి, యిప్పు
డిప్పుడే జాగరికత మవుతోన్న బ్రహ్మం
మనసులోని పురుషత్వం త్రాచుపాములా
లేచి, పడగ విప్పి, బుసకొడుతూ, విషాన్ని
క్రక్కసాగింది. 'ఔను! నేను మోటు
వాణ్నే! మరి నన్నెందుకు పెళ్లాడావు?
ఏ రఘుగాడినో పెళ్ళాడలేకపోయావూ?
అన్నట్టు - వాడంటే నీకూ, నువ్వంటే
వాడికీ చాలా 'అన్యోన్యత' ఉండేది
కదూ?' అన్నాడు బ్రహ్మం-'అన్యోన్యత'
అనే మాటను నొక్కుతూ.

'ఛీ! మాట్లాట్టం చేతకాకపోతే
నోరు మూసుక్కూర్చోవాలి! రఘుతో
స్నేహం చేసినంత మాత్రాన అతడు
నాకు ప్రియుడై పోతాడేం? మరి నువ్వు
ఆ సుశీలవెనుక అట్లా పరుగుత్తేవాడివేం?
ఛీ! 'ఈసారి నాతో మాటాడినా —
నా పేరెత్తినా నీకు తగిన శాస్తిచేయిస్తా!'
అని సుశీల కాలేజీ గేట్ ముందు నలుగురి
లోనూ నిన్ను పరాభవించిన తర్వాత
కూడా నువ్వింకా ఎట్లా తిరుగుతున్నా
వో నాకు ఆశ్చర్యంగా వుంది!' అన్నది
శారద-అభినయ పూర్వకంగా.

'షటప్!' అని తొలిసారిగా శారద
మీద చెయిచేసుకున్నాడు బ్రహ్మం.
చెంప 'ఛెళ్ళు' మనగానే, 'అః!' అని
ఆక్రోశించింది శారద.

'నేను మగాణ్ననీ, ఈ యింటికి యజ
మానిననీ మరచి పోతున్నావల్లేవుంది.
కాస్తవళ్ళు దగ్గరుంచుకొని ప్రవర్తించు!'
అని హుంకరించింది మగ సింహం.

కాళికావతారం దాల్చింది శారద.
బ్రహ్మం ఆమె కంఠం నొక్కి- అదవు

పోగాడు. ఉద్రిక్తమైన ఆమె శరీరంలో, ఆ సమయంలో, ఎంత బలం పుట్టిందో కాని—ఆమె తన రెండుచేతులతోనూ, తన కంఠాన్ని అదుముతోన్న రెండు పురుషహస్తాలనూ అమాంతంగా విడిపించుకుని, పురుషసింహాన్ని దూరంగా నెట్టివేసింది! డెస్పరేషన్ అట్లాంటిది!

పోయి, గోడమీద పడ్డాడు 'అబల' చేత గిరవాటు వేయబడ్డ 'సబలుడు'. తలకు తగిలిన దెబ్బ తనకు కాక, తనలోని మగతనానికే తగిలినట్లుంది! 'ఎంత పొగరూ! ఉండు...నీ పని చెపుతా!' అని లేచి, తిరిగి ఆమె మీదకు ఉరకబోయాడు బ్రహ్మం.

ఆ సమయానికి చేతికిదొరికిన కత్తిపీట పుచ్చుకుంది శారద. 'నిజం చెబుతున్నా! ఇంకా అల్లరిచేశావో దీనితో నిన్ను పొడిచి, నన్ను నేను పొడుచుకుంటా!' అన్నది పైటచెంగు నడుముకు బిగిస్తూ.

స్తంభించిపోయిన బ్రహ్మం నిర్విణ్ణుడై, నీరు కారిపోయాడు! శారద కళ్లల్లో ఎంత కాండిల్ పవర్ వుందో కాని—అటువైపు కన్నెత్తి చూడలేక పోయాడు. 'జయాపజయాలు దైవాధీనా' లన్నారు పెద్దలు. అపజయం కల్గినంత మాత్రాన వచ్చిన ప్రమాదంలేదు - అందులోనూ దెబ్బలాటలో. ఐతే - తన భార్యచేతుల్లోనే తనకు అపజయం కలగటం - ఎంత దారుణం!

ఎట్లా సహించటం!

'ఛీ! నీ ముహం చూడను!' అంటూ కట్టుబట్టలతోనే బయటకు నడిచాడు బ్రహ్మం. 'నేనుకూడా డిటో!' అని, అతనివెనకనే తలుపులు మూసింది శారద — 'ఢామ్' మని.

వెడుతూ వెడుతూ రిస్టువాచి చూసుకున్నాడు బ్రహ్మం. ఉదయం పదిన్నర అయింది. నడుస్తున్నాడు. నడుస్తున్నాడు. ఎక్కడికి? ఎక్కడికో అతనికే తెలీదు. పొరుగూరికి కాదు. వూళ్ళోవున్న వీధులన్నీ, బజారులన్నీ తిరుగుతున్నాడు. తిరిగినచోటనే తిరుగుతున్నాడు. బుర్ర కూడా తిరుగుతోంది. కళ్ళు అంతకు ముందే తిరుగుతున్నయ్.

సిగరెట్లమీద సిగరెట్లు తగలబడుతున్నయ్. ఒక్క సిగరెట్ ఖరీదు అణా అయితే ముప్ఫై సిగరెట్ల ఖరీదెంత! అవి చేసే అపకారమెంత?

నడచి నడచి, పోయిపోయి, ఓ హోటల్ లో దూరాడు. జేబులో పర్సుందా? ఉంది. అందులో ఉన్నదెంత? ఇరవై రెండు రూపాయల, రెండణాలు.

'ఛీ! వెధవబ్రతుకు!' అని 'స్వగతం'-నాటక ఫక్కీలో బిగ్గరగానే అన్నాడు.

'ఔను సార్! నాది వెధవబ్రతుకే!' అని వంతపలికాడు అదే సమయానికి అక్కడికి ప్రత్యక్షమైన హోటల్ సర్వర్. 'ఈహోటల్ లో అడ్డమైన చాకిరీ చేస్తున్నానా? నెలకు పాతిక రూపాయిలిచ్చేసరికి హోటల్ యజమాని ప్రాణాలు విడుస్తాడు, సార్!' అన్నాడు.

'ఐందా? అంతటితో గుట్టాన్ని కట్టిపెట్టినందువల్ల వచ్చే యిబ్బంది ఏమన్నా వుందా?' వ్యంగ్యంలో ప్రౌఢిమను ప్రదర్శించాడు—తన జీవితమే ఓ వ్యంగ్య కావ్యంగా తయారైన బ్రహ్మం!

'ఏం కావాలి సార్?' అతి వినయంగా అడిగాడు సర్వర్.

'మీల్స్ కావాలి మేడమ్!' అని, వెంటనే తన అతి వాగుడును గుర్తు

తెచ్చుకొని, నాలుక కొరుక్కుంటూ 'సారీ! ఇవాళ నా మనసు మనసులో లేదు. మరోలా అనుకోవద్దు సర్వర్! ఇప్పుడు నాకు మీల్స్ కావాలి!' అన్నాడు బ్రహ్మం.

'ఇప్పుడా?' అన్నట్టుగా గోడ గడియారం వైపు చూశాడు, సర్వర్. బ్రహ్మంకూడా చూశాడు. 'ఓరి మూర్ఖాగ్రేసర చక్రవర్తీ! సాయంత్రం మూడు గంటలకు భోజన మేమిటిరా? నువ్వింతటి ప్రబుద్ధుడవు కాబట్టే, నీ పెళ్ళాం కత్తిపీట పుచ్చుకుని నీ మీదకు యుద్ధానికి బయలుదేరింది!' అంది గడియారం.

'ఛీ! వెధవ బ్రతుకు!' మరోసారి కూడా స్వగతం బిగ్గరగానే అన్నాడు బ్రహ్మం.

'ఒప్పుకుంటాను సార్! ఈ భూప్రపంచంలో హోటల్ సర్వర్ పనంత అధ్వాన్నపు పని మరొహటుండదు! నా మటుకు నేను—స్కూల్ ఫైనల్ వరకూ చదువుకున్నాను. మంచి వంశంలో పుట్టాను. మా తాతగారు...' చెప్పుకు పోతున్నాడు సర్వర్—చే జిక్కిన సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటూ.

'సర్వర్!' కేక పెట్టాడు బ్రహ్మం. 'నేను మీల్స్ కోసం యిక్కడికివచ్చానే కాని, నీ పుట్టు పూర్వోత్తరాలూ, కష్టనిష్ఠూరాలూ విని తరించడం కోసం కాదు! నీ జీవిత చరిత్ర నలుగురికీ తెలియపరచదలుచుకుంటే—వెంటనే పోయి ఏ పత్రికా రచయితనో ఆశ్రయించు! ఆశ్రయించటం చేతకాక పోతే-నువ్వెట్లాగూ చదువుకున్నాడివే కనుక—నీ మట్టుకు నువ్వే ఓ నవల రాసుకో!'

'ఐయామ్ వెరీ సారీ!' అంటూ పంచెతో ముఖంమీద బారులు తీర్చిన చెమట ముత్యాల తోరణాలను తుడుచుకున్నాడు సర్వర్. 'ఏం కావాలి సార్?'

'కడుపు మండి పోతోంది! ఏదైనా యింత తెచ్చిపెట్టు!' అని బ్రహ్మం అనీ అనటంతోనే సర్వర్, తన సహజ ధోరణిలో 'స్వీట్-గులాబ్ జామ్, జహాంగీర్, మైసూర్ పాక్, సేమ్యా, బాదం హల్వా; హాట్-మసాలావడ, మసాలా దోసె, ఇడ్లీ, ఉప్మా, పెసరట్...'అంటూ పాఠం వల్లించాడు.

'పోయి రెండు స్వీట్లూ, రెండు హాట్లూ పట్రా!' అన్నాడు బ్రహ్మం. సర్వర్ తెచ్చాడు. బ్రహ్మం తిన్నాడు. కడుపు నిండినట్టులేదు. ఓ కప్పు సేమియా, ఓ కప్పు ఓవల్ టిన్ పుచ్చుకుని, రూపాయి బేడకు బిల్లు చెల్లించి బైటపడ్డాడు.

మళ్ళీ నడక సాగించి తిరిగి తిరిగి, ఆఖరుకు పార్కు చేరుకుని, ఓ సిమెంటు బెంచీమీద మేను చేర్చాడు.

'ఆడ బ్రతుకే మధురం!' పాడుతున్నారు రేడియోలో నాగయ్యగారు. పాడుతున్న నాగయ్యగారి మీద కాదు కాని-ఆ పాట వ్రాసిన సముద్రాల వారి మీద ఎక్కడలేని కోపమూ వచ్చింది బ్రహ్మానికి.

'వాస్తవికతకు దూరమై పోతోన్న మన సాహిత్యాన్నీ, సినిమాల్నీ, నాటకాల్నీ సమూలంగా మరమ్మతు చెయ్యాలి!' అనుకున్నాడు-తన జీవితాన్ని తనే మరమ్మత్తు చేసుకోలేని బ్రహ్మం!

క్రమంగా ఎండ తగ్గుముఖం పడుతోంది.

యువకులూ, యువతులూ-ఒంటరిగా, జంటలుగా పార్కులోకి వస్తున్నారు. అందరి ముఖాల్లోనూ ఒకటే ఆనందం! ఆనందమె జీవిత మకరందం! వాళ్ళకు తన వంటి బాధలు లేవు కాబోలు! వాళ్ళు ప్రణయాన్నే కాని, ప్రళయాన్ని రుచి చూడని వాళ్ళు కాబోలు! ఇంతకీ -వాళ్ళు అదృష్టవంతులు!

ఈ చతురబ్ధి పరివేష్టిత ధారుణీ వలయంలో తనొక్కడే దౌర్భాగ్యుడు!

'శారద మాత్రం దౌర్భాగ్యురాలు కాదా?' అని అనవసరంగా ప్రశ్నించింది అతని అంతరాత్మ. భగ్గున మండిపడ్డాడు బ్రహ్మం: 'దౌర్భాగ్యరాలేం? శారద దౌర్భాగ్యురాలేం? కత్తిపీట పుచ్చుకుని మగనిమీదికి లంఘించిన మగువ దౌర్భాగ్యరాలేం?' అనుకున్నాడు.

తన స్నేహితులు-హేమా హేమీలు-కిష్కింధాపుర అగ్రహారీకులు - అల్లరి చేస్తూ వచ్చారు.

'ఏం బ్రదర్! ఇటీవల ఒంటరిగా వస్తున్నావేం? శ్రీమతి ఊళ్ళో లేదా?' అని అడిగాడు దాసు. 'వంట్లో బాగుండ లేదా, శారదకు?' పరామర్శించాడు శశి. 'మనలో మనమాట! మరోలా అనుకోవద్దు సుమీ! మీరిద్దరూ ఈ మధ్యను పేచీలు పడుతున్నట్టు విన్నాను. నిజమేనా?' అని అడిగాడు రాజు.

'పరామర్శలు ముగిసినట్టేనా? ఇహ మీ త్రోవ మీరు చూచుకోండి!' అని కోపమూ, అసహ్యమూ ఉట్టిపడే చూపులతో వాళ్ళవైపు చూచాడు బ్రహ్మం.

స్నేహితుల మర్మ గర్భిత మందహాసాలు! బ్రహ్మం గుండెల్లో విషం పూసిన చంద్రహాసాలు!

శారదను నిమిష నిమిషమూ ఖూనీ చేస్తున్నాడు బ్రహ్మం! ఇంటివద్ద తన కోసం శారద కుమిలి కుమిలి దుఃఖిస్తున్న సంగతి తెలీని బ్రహ్మం!

అయ్యో! శారద! కొన్ని రోజులుగా జీవితంమీద అసహ్యమూ, విరాగమూ ప్రదర్శిస్తోన్న శారద!

బ్రహ్మం దెబ్బలాడి యింటినుండి వెళ్ళిపోయిన తర్వాత శారదలో విచిత్రమైన మానసిక పరిణామాలు - సముద్ర తరంగాలమల్లే ఉవ్వెత్తున మీదకు లేచి, అంతలోనే 'టప్పు' మని క్రిందపడి, పరుగులు పెట్టి, ఒడ్డుల్ని తాకి ముక్కలై పోసాగినై!

మొదట కోపం: తను మూర్ఖురాలా? దుర్మార్గురాలా? తనేం చేసిందని, బ్రహ్మం తనమీద చెయ్యిచేసుకున్నాడు? విద్యావతి, విశేషించి ఆ బాల్య సఖి అయిన భార్యను చూచుకోవాల్సిన తీరు అదేనా? స్త్రీలను గౌరవించటం నేర్చుకోని జాతికి ఏనాటికైనా అభ్యుదయమూ, శాంతీ లభిస్తవా? 'మాతృదేవో భవ! పితృదేవోభవ! ఆచార్యదేవో భవ!' అని ముగ్గురు దేవతలలోనూ స్త్రీ రూపధారిణి అయిన 'మాత'కే కద ప్రాధాన్యత! మన పురాణాల్లోకూడా 'సీతారాములు, 'రుక్మిణీ కృష్ణులు, 'రంభా నలకూబరులు' అని, ద్వంద్వ సమాసాల్లో స్త్రీనామమే కదా ముందుంటుంది?

తర్వాత తర్కం: తను సీతారాముల, రుక్మిణీకృష్ణుల సౌశీల్యానికైనా అర్హురాలా? సీత రామునితో ఎన్నడైనా - పోట్లాట్టం అటుంచి - పల్లెత్తి ఒక మాటైనా అనగలిగిందా? రుక్మిణి కత్తిపీట పుచ్చుకుని కృష్ణుడిమీదికి లంఘించిందా?

రాముడు సీతనూ, కృష్ణుడు రుక్మిణినీ నొప్పించలేదనుకుందామా? ఉహూఁ! రామునివల్ల సీతకు ఆజన్మాంతమూ కష్టాలే కద! కృష్ణుడి బహుపత్నీ ప్రియత్వంవల్ల రుక్మిణికి ఏక విరహం కద!

బ్రహ్మం ఎంతచెడ్డా - మగవాడు! భర్త! అనగా తనతోపాటు తన పరువు ప్రతిష్ఠల్నీ, మంచి చెడుగుల్నికూడా భరిస్తున్నాడన్నమాట! అతని మనస్సు సరిలేక ఏదో దుర్భావం, లేకపోతే తనకిష్టం లేని ఓ చెడ్డపని - చేశాడే అనుకుందాం. అంతమాత్రాన అతనిమీద తిరగబడి, కత్తిపీట పుచ్చుకొని...ఛీ!ఛీ!ఛీ!

తాము మొదటిలో ఎంత కాలం ఎంత గాఢంగా ఒకరినొకరు ప్రేమించుకొని పెళ్ళి చేసుకున్నారు! పెళ్ళి అయి ఏడాదైనా తిరక్కముందే ఆ ప్రేమలు కాస్తా మటుమాయమై, 'అమ్మ అక్కడ -అయ్య ఇక్కడ' ఐతే నలుగురిలో తలెత్తుకొని తిరగటమెట్లా? ఆ సంగతి అట్లా ఉండగా, తన నూరేళ్ళ జీవితం గడిచేదెట్లా?

తను చదువుకున్నది. ఉద్యోగం చేసి జీవించగలదు. కాని—ఈ నాటి మన సమాజంలో ఆడది ఒంటరిగా బ్రతకగలదా—అందులో యౌవనంలోవున్న సౌందర్యవతి? ఎవరి ఎవరినో ఎందుకూ? అభ్యుదయకాములం, సంఘసంస్కర్తలం అని చెప్పుకునే వాళ్ళెంతమంది తనమీద రాళ్లు రువ్వరు?

అందుకే కాబోలు - కవితకూ, వనితకూ, లలితకూ ఆధారాలుండి తీరాలన్నారు!

క్రమశః శారదలో పశ్చాత్తాపం వెల్లివిరిసిపోయింది: 'ఇక నా భర్తను 'నువ్వు' అని పిలవను. గౌరవ వాచకంతోనే సంబోధిస్తాను. ఎంత కష్టమైనా సహించుకుంటానే కాని—ఆయనగారి మనస్సు నొప్పించను!' అని నిశ్చయించుకొని బ్రహ్మం రాకకోసం యెదురుచూడసాగింది శారద.

కాలచక్రం ధూళిరేపుతూ, భవిష్యత్తును వర్తమానంగానూ, అంతలోనే వర్తమానాన్ని భయంకరమైన 'భూతం'గానూ మార్చేస్తూ, తీవ్రమైన వేగంతో తిరిగిపోతోంది.

సాయంత్రం ఐదుగంటలు! ఆరు! ఏడు! ఎనిమిది! తొమ్మిది! గంటలు! మంటలు! శారద గుండెల్లో గణగణలాడే గోడ గడియారపు గంటలు!

రాత్రి పదిగంటలకు క్రోధాత్ముడైన బ్రహ్మం యింటికి చేరుకున్నాడు.

'పాపం! 'వారు' ఎక్కడున్నా తిన్నారో, లేదో? ఎట్లావున్నారో? ఏమైపోయారో?' అని బెంగ పెట్టుకున్న శారద — రక్తాత్ముడైన భర్తనుచూచి 'మళ్ళీ ఏదైనా గొడవ జరుగుతుందేమో! ఎట్లాగురా, భగవంతుడా?' అని భయపడసాగింది.

బ్రహ్మంపట్ల కొన్ని గంటల క్రితమే ఏర్పడ్డ గౌరవభావం ఈ భయంవల్ల అదృశ్యమై పోయింది.

బ్రహ్మం తిన్నగా తన స్టడీరూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

అతను తన దగ్గరకువచ్చి 'ప్రేయసీ! తప్పైనదినావలన! క్షమించి మనఃపూర్వకంబుగా నన్నుం బునస్స్వీకరింపుము!' అని తనను అపాలజీ కోరుకుంటాడనీ, అప్పుడు తను 'ఇందు నిర్దోషులెవ్వరును లేరు, ప్రియతమా! ఇరువురము దోషు

ఇమే! అట్టిమున మొకరినొకరు క్షమించుకొనుటెట్లు?' అని తన హృదయ వైశాల్యాన్నీ, ఔదార్యాన్నీ ప్రదర్శించుకొవచ్చుననీ ఊహించుకున్న శారదకు - దుస్సహమైన, దురంతమైన ఆశాభంగమే కలిగింది!

బ్రహ్మం బూట్లువిప్పాడు. శారద రాలేదు! బట్టలు మార్చుకున్నాడు. శారద రాలేదు!

స్నానాలగదిలోకి వెళ్ళి స్నానం చేస్తున్నప్పుడూ శారదరాలేదు! సబ్బుతో వీపుతోమి, టవల్ అందించటానికికూడా శారద రాలేదు కదూ? హుం!

వంటగదిలో అన్నం వడ్డిస్తున్న శబ్దం విని, తనంతటతనే వెళ్లినట్లయితే శారద 'వాలంటరీ' గా తన క్షమార్పణ చెప్పుకుంటుం దనుకొని, సౌమ్యమూర్తియై వంటగదిలోకి వెళ్ళాడు బ్రహ్మం. అన్నం, కూరలూ, మజ్జిగా వడ్డించి, గ్లాసుతో నీళ్లుంచి, వీధిబయటి వరండాలోనికి వచ్చేసింది శారద.

అన్నంముందు కూర్చున్నాడు బ్రహ్మం: లాభంలేదు! తనకూ, ఆమెకూ పొసగదు! ఇద్దరివీ ఉద్రిక్త ప్రకృతులు! ఒకరికొకరు లొంగి ఉండలేరు! ఒకరి తప్పుల నొకరు క్షమించనూ లేరు!

శారద కత్తిపీట పుచ్చుకుని తన మీదికి లంఘిస్తోన్న దారుణదృశ్యం బ్రహ్మం మనస్సులో ఆగిఆగి ప్రతిబింబిస్తోంది. భయం వలనకాదు! సిగ్గువలన అంతకంటె కాదు! భయమూ, సిగ్గూకాని - ఇది అని చెప్పలేని - ఏదో భావం వలన!

ఆ 'కాళికావతారం' తన హృదయ దర్పణంలో అహరహమూ ప్రతిఫలిస్తోండగా - తను ఆమెతో ఎట్లా కాపురం వెలగబెట్ట గలడు?

ఐనప్పటికీ ఆమె నిర్దోషి! ఆ 'కాళికావతారం' ఆమె మనసులో లేదు. ఆమె శరీరంలోని ప్రతి రక్తబిందువులోనూ, అణువణువునా ఉంది. తనలోనూఉంది. తను మారలేడు! ప్రయత్నించికూడా మారలేక పోతున్నాడు. ఆమె మాత్రం ఎట్లామారగలదు?

ఐతే, బ్రహ్మం శారదను ప్రేమించాడు. హృదయ పూర్వకంగా ప్రేమించాడు! ఆమె ఏ విధమైన కష్టాలూ అనుభవించరాదు! ఆమె జీవితం పూలబాటగానే ఉండాలి! కాని ఆమె దగ్గర తను ఉండలేడు!


ఏకాంత పఠనానికి



కొక్కోక శాస్త్రం: వశీకరణము, వివిధ రతి భంగిమలు, అత్యంతోపయుక్తమైన అనేక ఇతర వ్యాసాలతో, ఇదివరకెన్నడూ మీరు చదివిఉండని విషయాలతో నిండివుంది.

పడక గది చిత్రాలు: స్త్రీత్వంలోని సౌందర్యాన్ని వివిధ భంగిమల్లో చూడదలుచుకుంటే, 50 ఫోటోల సెట్టుకు నేడే ఆర్డర్ చేయండి.

పై రెండూ కలిపి రూ 6/-

H. H. STORES (A. M.)
Post Box 51, Meerut [U. P.

దూరంగా ఉండి ఆమెను పోషిస్తూ-ఎక్కడనో, పరోక్షంగా, ఆమెను ప్రేమించగలడు! ఆ ప్రేమకు చలనం ఉండదు.

ఆమె తనను అసహ్యించుకునే అవకాశం కల్పించరాదు. ఆమె తన భర్త లేని కొరతను పరోక్షంగానే ఫీల్ అవుతూ, విరహబాధతో భర్త కోసం ఎదురు తెన్నులు చూడాలి! వెన్నెల విలువలు తెలుసుకో గోరితే, కటిక చీకటిలో కాలి నడకను, ముళ్ళ కంచెలపై ప్రయాణించాలి! అమృతపు ఆధిక్యతను గ్రహించ గోరే వాడు-ముఖం మొత్తే వరకూ కాలకూటం త్రాగాలి!

ఫోంచేస్తోన్న బ్రహ్మం ముఖంలో తిరిగి ప్రణయ కాంతులు పరిఢవిల్లినయ్.

తిరిగి తన భర్త తనకు చేరువ పడుతు తున్నట్టు భావించి ఆనందిస్తోంది శారద.

ఆ రాత్రి ఆ దంపతులు శారీరక వాంఛలకు అతీతమైన ప్రణయ లోకంలో విహరించారు. తన భర్తలో కోపం మటుమాయమైనందుకు సంతోషిస్తూ, వేయి దేవతలకు మొక్కి గాఢంగా నిద్రించింది శారద.

తెల్లారాక లేచి చూడగా గదిలో బ్రహ్మం లేడు. ఒక ఉత్తరం మాత్రం తలగడ క్రింద దొరికింది.

'శారదకు - ప్రేమతో -

మనవి తీవ్ర ప్రకృతులు. తాత్కాలికమైన ఉద్రేకాలకూ, ఉద్వేగాలకూ వశులమై పోయిన మనకు 'ఎడబాటు' మహోపకారి కాగలదు. వెళ్లక తప్పదు కనుక నే-ఉభయుల క్షేమమూ ఆకాంక్షించి-వెళ్లిపోతున్నాను. బహుశః మిలిటరీలోకి వెళ్ళాలనుకుంటున్నాను. ఒక్క కోరిక. నీవు మన యిల్లు మాత్రం విడిచిపెట్ట వద్దు. నీ జీవిత సౌఖ్యానికి అవసరమైన ధనం నేను పంపుతుంటాను. తిరిగి వస్తాననుకుంటాను. ఎప్పుడో నాకూడా తెలీదు. దుస్సహమైన ఈ ఎడబాటు వలన-ఒకరి కోసం మరొకరు నిరీక్షించటం వలన-మన తీవ్ర ప్రకృతులు సౌమ్య ప్రకృతులుగా మారి తీరాలి!

అప్పుడే—ఆనాడే—మనం స్వచ్ఛమైన ప్రణయ జీవులం కాగలం. తీవ్రత ప్రళయానికీ, సౌమ్యత ప్రణయానికీ అధిదేవతలని నేనీనాటికి గుర్తించాను.

ఎన్నటికీ నీ వాడైన—బ్రహ్మం.

★


అభిసారిక


ముఖచిత్రాలుగా వెలువడిన త్రివర్ణ చిత్రాల తాలూకు ట్రైకలర్ బ్లాకులు, దాదాపు 30 సెట్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. అతి సరసమైన వెలకు విక్రయించబడుతవి. క్యాలెండర్లకు కానీ, పుస్తకాల ముఖచిత్రాలుగా కానీ ఉపయోగించుకోవొచ్చు.

వివరాలకు :

అభిసారిక కార్యాలయం,

మద్రాసు-1.

# మాతృత్వం — సెక్సు




మేరీ స్టోప్స్ ఆధారంగా రచన భరణి.

## నవమాసాలు

ప్రపథమంలో, బాహ్యంగా ఏ విధమైన మార్పు కనిపించక పోయినా, గ్రుడ్డు పొదగబడడం, అది పెరగడం మొదలయాక తల్లిలో ఓ విధమైన అంతరంగిక సంచలనం ప్రారంభమౌతుంది. కొన్ని పరిస్థితుల్లో స్త్రీకి ఈ పొదగబడే కాలం, సన్నివేశం తెలిసి వుంటుంది. ఆ రెండు మూడు రోజుల్లోనూ ఓ విధమైన నొప్పి, మానసికంగా, ఆ ఆ పరిసరాల్లో కల్గివుండడం, కదలికల్లో అవి ఎక్కువవడం కన్పించవచ్చు. అయితే ఈ సమయాన్ని నిర్దుష్టంగా తెలుసుకోవడం కష్టమే అయినా, తెలియకుండా వుండే వైచిత్రి అనుకోవడం పొరపాటు. కొందరిలో రెండుమూడు నెలలు గడిచే వరకూ కూడా అది తెలియకుండా ఉండడం, దాంతర్వాతనే తను గర్భిణి అని అనుకోవడం కూడా కద్దు.

ఈ గర్భధారణ కాలాన్నే గుర్తించి వుంటే, భార్యా భర్తలు తమ ఈప్సితం ఈడేరిందన్న ఉత్తమ భావంలో, శాస్త్రబద్ధంగా, ఆ మొదటిరోజుల్లో ఎల్లా ప్రయాణంచేసి గ్రుడ్డు పొదగబడింది, దీంతర్వాత, అది ఏఏ రూపాలు పొందుతుంది, ఆహారం ఎల్లా తీసుకుంటుంది, అన్న విషయాల్ని చెప్పుకోవడం వల్ల, సుహృద్భావం పెంపొందించడమే కాకుండా, అనురాగం అభివృద్ధిచెంది, ఒకరికొకరు మరింత దగ్గిరవుతారు. దీనివల్ల ఆ తర్వాత మూడు నాల్గు నెలల్లోనూ, ఆ శిశువునుగురించి ఊహాలు, మేడలు కట్టుకోవడంలోని ఆనందాతిశయం ముంచెత్తుతుంది.

స్త్రీలో, ఈ గ్రుడ్డు ఓవరీస్‌లో సృష్టించబడుతుంది. రెండు ఓవరీస్‌లోనూ, ఏదో ఓదాన్లో ఇది ఉద్భవం అవుతుంది. ఈ ఓవరీస్ రెండూకూడా, స్పర్శకుదూరంగా, అంతర్గతంగా ఒక్క ఆపరేషన్ చేస్తేనేకాని కనపడనట్లుగా ఉంటూ, బాహ్య ప్రపంచకానికి, దూరంగావుంటాయి. ఈ రెండూకూడా, గర్భకోశభాగం బలమైన కండరాల గోడలు కల్గి సన్నటిదారితో ఓవరీస్‌ను కలుపుతూ వుంటుంది. పొదగబడిన గుడ్డు ఆ గర్భకోశం లోనే పెద్దదవుతూ, నిర్దేశించబడిన స్థలం ఆక్రమించుకుంటుంది.




## నవమాసాలు

ప్రపథమంలో, బాహిరంగా ఏ విధమైన మార్పు కనిపించక పోయినా, గ్రుడ్డు పొదగబడడం, అది పెరగడం మొదలయాక తల్లిలో ఓ విధమైన అంతరంగిక సంచలనం ప్రారంభమౌతుంది. కొన్ని పరిస్థితుల్లో స్త్రీకి ఈ పొదగబడే కాలం, సన్నివేశం తెలిసి వుంటుంది. ఆ రెండు మూడు రోజుల్లోనూ ఓ విధమైన నొప్పి, మానసికంగా, ఆ ఆ పరిసరాల్లో కల్గివుండడం, కదలికల్లో అవి ఎక్కువవడం కన్పించవచ్చు. అయితే ఈ సమయాన్ని నిర్దుష్టంగా తెలుసుకోవడం కష్టమే అయినా, తెలియకుండా వుండే వైచిత్రి అనుకోవడం పొరపాటు. కొందరిలో రెండుమూడు నెలలు గడిచే వరకూ కూడా అది తెలియకుండా ఉండడం, దాంతర్వాతనే తను గర్భిణి అని అనుకోవడం కూడా కద్దు.

ఈ గర్భధారణ కాలాన్నే గుర్తించి వుంటే, భార్యాభర్తలు తమ ఈప్సితం ఈడేరిందన్న ఉత్తమ భావంలో, శాస్త్రబద్ధంగా, ఆ మొదటిరోజుల్లో ఎల్లా ప్రయాణంచేసి గ్రుడ్డు పొదగబడింది, దీంతర్వాత, అది ఏఏ రూపాలు పొందుతుంది, ఆహారం ఎల్లా తీసుకుంటుంది, అన్న విషయాల్ని చెప్పుకోవడం వల్ల, సుహృద్భావం పెంపొందించడమే కాకుండా, అనురాగం అభివృద్ధిచెంది, ఒకరికొకరు మరింత దగ్గిరవుతారు. దీనివల్ల ఆ తర్వాత మూడు నాల్గు నెలల్లోనూ, ఆ శిశువునుగురించి ఊహాలు, మేడలు కట్టుకోవడంలోని ఆనందాతిశయం ముంచెత్తుతుంది.

స్త్రీలో, ఈ గ్రుడ్డు ఓవరీస్‌లో సృష్టించబడుతుంది. రెండు ఓవరీస్‌లోనూ, ఏదో ఓదాన్లో ఇది ఉద్భవం అవుతుంది. ఈ ఓవరీస్ రెండూకూడా, స్పర్శకుదూరంగా, అంతర్గతంగా ఒక్క ఆపరేషన్ చేస్తేనేకాని కనపడనట్లుగా ఉంటూ, బాహ్య ప్రపంచకానికి, దూరంగావుంటాయి. ఈ రెండూకూడా, గర్భకోశభాగం బలమైన కండరాల గోడలు కల్గి సన్నటిదారితో ఓవరీస్‌ను కలుపుతూ వుంటుంది. పొదగబడిన గుడ్డు ఆ గర్భకోశం లోనే పెద్దదవుతూ, నిర్దేశించబడిన స్థలం ఆక్రమించుకుంటుంది.

1/120 అంగుళం ఉన్నది, పదిరెట్లు పెరుగుతుంది. అప్పుడు అది 1/12 అంగుళం వ్యాసం కల్గి, శిశువు ఆకారం కల్గి వుంటుంది. నల్లటి చిన్నబొట్లు కళ్ళు, ముక్కు, నోరు ఉన్న స్థలాల్లో కన్పిస్తవి. వెన్నెముక ఉన్న సూచనలు తడుగాయి.

పిండం ఇంత త్వరగా అభివృద్ధి చెందుతున్నా, మొట్టమొదటి నెలల్లో తల్లికి ఏ విధమైన బాధ ఇవ్వనే ఇవ్వదు' పైకి బాహికంగా ఆమెలో మార్పురాదు' ఒక్క చనుకట్లల్లో తప్ప. వీట్లవల్లే ఆ సమయంలోని పిండం తాలూకు పెరుగుదలను గుర్తించవచ్చు.

ఆరో వారం దాటేసరికి, కాళ్లుచేతులు తక్కిన అవయవాల ఏర్పాటు కన్పిస్తుంది. దీనికి తోడు శిశువుయొక్క లైంగిక ఏర్పాటుకూడా కన్పడుతుంది. రెండో నెల నిండేసరికి అన్ని అవయవాలు పూర్ణంగా ఏర్పడుతాయి. కనురెప్పలు, చిన్నముక్కు పొడుచుకురావడం, కాలి చేతుల వ్రేళ్ళు, కన్పిస్తాయి. ఎముక భాగాలు, ప్రత్యేకంగా పక్కటెముకల ఏర్పాటు కన్పిస్తుంది.

మూడో నెలలో ఈ శిశువు మూడు నాల్గు అంగుళాల పొడవు వుంటూ, సరాసరి 6 తులాల బరువు వుంటుంది. ప్రత్యేకంగా ఈ నెలలో లింగ విభాగాలు మాత్రం, త్వర త్వరగా వృద్ధి చెందుతాయి. పైగా తక్కిన అవయవాలకన్న ఇవే ప్రాముఖ్యంగా కన్పడుతాయి.

మూడో నెల నుండి, నాల్గో నెల మధ్యభాగం వరకూ, శిశువు కండరాల కదలికలు తల్లికి తెలుస్తాయి. శాస్త్రకారులు కూడా గ్రుడ్డు పొదగబడిన 4½ నెలల అనంతరం ఈ కదలికలు తల్లికి తెలుస్తాయి అని నిర్ధారణ చేసేరు. ఇంక ఈ మూడో నెలలోనే తల్లికి బాహికంగా మార్పులు ప్రారంభిస్తాయి. ఆమె శరీరం పెద్దదవడం కన్పిస్తుంది. ఒక్క శిశువు పెరుగుదల వలననే కాదు, ఆ శిశువు గర్భంలో ఉండుటకు చుట్టూరా వున్న అనేక గ్రంథులు విడిచే హార్మోనులనబడే రసాయనిక ద్రావాలు వృద్ధిపొందుతూ వుండడంవల్ల, కల్గుతుంది. ఈ ద్రవం అంతాకూడా శిశువునుచుట్టబెట్టి వుంటుంది. అందులో ఈ శిశువు తేలుతూ వుంటాడు. అయితే ఈ ద్రవం ఉత్పత్తి కొంతమందిలో ఎక్కువ, మరి కొందరిలో తక్కువగా ఉంటుంది. దీన్ని బట్టే తల్లిలోని పెరుగుదలకూడా వుంటుంది.

మూడో నెలాఖరుకు, వెన్నెముక భాగంలోని ఎముకలు, చాలాచోట్ల గట్టిపడడం, అస్థిపంజరం యొక్క వివిధభాగాలు ఆకారం పొందడం జరుగుతుంది.

ఐదో నెల వచ్చేసరికి శిశువు సుమారు ఆరు మొదలు తొమ్మిది అంగుళాల పొడుగు కల్గివుంటాడు. ఈ సమయంలో శిశువు కదలిక చాలా ఎక్కువగా వుంటుంది, ఒక్క నిద్రలో తప్ప. ఇప్పటికి కాలివ్రేలి గోళ్లు పెరుగుట కన్పిస్తుంది. ఈ నెల తర్వాతనుండి శిశువు పెరుగుదల అతి వేగంగా వుంటుంది. ఆరో నెలలో రెండుపౌనులబరువుంటుంది. ఈ సమయంలో శిశువుతల క్రిందకివుండి, చేతులు కాళ్లు ముడుచుకుని ముడంకె వేసినట్లుగా వుంటుంది. ఒకొక్కక్కసారి ఈ స్థితిలో నుండి మార్పు పొందడంకూడా జరుగుతుంది.

ఎనిమిదో నెల వచ్చేసరికి నాల్గుపౌనుల

బరువుతో, రమారమి పదహారు అంగుళాల పొడవుతో వుంటుంది. ఈ స్థితిలో ప్రతీ చిన్న కదలిక తల్లికి స్పష్టంగా తెలుస్తుంది.

ఇంక తొమ్మిదో నెల వచ్చే సరికి ఆరు మొదలు, ఎనిమిది పౌనుల వరకూ బరువుంటుంది. కొంతమందిలో ఈ శిశువు బరువు అధికంగా వుండడం సహజం. బరువు ఎక్కువైన కొలదీ తల్లిమీది వొత్తిడి ఎక్కువవుతుంది.

శిశోదయం విషయంలో, ఏ నెల నుండి జరగవచ్చు అన్న విషయానికివస్తే ఏడో నెలలోనే ప్రసవం అవడంకూడా కన్పిస్తుంది. పిల్లు పెరిగి పెద్ద వాళ్లయినట్లు, తెలివి తేటల్తో ఉన్నట్లుకూడా తెలుస్తుంది. ఏది ఎల్లావున్నా, ఏడో నెల శిశువు, పుట్టడంలోనే చాలావిధాల లోప భూయిష్టంగానే, ప్రపంచంలోకి పడ్డాడనాల్సి వస్తుంది. పైనున్న చర్మం సరిగ్గా ఏర్పడి వుండదు. పైగా ఎన్నో విధాల బాహ్య ప్రంపచకపు చూపుల్లో కలవ లేకపోతాడు.

ఈ ఏడు, ఎనిమిది నెలల్లో, ప్రసవానికి సరైన తేదీలు, సాధారణంగా బహిష్టు వుండే రోజులకు ఇటో అటో అయివుంటవి. అందువల్ల ఈ సమయంలో స్త్రీ, సాధ్యమైనంతవరకూ విశ్రాంతి తీసుకుని, గర్భస్రావం రాకుండా కాపాడుకోవటం ఉత్తమం.

ఇంక ఓ వారంరోజుల్లో బయటపడుతామన్నప్పటినుండి, శిశువు తన గోళ్లను పెంచుకోవడంలో, శరీరంమీద ఆపాద మస్తకం పెరిగిన వెంట్రుకలను విడవడంలో, చర్మాన్ని బాహిక శీతోష్ణస్థితికి అనుగుణంగా గట్టి పర్చడంలో కాలం గడుపుతుంది. సరైన స్థితిలో కే శిశువు వుంటే, వాడి తల ఎముక గర్భకోశపు రంధ్రానికి సూటిగా వుంటుంది.

ఇంక శిశువు లింగ విభజన ఏవిధంగా అవుతుంది, మార్చుటకు తథ్యమా మొదలైన విషయాలు తర్వాత చర్చించబడుతాయి.

★

## వంశాలు

ప్రపంచంలో తల్లి ఎప్పుడూ తన కంటె ఉన్నతస్థితిలో సంతానాన్ని కనాలనే ఆశిస్తుంది. సృష్టికాలంనుండీ ఇది ప్రతీ శిశువు నిలుపుకుంటున్నాడా, ఆ మెట్టు ఎక్కేడా లేదా అన్నది, చర్చించే విషయం కాదు; కాని గుర్తుంచుకోవలసినది, మాతృదేవి ఆశయం.

గర్భంలోవున్న శిశువు మీద తల్లి ప్రభావం ఎంతవరకూ వుంది, అది ఏమిటి? అన్న విషయాలమీద చాలా తర్జనభర్జనలు జరిగేయి. పిడివాదాలు జరపబడ్డాయి. పూర్వీకుల అభిప్రాయాలకు అర్థం లేని విలువనిచ్చి, మూఢనమ్మకాలుకు తలొగ్గడం జరిగింది. శాస్త్ర సహాయాని తెచ్చుకుని, శరీరలక్షణాలనుబట్టి నిర్ణయాలు చేయబడ్డాయి. ఇవన్నీ నిజమా అంటే ఓవిధంగా, కనుగొనలేని సత్యానికి చెప్పే అబద్ధాల సమాధానాలవవలసివొస్తుంది.అయితే ఇవి సత్యదూరమూ అంటే కాదనీ చెప్పాలి.

అందువల్లనే సంసారం - సెక్సు అనే వ్యాసంలో ప్రత్యేకంగా ఈ విషయాన్ని గూర్చి చెప్పబడింది. తల్లి మానసిక,

భౌతిక, ఆధ్యాత్మిక స్థితులు పిల్లమీద ఎక్కువగా పనిచేస్తవి. ఇవి శిశువు భావిని నడిపించడానికి గొప్పగా ఉపకరిస్తాయి.

ఆల్‌ఫ్రెడ్ రస్సెల్, వేవిల్ అనే ప్రకృతి శాస్త్రజ్ఞులు ఈ విషయాన్ని గూర్చి క్రింది విధంగా చెప్పేరు.

'సర్వ సాధారణంగా, గర్భంలోని శిశువు మీద తల్లి ప్రభావం ఏ విధంగా వుంటుంది అన్నది, భౌతికంగా, ఆధ్యాత్మికంగా ఎంత వరకూ అన్నది విభిన్న దృక్పధాల్లో చర్చించబడింది. పుట్టుమచ్చలు, ఇతర ఆనవాళ్ళు, అస్వభావిక అవయవాలు, ఇవన్నీకూడా, శారీరక శాస్త్రరీత్యా, ఉదాహరణ పూర్వకంగా నిరూపించబడని సత్యాల క్రింద జమ కట్టబడడం సత్యదూరం. ఇవి అసాధ్యాలు కావు. తల్లి తన విభిన్న దృక్పధాలను శిశువుకు వంశ లక్షణంగా ఇవ్వడం సాధ్యం. సాధ్యం కాదనడం తప్పు.

'గర్భంతో ఉన్న స్త్రీ మానసిక లక్షణాలను పరిశీలిస్తే ఓ ప్రత్యేక తరహాగా కన్పిస్తాయి. మామూలుగా వున్నప్పటికన్న, విచిత్రపు మార్పులు గోచరిస్తాయి. ఈ మార్పుల్ని సంపుటీకరణం చెయ్యడంలో, విభిన్నంగా చేసే ప్రయత్నాలు, దాని వల్ల గుణగణాల నిర్దేశం కూడా చూస్తే, అన్నీకూడా, శిశువు మీద ప్రభావంగా పని చేస్తాయా అన్న అపనమ్మకం, చెయ్యవు అన్న నిర్ధారణ, కల్గిస్తాయి. ప్రత్యేకంగా ఇది, తల్లులందరూ సహకరిస్తేనే కాని నిజం తేలదు.

'ఇద్దరు తల్లులను ప్రశ్నిస్తే ఒకామె తన పిల్లవానిలో, వాడు గర్భంలో వున్నపుడు తన మానసిక స్థితి ఎల్లా వుందో అల్లాగే, విజ్ఞానం కల్గి వున్నాడని, రెండో ఆమె తన కొడుకు మంచి గాయకుడు కావాలని, ఆ సమయంలో తను కలలుకనేదని, అవే ఇప్పుడు రూపొందుతున్నాయని చెప్పింది. తర్వాత కాలంలో, ఆనాటి తలంపు సమసిపోయినా, మానసికంగా ఆ భావన శిశువులో ఉద్దేశించబడివుంది.'

ఇది సృష్టి సత్యం అని ఒప్పుకోవాలి. అయినా శాస్త్ర పరిశోధనలు పూర్ణాకృతి పొందలేదు కనుక, నిర్ధారణ చెయ్యలేము.

మానసిక ఆందోళనలు, మన జీవాల్ని, దృక్పధాల్ని కాక భౌతికంగా శరీరాన్ని కూడా మార్పుచేస్తాయి, అన్న విషయం అనేక విధాలుగా నిరూపించవచ్చు. ప్రత్యేకంగా భూపతనం అయిన తర్వాత కూడా తల్లి ప్రభావం శిశువుమీద వుంటుందన్నది శాస్త్రసారం. శిశువు తల్లితో పూర్తిగా విడిపోయినా, ఆమె చైతన్యం శిశువుమీద పనిచెయ్యకుండా వుండదు. ఓ పిల్ల తల్లి, శిశుపోషణ సమయంలో, ఓ విధమైన భయానికి గురై కాని, ఆకస్మిక ఆందోళనవల్ల కాని, మానసికంగా భయభ్రాంతురాలైతే, దీన్నే తన భావి శిశువులో ప్రతిబింబించడం జరుగుతుంది. దానివల్ల ఆ శిశువు ఏ అజీర్ణ రోగంతోనో, లేక మూర్ఛవల్లో బాధపడడం కన్పిస్తుంది. ఈ తల్లి మానసిక సంచలనం, ఆమె ఇచ్చే పాలద్వారా సంతతికి ప్రసాదించబడుతూండి వుండవొచ్చు. ఈ పాల యొక్క ఏర్పాటు, (సాంద్రత, వివిధ పాళ్ళూకూడా) మానసిక ఆందోళనవల్ల మారి, ఆ మార్పులోనే శిశువుకు వెళ్ళడం వల్ల, శిశువులో ప్రతిబింబించడం జరుగుతోంది.

అల్లాగే గర్భంలో వున్నప్పుడు, ఆహారాది విషయంలోకూడా, పూర్ణంగా తల్లి, కండరాలు, రక్తం వగైరా పాలల్లోనే పొందటంవల్ల, ఈ మానసిక స్థితులలో మార్పుచెందిన ఆహారమే ఇవ్వబడడం, దానివల్ల అవలక్షణాలు కల్గడం, సహజం.

అందువల్ల మొట్టమొదటగా, ఈ సంక్షోభంవల్ల తల్లిపాలల్లో మార్పురావడం, తర్వాత శిశువు పెరుగుదలలో, భౌతికంగా అవలక్షణాలు ఏర్పడడం, ఆ పైన ఈ భౌతికపు అవలక్షణాలు, నరాలఏర్పాటు, పెరుగుదలల్లో మార్పు తేవడం, చివరకు ఈ నరాల నిస్సత్తువలో పెడదార్లుతొక్కటం అసలు శిశువు మానసిక స్తోమతే మారడం జరుగుతోందని చెప్పాలి.

ఉదాహరణగా చెప్పాలంటే మతం ఎడ పిచ్చినమ్మకాలు పెట్టుకోవడంవల్ల, దీంతో రతికార్యం అన్నది ఏవగింపు, నైతికపతనం అన్నతలంపుల్లో ఉండడం, ఇటువంటివారి సంతానంలో సృష్టి అంగాలలోపం, విముఖత కల్గడం జరుగుతుంది. అల్లాగే ఆకస్మిక భయం, దీనివల్ల మానసికంగా చెల్లాచెదరవటం, మానసిక నిస్సత్తువకు గురవటం జరుగుతుంది.

డాక్టరు ఫెరే కూడా, తల్లి మానసిక ఆవేదనల వలన, యోనిమీద సంచలనం కల్గించడంవల్ల, అది శిశువుమీద అనేక విధాల ఒత్తిడి కల్గించడం, దాంతో శిశువుకి ఆ గర్భ కాలంలో అనవసరంగా మానసిక సంచలనాలు కల్గడం తద్భవం అన్నాడు.

డాక్టర్ జాన్ థామస్‌కూడా తన పరిశీలనల్లో ఆఖరుకు ఘాటు వాసనలుగల సెంట్లవల్ల కూడా శిశువు మారడానికి అవకాశం వుంది అని, కోళ్లు, కుందేళ్ళ మీద చేసిన పరిశోధనల ఫలితంతో నిరూపించేడు.

అందువల్ల తల్లిలోని మార్పులు, శిశువు మానసిక, ఆధ్యాత్మిక, భౌతిక స్థితుల్ని తారుమారు చేసేందుకు ఆస్కారం వుందని ఒప్పుకోవాల్సి వస్తోంది.

ఈ మార్పులకు, అంతర్గత గ్రంథులు ఒక ముఖ్య కారణం. ఈనాటి శాస్త్ర పరిశోధనల ఫలితంగా, ఈ హార్మోనులు, అనేక రకాలవి, బజారుల్లో అమ్మడం జరుగుతోంది. ఈ వివిధ గ్రంథులు విభిన్నంగా ఆ ఆ ద్రవాల్ని విడుదల చెయ్యడం, మార్పుల్తో సంభవించడం, వాటినే శిశువు ఆహారంగా తీసుకోవడం వల్ల, వంశ పారంపర్యా కొన్ని లక్షణాలకు పునాది అవుతోంది అనికూడా చెప్పాలి.

అయితే ఒక్క ప్రశ్నరావచ్చు. ఒక తల్లికి పుట్టినబిడ్డల్లో, అనేక విభిన్న ప్రవృత్తులు కన్పిస్తాయి ఎందుచేత? ఆ నాటి మానసిక భావాల్ని సృష్టికార్యం, గర్భధారణకు కారణమైన కాలం, పరిసరాల మార్పులు పనిచెయ్యడంవల్ల ఆ బేధం కన్పిస్తోంది.

ఈ సమయంలోనే తల్లికి సరైన పోషణ, పుష్టికరమైన ఆహారం లేకపోవడంవల్ల, శిశువులు బలహీనులుగా, అర్భకంగా, ఎముకల జబ్బుతో బాధపడడం ప్రత్యేకంగా కన్పిస్తుంది.

ఏఏ రకాల ఆహారం తల్లికి కావలసి ఉంటుంది అన్నవిషయం ఇదివరకే చర్చించబడింది. దీనికితోడుగా గర్భంలో పిండం ఎదుగుటకు ఉపయుక్తమైన పదార్థాలు ఎక్కువగా పుచ్చుకోవడం మంచిది. విటమిన్లు ఎక్కువగావున్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. ప్రత్యేకంగా

వెన్న, నారింజకాయలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. వీటివల్ల ప్రత్యేకంగా తల్లితో ఖర్చవుతున్న పదార్థాలను పూడ్చడమే కాకుండా, ధాతుశక్తికూడా పెరుగుతుంది. ఈ సమయంలో కాలబద్ధంగా ఆహారం తీసుకోవడంవల్ల, శిశువు మానసిక, శారీరక ఆరోగ్యాలు చెడకుండా కాపాడే అవకాశం వుంటుంది.

★

## వయస్సు

ప్రపంచంలో, సమిష్టి అభిప్రాయం లేకుండా, విభిన్న దృక్పథాల్తో, తేలనిది ఏ వయస్సులో స్త్రీకి వివాహం చెయ్యాలి, ఏ వయస్సులో ఆమె మాతృస్థానం వహించడానికి తయారై వుంటుంది-అన్నది. ఈనాటికి, మతాలు, పాతపుక్కిటి పురాణాలు వగైరాల్ని, ఇంకా మూఢంగా నమ్మి, తూచా తప్పకుండా నడిచే వాళ్ళున్నారు. అవన్నీకూడా ఒట్టి ఊకదంపు అనుకుని, అభ్యుదయ మార్గాలంటూ కొత్త పుంతలు తొక్కి చైతన్యం కల్గచేసిన వాళ్ళూ ఉన్నారు.

ఒక్క విషయం ఒప్పుకోక తప్పదు. ఏ విషయంలోనైనా, ఈనాటి వాళ్ళు, ముందు తరంమీద, ఎన్నో విధాలుగా చైతన్యం చూపించి నవ్య శకారంభాలు చేసేరంటే అతిశయోక్తి కాదు. పూర్వం 'అష్టాభవర్షేత్ కన్యా' అనే బాల్య వివాహాలు ఈనాడు లేవని చెప్పడంలో అసత్యంలేదు. ఈ విషయాల్లోని ఎగుడు దిగుడులు ఈ సందర్భంలో అనవసరం కనుక ఒదిలి వేద్దాం.

ఏ వయస్సులో స్త్రీ మాతృస్థానం వహించడం వుత్తమం అంటే, దీనికి రెండురకాల వ్యాఖ్యానాలు ఉన్నాయి.

ఒక వర్గంవాళ్ళు, స్త్రీ పదిహేడు సంవత్సరాలకి, అన్ని విధాలా ఎదిగి, సృష్టి నివ్వడానికి తయారుగా వుంటుంది; అటువంటి యవ్వనంలో ఇచ్చిన పిల్లలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండడానికి ఎక్కువ ఆస్కారం వుంది అంటారు. పైగా శరీరం సడలకపోవడంవల్ల పురుడుకూడా సులభసాధ్యంగా ఉంటుందనే కారణం చెపుతారు.

ఇక రెండోవర్గంవారు, పద్ధెనిమిది దాటి ఇరవై అయిదు లోపల మంచి కాలం అంటారు. వీరి వాదంలో ప్రత్యేకంగా, యవ్వనపు కాలం సమిష్టిగా ఆనందించిన తర్వాతనే, సృష్టికి ఉపక్రమించడంవల్ల, భార్యాభర్తల్లో శరీరపు ఆంక్షలు ఉండకుండా, పూర్ణానురాగంతో ఇరువురూ కోరుకోవడంవల్ల మంచి సంతతి కల్గడానికి అవకాశాలు ఉంటవంటారు.

మొదటివర్గంవారి సమీక్షలు చూస్తే పిల్లలు కనడానికే పెళ్ళిళ్ళన్న అర్థం కన్పిస్తుంది. కాలంతోపాటు, వంశారోగ్యం కూడా దిగతీతల్తో వుండడంవల్ల, ఈ వయస్సులోనే పిల్లల్ని కనడంతో, తల్లులు ఇంకా దిగజారి పోతారు. పైగా వీళ్లు కనే సంతానం ఓ విధమైన చంటిపిల్లల మనస్తత్వంలో ఉండటంకద్దు.

ఈనాడు చూస్తే, ఈవయస్సు అమల్లో వుండకుండా వుండడంవల్ల, సంఘమే త్రోసేసిందనుకోవాలి. అందువల్ల రెండో వర్గపు నమ్మకాన్నే మంచిదని ఒప్పుకోవాలి. పైగా స్త్రీలో యవ్వనదశలో అనుభవించే ప్రణయం, ఈ చిన్నవయస్సుల్లో వచ్చే కొన్నిపలవల్ల దెబ్బతిం

టోంది. అందువల్ల వివాహమైన తర్వాత కనీసం మూడునాల్గు సంవత్సరాలవరకూ కాన్పురాకుండా ఉండడంవల్ల, అటు భార్య, ఇటు భర్తాకూడా, యవ్వనంలోని సౌఖ్యాల్ని పరిపూర్ణంగా అనుభవించ గలుగుతారు. ముఖ్యంగా, నలభైల లోపు స్త్రీలల్లో, ఈ కోర్కె ఉధృతం తగ్గడం, ఇంక మతంవైపు మళ్ళడం సహజం; ఎందువల్లనంటే అతి చిన్నవయస్సులోనే మాతృస్థానంలోకి త్రోయబడి, జీవితం వ్రక్కలై పోతుంది కనుక.

ఇంక భార్య, భర్తల వయస్సుల్లో ఎంత తేడా వుండడం మంచిది అన్న విషయానికివస్తే, వయస్సు అన్నవిషయం వదిలినా ఇరువురిలోనూ మానసిక వికాసం ఏర్పడే వయస్సును ప్రధానంగా తీసుకోవలసి వస్తుంది. అయినా ఈ తేడా మరీ ఎక్కువ, మరీ తక్కువ కాకుండా వుండడం మంచిది.

భర్త వయస్సు భార్య వయిస్సుకన్న మరీ ఎక్కువగా వుండడం వల్ల సంఘంలో వైధవ్యం ఎక్కువ అవుతోంది. ఇది సులభంగా తోసెయ్యవలసిన సమస్య కూడా కాదు. వాళ్ళే, పిన్న వయస్సుల్లో తల్లులై ఏకాకు లవడం జరుగుతోంది. మన సమాజంలో స్త్రీ, సమానహక్కులు లేక పోవడం వల్ల మరింతగా క్రుంగిపోవలసి వస్తోంది. ఇలాటి బాధలు సమాజానికే ఒక గొప్ప సమస్యగా పరిణమిస్తవి.

కొంతమంది స్త్రీలలో, యవ్వనం ఏ పదిహేడో సంవత్సరంలో మొదలైనా; స్వసృష్టి కోర్కె తలంపు లేకుండా, భౌతికంగా శరీరంలో అనేక మార్పులు కల్గుతూ ఎదుగుతూనే వుండడం కన్పిస్తుంది. కొన్నిట్లలో ముప్పైయ్యో ఏడు వచ్చే వరకూ ఈ పెరుగుదల కన్పించడం కన్పిస్తుంది. పదిహేడు సంవత్సరాల యువతిని చూస్తే, ఆమెఇంకా చిన్న పిల్లే అనాల్సి వస్తుంది. ఈ వయస్సుకు పూర్వమే ఆమెను గృహస్థాశ్రమంలోకి తొయ్యడం, జీవితం మొగ్గదశలో వుండగానే తెంపివెయ్యడం అనాలి.

అయితే ఆ పెరుగుదల ధృకృధాన్ని తీసుకుంటే, ఏ పన్నెండో ఏట రజస్వల అయినా, అప్పటి నుండి, అంతర్ముఖంగా ఆమె పెంపు జరుగుతూనే వుంటోంది. ఈ పెరుగుదలకు పూర్ణత్వం 20-25 వయస్సుకు కాని రాదు. అప్పటికి, సహజంగా నవోఢలా తయారవుతుంది. అందువల్ల, సమాజం 20 సంవత్సరాలు దాటిన తర్వాతనే గృహస్థాశ్రమానికి స్త్రీని పంపడం ఉచితం. దీనివల్ల సంతతికూడా ఉజ్వలంగా ఉండేందుకు అవకాశాలుంటవి. పైగా ఇటు పూర్ణంగా యుక్తమైన వారి యవ్వనంకూడా, త్వరలో క్షీణించక పోవటం జరుగుతుంది.

ఈ అసంపూర్ణ యువతుల్లో, పెరుగుదల క్రూరంగా ఆపు చెయ్యబడడంవల్ల, ఇంక కోర్కెలే చచ్చిపోయి, మరయంత్రాల్లా తయారవడం, ఓ విధమైన నిర్జీవతల్లో, భర్తతో, ఎడమొఖం, పెడమొఖంగా సంసారం జరగడం కన్పిస్తుంది.

పెద్ద మనిషి అవగానే, సంసారానికి తయారు అన్న భావన ఈనాటికీ నమ్మడం మన ప్రారబ్ధం అనాలి. ఆ కాలంలో యువతి, పూర్ణంగా రతి కార్యంలో ఉత్సాహం, కోర్కెకూడా చూపలేదు. సమాజపు బలవంతంలో ఏదో మొక్కు

తీర్చుకోనేట్లు తయారవుతుంది. మనసా, వాచా అన్న తలంపే ఉండదు. వయస్సు ఏ ఇరవై, ఇరవై ఐదో వచ్చేసరికి, ఆమెలో ఈ కోర్కె పరిపూర్ణమై ఉత్సాహకరంగా దాంపత్యంలో పాల్గొనడం కన్పిస్తుంది. అంటే అప్పటికి ఆమె రతిలోని మధురతను ఆహ్వానించగల్గుతోంది. అప్పటికికాని ఆమె పూర్తిగా తయారవటంలేదు అనాలి.

అయితే ఒక్క ప్రశ్న రావచ్చు. అందరు యువతులూకూడా ఇరవై దాటితేకాని పెళ్ళిచేసుకోకూడదా అన్నది. పదిహేను మొదలు పదిహేడు లోపుగా, అన్నివిధాలా పూర్ణ పరిపక్వం అయిన యువతులూ లేకపోలేదు. కాని వీళ్లు చాలా తక్కువ. ఎక్కువభాగం, అసంపూర్ణంగా వుండడంవల్ల, ఏ పద్దెనిమిదో వయస్సులోనో వివాహం, 20 దాటిం తర్వాత, గృహస్థాశ్రమ స్వీకారం, 25 దాటింతర్వాతనే సంతానాన్ని పొందడం ఉత్తమం. దీనివల్ల వివాహం అయిన ఆ రెండు సంవత్సరాల్లోనూ, భార్యాభర్తలు ఒకళ్ళనొకళ్ళు అర్థంచేసుకుంటుకూ, 25 వరకూ స్వర్గసుఖం అనుభవించడానికీ, దాంతర్వాత ఇరువురూ మాతృ పితృ స్థానాల విలువ గుర్తించి త్యాగంచెయ్యడానికీ వీలవుతుంది.

ఆదర్శంగా ఉన్న దంపతుల్ని, ఎటువంటి సంతానం కావాలి అని అడిగితే, వాళ్ళెప్పుడూ, అనారోగ్యంగా, తెలివితేటలు లేని మూర్ఖులను కోరరు. వీళ్లే కావాలి అంటే పిన్నవయస్సులోనే సంతానం పడయమని చెప్పాలి. ఆరోగ్యంగా, తెలివితేటల్తో వుండేవాళ్ళు కావాలంటే సంతానం ఆలస్యంగా పొందడంమంచిది. ఈ వయస్సు 20-25 వరకూ అయితే మంచిది.

సాధారణంగా మనం వింటూ వుంటాము. 'ఫలానా అతను. పాపం...అసలు బుర్రలేదు. అతని తమ్ముడు చూడండి నిసింద్రీ లాంటివాడు' అని. ఈ అగస్త్య భ్రాతలు తయారవడానికి కారణం, తల్లి పరిపూర్ణంగా తయారు కాకపోవడమే అని ఒప్పుకోవాలి. ఈ సమయంలో పరిపూర్ణత అంటే అంతర్గతంగాకూడా వుంటుందని గుర్తుంచుకోవాలి.

ఈ విభజనకు చాలామంది ఇంకో వాదన చెపుతారు. సంసారంలో అనేకమంది పిల్లలుండడంవల్ల, తల్లి జవసత్త్వాలు క్షీణించి, మూర్ఖులు ఎక్కువగా తయారవడం కన్పిస్తుందని. అందువల్ల ఏ ఒకటి, రెండు, మూడులతో సరిపెట్టుకున్న వాళ్ళల్లో విశిష్టత కన్పిస్తుందని చెపుతారు. దీన్ని ఒప్పుకోవడం నీళ్లు మూటకట్టడం లాంటిది: తల్లే పూర్ణవతి అయి వుంటే మొట్టమొదటి సంతానమే మెరికల్లా తయారయే అవకాశాలు ఎన్నో ఉంటవి.

## ఉత్పత్తి—అందచందాలు

ప్రతీ పరిసరం తృప్తిగా వుంటే, ఈ లోపుగా ఏ ప్రమాదానికి కానీ, ఆకస్మిక భయానికి కానీ గురవకుండా వుంటే తొమ్మిది నెలల తర్వాత, శిశోత్పత్తి, సాధారణంగా జరుగుతుంది. ఈ తొమ్మిది నెలలూ క్యాలండరు ప్రకారం, నిర్ణయించపడ్డ నమ్మకాల్లో ఒకటి. నిక్కచ్చిగా చెప్పాలంటే తల్లి గర్భంలో శిశువు చంద్రమాన కాలాన్నిపట్టి పది నెలలు వుంటుంది. సర్వ సాధారణంగా

బహిష్టు కాలం ప్రతీ 28 రోజులకు వస్తుంది. ఈ పుణ్య కాలంమీద ఆధారపడి ఉత్పత్తి వుంది. పది నెలల కాలం గర్భంలో శిశువు ఎదిగి, దాంతర్వాత నే ప్రపంచంలో పడుతుంది. అందువల్ల బహిష్టు కాలాన్ని అనుసరించిన నిర్ణీత కాలాల సంపుటి మీద ఈ కాన్పులు ఆధారపడి వుంటాయి.

గర్భంలో శిశువు ఎంతకాలం వుండాలి, ఆ ఉత్పత్తి సమయాన్ని ఎల్లా, ఏవిధంగా నిర్ణయిస్తాయి అన్నవిషయం మీద శాస్త్ర పరిశోధనలు జరిగేయి. నిర్ణీతంగా చెప్పలేక పోయినా 'ఓవరీ' ఈ కాలంలో ఓ విధమైన అంతర్గత గ్రంధుల్లోంచి, రసాయనిక పదార్థాలను విడుస్తుందని, ఈ ద్రవం శరీరం అంతా వ్యాపించి, వాటి మీద ఆధిపత్యం వహించి, చెలాయిస్తుందని చెప్పేరు. అది చేసే పని శాస్త్ర నిర్ధారణగా నిరూపించకుండానే స్టార్లింగ్, మార్షల్, జార్, బియర్డ్ మొదలైన శాస్త్రకారులు ఒదిలి వేసేరు.

సాధారణంగా పురిటి సమయంలో, అనుభవమున్న మంత్రసానిదగ్గర వుండడం మంచిది. మరోవైపు ఈ తల్లులు ఏనర్సింగ్ హోమ్కైనా వెళ్ళడంకూడా ఉచితం. ఈ సమయంలో అందరూకూడా వెళ్ళవలసిన అవసరం వుండదు. అందువల్ల ఏ డాక్టరో పరీక్షించి, శిశువు సరియైన స్థితిలోవుందని, ఆమె శరీరస్థితిలో అనారోగ్యం లేదని చెపితే, వీళ్ళు ఇంటిదగ్గరనే పురుడు పోసుకోవచ్చు; ఎంచేతనంటే కాన్పు అతి సులభంగా వస్తుంది కనుక. అందువల్ల 'నీ ఇల్లే నీకు' అన్నది ముందుగా ప్రతీ తల్లి గుర్తుంచుకోవాలి - ఏ విధమైన అసాధారణతా కనిపించకుంటే.

ఆ రోజుల్లో, అంతవరకూ గడిపిన తీయనికలలుపోయి ఆస్థానే బాధ ఎక్కువగా వుంటుంది. శాంతి, విశ్రాంతి, నిశ్శబ్ద వాతావరణంపోయి. గర్భంలో క్షణక్షణం కల్గే కదలికవల్ల కల్గేనొప్పి, నరాల్నిపిండేబాధ ఎక్కువగా వుంటుంది.

ఈ కాలంలో ప్రతీ పూటా మంచం మీద విశ్రాంతి తీసుకోవడం చూచి, పెద్దలు, కాస్సేపు ఇటూ అటూ తిరగకూడదా' అనో, 'నరాలు బిగపట్టేస్తాయి అల్లా కూర్చుంటే' అనో చెప్పడం చూస్తాం. ఓ విధంగాచూస్తే ఇది మంచిదే; అయినా కొంత మందిలో ఆ బాధలో కాస్త ఏ క్షణమైనా కోడి కునుకు పడుతుందనుకునే వాళ్ళూ లేక పోలేదు.

ఈ సమయాన్ని గడిపిన విధానాలను గురించి నాల్గయిదు కాన్పులు వచ్చిన వాళ్ళు 'నేను పురుడు రేపు వస్తుందనే వరకూ కూడా ఇంట్లో తిరుగుతూనే వున్నాననే' డంబాచారాలు వినపడుతూనే వుంటాయి. అయితే ఇవన్నీకూడా శరీరపు వృత్తుల మీద ఆధారపడివున్నా, కొంచెం అసాధ్యంగానే కన్పడుతాయి. పైగా అన్నిటికంటె ఉత్తమం, ఆ ఆఖరు నెలలో ఎంతవరకూ శరీరం విశ్రాంతి పొందగలదో అంతవరకు ఇవ్వడం. పైగా ఆ సమయంలో మానసికంగా ఎక్కువ ఆలోచనలు, భావనలు కలుగుతాయి. వాటికి పెద్దపాలు దోహదం చెయ్యడమే ఓవిధమైనవ్యాయామం అవుతుంది. ఇంక ఈతిరిగితేను, సూర్యోదయం కాక పూర్వమే లేవడంతోనూ, ఆరోగ్యం హెచ్చవుతుంది అనుకోవడం, ఒట్టి పుక్కిటి పురాణం. పైగా కాన్పువచ్చిన తర్వాత ఆమె

బహిష్ఠు కాలం ప్రతీ 28 రోజులకు వస్తుంది. ఈ పుణ్య కాలంమీద ఆధారపడి ఉత్పత్తి వుంది. పది నెలల కాలం గర్భంలో శిశువు ఎదిగి, దాంతర్వాత నే ప్రపంచంలో పడుతుంది. అందువల్ల బహిష్ఠు కాలాన్ని అనుసరించిన నిర్ణీత కాలాల సంపుటి మీద ఈ కాన్పులు ఆధారపడి వుంటాయి.

గర్భంలో శిశువు ఎంతకాలం వుండాలి, ఆ ఉత్పత్తి సమయాన్ని ఎల్లా, ఏవిధంగా నిర్ణయిస్తాయి అన్న విషయం మీద శాస్త్ర పరిశోధనలు జరిగేయి. నిర్ణీతంగా చెప్పలేక పోయినా 'ఓవరీ' ఈ కాలంలో ఓ విధమైన అంతర్గత గ్రంధుల్లోంచి, రసాయనిక పదార్థాలను విడుస్తుందని, ఈ ద్రవం శరీరం అంతా వ్యాపించి, వాటి మీద ఆధిపత్యం వహించి, చెలాయిస్తుందని చెప్పేరు. అది చేసే పని శాస్త్ర నిర్ధారణగా నిరూపించకుండానే స్టార్లింగ్, మార్షల్, జార్రీ, బియర్డ్ మొదలైన శాస్త్రకారులు ఒదిలి వేసేరు.

సాధారణంగా పురిటి సమయంలో, అనుభవమున్న మంత్రసానిదగ్గర వుండడం మంచిది. మరోవైపు ఈ తల్లులు ఏనర్సింగ్ హోమ్కైనా వెళ్ళడంకూడా ఉచితం. ఈ సమయంలో అందరూకూడా వెళ్ళవలసిన అవసరం వుండదు. అందువల్ల ఏ డాక్టరో పరీక్షించి, శిశువు సరియైన స్థితిలోవుందని, ఆమె శరీరస్థితిలో అనారోగ్యం లేదని చెపితే, వీళ్ళు ఇంటిదగ్గరనే పురుడు పోసుకోవచ్చు; ఎంచేతనంటే కాన్పు అతి సులభంగా వస్తుంది కనుక. అందువల్ల 'నీ ఇల్లే నీకు' అన్నది ముందుగా ప్రతీ తల్లి గుర్తుంచుకోవాలి – ఏ విధమైన అసాధారణతా కనిపించకుంటే.

ఆ రోజుల్లో, అంతవరకూ గడిపిన తీయనికలలుపోయి ఆస్థానే బాధ ఎక్కువగా వుంటుంది. శాంతి, విశ్రాంతి, నిశ్శబ్ద వాతావరణంపోయి. గర్భంలో క్షణక్షణం కల్గే కదలికవల్ల కల్గేనొప్పి, నరాల్నిపిండేబాధ ఎక్కువగా వుంటుంది.

ఈ కాలంలో ప్రతీ పూటా మంచం మీద విశ్రాంతి తీసుకోవడం చూచి, పెద్దలు, 'కాస్సేపు ఇటూ అటూ తిరగకూడదా' అనో, 'నరాలు బిగపట్టేస్తాయి అల్లా కూర్చుంటే' అనో చెప్పడం చూస్తాం. ఓ విధంగాచూస్తే ఇది మంచిదే; అయినా కొంత మందిలో ఆ బాధలో కాస్త ఏ క్షణమైనా కోడి కునుకు పడుతుందనుకునే వాళ్ళూ లేక పోలేదు.

ఈ సమయాన్ని గడిపిన విధానాలను గురించి నాల్గయిదు కాన్పులు వచ్చిన వాళ్ళు 'నేను పురుడు రేపు వస్తుందనే వరకూ కూడా ఇంట్లో తిరుగుతూనే వున్నాననే' డంబాచారాలు వినపడుతూనే వుంటాయి. అయితే ఇవన్నీ కూడా శరీరపు వృత్తుల మీద ఆధారపడివున్నా, కొంచెం అసాధ్యంగానే కన్పడుతాయి. పైగా అన్నిటికంటె ఉత్తమం, ఆ ఆఖరు నెలలో ఎంతవరకూ శరీరం విశ్రాంతి పొందగలదో అంతవరకు ఇవ్వడం. పైగా ఆ సమయంలో మానసికంగా ఎక్కువ ఆలోచనలు, భావనలు కలుగుతాయి. వాటికి పెద్దపాలు దోహదం చెయ్యడమే ఓవిధమైనవ్యాయామం అవుతుంది. ఇంక ఈతిరిగితేను, సూర్యోదయం కాక పూర్వమే లేవడంతోనూ, ఆరోగ్యం హెచ్చువుతుంది అనుకోవడం, ఒట్టి పుక్కిటి పురాణం. పైగా కాన్పువచ్చిన తర్వాత ఆమె

పూర్ణంగా ఆరువారాలు పాటు కదల కుండా పడుకోవాలి అన్నది మర్చిపో కూడదు.

ఈ ఆఖరు అంశం చెపితే చాలా మంది ఆశ్చర్యపోతారు. ఏమిటీ ఈపిచ్చి పలవరింలు అని హేళనకూడా చేస్తారు. అయితే శాస్త్రరీత్యాచూస్తే ఇది సత్య దూరం కాదు. శరీర స్థితిని అనుసరించి చెప్పాలంటే, ఈ ఉత్పత్తి కాలంలో, తల్లిశరీరంలో వుండే ప్రతీ నరం, కండ రంకూడా సడలిపోయి, సాగి వుంటుంది. ఆ పురుడు రాగానే ఒక్కసారి సడలింపు జరిగి మానసిక బిగింపు జారుతుంది. సహజ స్థితినిపొందుటకు సహజంగా ఈసమయం లో పూర్ణవిశ్రాంతి కావలసి వుంటుంది.

దీనికంటె ముఖ్యంగా యోని ఈ జనన సమయంలో, విపరీతంగా సాగి జన్మో త్పత్తికి ఉపయుక్తమైనది, తిరిగి యధాత థంగా వచ్చుటకు, కాలంపడుతుంది. ఈ వచ్చుట చాలా నెమ్మదిగా, అమె కండ రాలు కుంచుకుంటూ ఉండడం, మొదటి రెండురోజుల్లోనూ చాలా ఉధృతంగా కన్పించినా, అవి శాశ్వతంగాయధాప్రకా రానికి వచ్చుటకు ఆరు వారాలుపడుతుంది. ఈ ఆరువారాల కాలంలోనూ, యోని పెద్దదిగా, బరువుగా సహజస్థితినుండి జారుతున్నట్లుగా వుంటుంది. ఇది పరిసర కండరాలు,ఎక్కువగాజారడం, సడలటం వల్లకన్పిస్తుంది.

అందువల్ల ఈ కాలంలో స్త్రీ ఏవిధ మైన చిన్న శ్రమను కండరాలకి, నరా లకి ఇవ్వడం ఉచితంకాదు. నడవడం, నుంచోడం, శ్రమ కల్గేట్లు పని చెయ్య డం ఉపయుక్తంకాదు. ఊర్ధ్వముఖంగా కాని, అధోముఖంగాకాని, మంచంమీద పడుకుని, తను మాత్రపు కదలికలవల్ల వ్యాయామం ఇస్తూ వుండడం, అవి సహజ స్థితిలోకి రావడం, వాటిని నిర్ణీత కార్యక్రమంలో పాల్గొనే టట్లుగా తయారవుటకు వీలుంది. ఈ సమయంలో ప్రత్యేకంగా కడుపును, ఎత్తుతూ, దిం చుతూ వుండే వ్యాయామం చెయ్యడం ఉత్తమం-శ్వాస బిగట్టకుండా. ఇది ఆ ఆరువారాల్లోనూ చెయ్యడంవల్ల, ఆ లేచి తిరిగే రోజుకు ఏ విధమైన విపరీతాల్లోకీ దిగకుండా వుండడానికి ఉపకరణ అవు తుంది. పైగా ఈ వ్యాయామాన్ని ఆ రోజుల్లో చెయ్యడంవల్ల, ఒక బా హ్యంగా కాక, అంతర్గతంగాకూడా ఉపయుక్తమవుతూ, తర్వాత కాలంలో నడుం అందం చెడిపోకుండా సన్నగా ఉంటుంది. అందువల్ల ఈ కడుపు భాగపు భాగపు వ్యాయామం, ఎక్కువ ఉపయు క్తంగా, ముఖ్యమైనదిగా వుందని చెప్పాలి.

గర్భంలో శిశువు ఉండినప్పుడు, ఈ ఊర్ధ్వముఖ కండరాల గోడలకు, యోని బరువు అని వుండడం, అదే శిశోత్పత్తి అయిన తర్వాత, ఆ గోడలే అతి బలహీ నంగా వుండి, స్వస్థానాలు తప్పేట్లుగా వుండడంవల్ల, యోని నిస్సహాయ స్థితిలో నే వుండి పోతుంది. అది సహజ స్థితికి స్వతహాగా రావలసి వుంటుంది. అందు వల్ల ఈ ఆరువారాల నిర్ణీత విశ్రాంతి అవ సరం అవుతుంది. అయితే ఈనాడు ఏ పన్నెండో రోజునో లేచి, బాలింతరాలు తిరగడం, నడవడం కన్పిస్తుంది. అప్ప టిలో వీళ్ళకు అన్నీ సహజంగానే వున్నట్లుగావున్నా, ఈ అకాల శ్రమ, పది పదిహేను సంవత్సరాలు దాటిం

తర్వాత, యోని నైసర్గిక స్థితి తప్పి వుండడమో, గర్భధారణకు పనికిరాకుండా అవడమో, చివరకు సంసారం గడపడం కూడా కష్టం అవడమో జరుగుతోంది.

అసలే సహజంగా ఈనాటి, సాధారణ ఆరోగ్యమైనా లేని యువతుల్ని, ఈ పదోరోజు దాటింతర్వాతనే, నడిచేట్లు చెయ్యడం తప్పిదమే అవగలదు. దీనివల్ల కాలం జరిగినకొలదీ పైనచెప్పిన అస్వాభావికాలు కన్పించడం జరుగుతోంది. పైగా ఇక వచ్చేపురుళ్ళు అస్వాభివికంగా జరగడంతో అంతం అవుతున్నాయి.

అందువల్ల, తల్లి ఆరోగ్యరీత్యా, భావిలో ఒచ్చే సంతానం కోసమైనా, ఈ ఆరువారాల పూర్ణవిశ్రాంతి ముఖ్యం అన్నది, మళ్ళీ నొక్కిచెప్పాల్సి వస్తోంది. ఇది ఒక్క ఆరోగ్య రీత్యాకాదు. శరీరపు అందమైన వంపులకోసమైన అవసరమే అవుతుంది.

చాలామందిలో అనవసరంగా ఈ పొత్తికడుపు పెరగడం మనం గమనించే వుంటాం. ఈ పెంపువల్ల, అసలు స్త్రీలో వుండే వంపులేకాకుండా అంతా ఓ వికృతంగా తయారై, చూడ్డానికికూడా అసహ్యంగా ఉంటూ ఉంటూంది. ఇది పైచెప్పిన వ్యాయామంవల్ల చాలావరకు రాకుండా వుండడాన్కి వీలుంది.

పైగా ఇంకోసృష్టి సత్యంకూడా ఈ కాలంలో తల్లిమీద పనిచేస్తుంది. పెప్పర్, టామ్‌సేవరీ మొదలైన డాక్టర్లు, బిడ్డ తల్లిపాలనే తాగటం వల్ల దిగజారిన యోని సహజస్థితి పొందుటకు ఎక్కువగా ఉపయుక్తమవుతోంది అన్నారు. స్తనాల్ని చీకడంలోని శక్తి యోని సహజస్థితి పొందుటకు చాలా సన్నిహిత భాంధవ్యం కల్గివుంది అన్నారు. అందులోనూ ముఖ్యంగా ఆ మొదటి ఎనిమిది రోజుల్లోనూ, ఇది మరీ ఎక్కువగా వుంటుంది, అని పరిశోధనలవల్ల నిరూపించేరు. అందువల్ల తమ పాలనే ఇచ్చేవాళ్ళల్లో యోని త్వరగా యథాస్థితికి వొస్తుంది. మిగతావాళ్లకు కొంత వ్యవధి అవసరమౌతుంది.

ఎక్కువ కాలం బిడ్డకు పాలివ్వడం వల్ల, తల్లి అందచందాలు సడలడంకూడా తథ్యం. అయితే కొన్ని నెలల వరకూ స్తన్యం ఇచ్చి, తర్వాత మానెయ్యడం మంచిది. దీనివల్ల తల్లి, పిల్లాకూడా లాభం పొందిన వాళ్ళవుతారు.

ఈ ఇచ్చినంత కాలం, శిశు ముఖం, స్తనాగ్రానికి లంబ కోణంలో వుంచి ఇవ్వడంవల్ల, వాటి సహజ స్థితి కోల్పోకుండా వుండుటకు అవకాశం వుంది. అదే కాకుండా పక్కగా పడుకోబెట్టి, ఓ విధమైన సాగుదలలో ఇవ్వడంవల్ల, అవి అనవసరంగా సాగి, ఆఖరుకు వేళ్ళాడే స్థితికి రావడంలో అంతమవుతోంది. ఆ కాలంలో స్తనాలను, ఏ నూనెతో అయినా మర్దన చెయ్యడం ముఖ్యం. దీనివల్ల వాటి సహజ సౌందర్యం బిగింపు కోల్పోకుండా, నిల్చి ఉండుటకు వీలవుతుంది.

ఈ రోజుల్లో ప్రతి స్త్రీ, మాతృత్వం పొందిన తర్వాత, మాతృత్వంతోటే, తమ సర్వస్వం అంతమయిపోయిందన్న భావనకు గురై ఉండడం, దీంతోస్వసౌందర్య పోషణ మర్చిపోవటం కన్పిస్తుంది. అందువల్ల, వాళ్ల మనసుల్లో పూర్వపు సౌందర్యం, ఈనాటి కురూపత్వాల మధ్య సమరం జరుగు

తూనే వుంటుంది. అందువల్ల, 'నన్ను కన్న తర్వాత నా తల్లిలోని కురూపత్వమే, నాకూ వస్తుంది, తప్పదు, అన్న వంశ పారంపర్య గరళం పుచ్చుకోవడం, ఈనాటి దౌర్భాగ్యం అనాలి. ఈ అంధాన్ని పోషించడం స్వార్థం అవదు. వంశ పారంపర్యా రావలసిన లక్షణం అయి వుండాలి. కొన్నిటితో 'తన పని సరి' అనుకొనే వెర్రితనం మానుకోవాలి.

ఈ సౌందర్యం సృష్టి నిగూఢం. దాన్ని పొందడంలో ఔచిత్యం వుంది. అది మర్చి పోకూడదు.

★

## హక్కు—భుక్తాలు

ప్రాథమికంగా శిశువుకు కావలసిన హక్కులు ఏమిటి అని ఆలోచిస్తే—

1. సృష్టి ప్రకారం సంతానం కావాలి అన్న కోర్కె మాతాపితల్లో పాతుకుని వుండడం

2. గర్భంలో వున్నపుడు, పుట్టిన తర్వాత సమానంగా ప్రేమించబడడం

3. వాళ్ళకు ఈ వంశ పారంపర్యా వచ్చే అవలక్షణాలు కాని, క్రూరమైన వ్యాధులు కానీ ప్రసాదించకుండా వుండటం.

4. ప్రకృతి సిద్ధమైన ఆహారమివ్వడం. అది లేకపోతే దానికి సమపాలుగా తూగే ఆహారం ఇవ్వడం.

5. ప్రకృతి మధ్య, మంచిగాలి వెలుతురూ, ఎండ, ఉండే పరిసరాల్లో కాళ్ళూ చేతులూ కదల్చడం మొదలు పెట్టినప్పటినుండి ఆడుకోవడం.

6. వయస్సువచ్చిన కొద్దీ, వాడి ఇష్టా ఇష్టాలమీద ఆడుకోనిస్తూ వుండడం జరగాలికాని, తల్లి దండ్రుల ఆజ్ఞ లివ్వడం మానాలి.


7. ఆ మిడిమిడి జ్ఞానంలో నుండే నిర్ణీత బద్ధమైన అలవాట్లు చేస్తూవుండడం.

ఇది సర్వసాధారణంగా వాళ్ళకు తల్లి దండ్రులు ఇవ్వవలసిన కోర్కెల తీర్పు లయివున్నాయి. పురుటిసమయంలో ఎంత చదువుకున్న నర్సులు హాజరయివున్నా, తర్వాత, పిల్లల్ని ఎలా పెంచడం, వాళ్ళ హక్కులు ఏమిటి, అన్నవి తల్లులుకు తెలియనివిషయంగానే వుండిపోయినవి. సహజంగా వాడికి అన్నీఇవ్వాలన్న తలంపు వున్నా, ఏమిఇవ్వాలో తెలియక వుండిపోవడం తథ్యం అవుతోంది. ఈ నాడు ఈ విషయం మీద అనేకులు గ్రంథాలు వ్రాశారు. ఇవన్నీకూడా చాలామట్టుకు ఒకేవిషయంమీద వ్రాసినా, కొన్నివిషయాలు అసలు వదిలి వేయబడ్డాయి.

మొట్ట మొదటగా శిశోదయం అయిన తర్వాత చెయ్యవలసిన దేమిటి? ఈ పుస్తకాల్లోచాలావరకూ, ఓ విధమైన వ్యాపార దృష్టిలో, రేపు ఏ మార్కు పాలు ఉపయోగించితే మంచిది అన్న చర్చమాత్రం కన్పిస్తుంది. దీనివల్లతల్లులు, గ్లాపోకో, మెలిన్స్, కౌ అండ్ గేట్ గొల్లభామ మార్కు - వీట్ల మధ్యనలిగి పోయి నిర్ణీతం లేని నెల నెల మార్పుల్లో అంతమౌతుంది.

శిశువుకు కావలసిన ఉదాత్తమైన త్యాగం ఏమిటిఅంటే, తల్లితండ్రులిరువురు కూడా, మనసా వాచా, సాకాలి. దీనివల్ల గర్భంలో వున్నపుడే, ఓవిధమైన ఆనంద వాతావరణంలో, తృప్తిలో పెంపుదల పొందుతూ వుండడం వల్ల, సృష్టిసత్యంగానే పోషణ సమృద్ధిగా కల్గివుండడం జరుగుతోంది. (ఇంకా వుంది)

# సందేహాలకు... సమాధానాలు




**1.** శిశువు జన్మించేప్పుడు ముందుగా శిరస్సు బైటపడుతుంది. ఎందుకని? యీ తలక్రిందులుగా కాకుండా మామూలుగానే బైట పడరాదా?

మానవుడు ఎంత తెలివిగలవాడైనా కొన్ని నియమాల్ని ప్రకృతే శాశించి అమలు జరుపుతోంది. ఉదాహరణకు మనం గాలి పీల్చటం. ఇది దానంతటది జరిగేది. ఏ క్షణాన ఇది మానవుడి కంట్రోల్‌లోకి వొస్తుందో, అప్పుడే ప్రమాదం; క్షణక్షణమూ కావాలని గాలి పీల్చటం జరుగుతే, ఏ క్షణాన మరిచి పోయినా, ప్రాణం పోతుంది కదా!

ఇలాటిదే శిశుజన్మకూడాను. శరీరంలోని భాగాలన్నిటిలోకీ తల పెద్దదే కాకుండా, గట్టిది కూడాను. చేతిలో ఎత్తలేని బరువును సైతం తలమీద మోయగలం. అందులోనూ ముఖ్య భాగమైన మెదడు యీ తలలోనే ఉండటంవల్ల గట్టి ఎముక భాగమున్న రక్షణ దానికి వుంది. ముందుగా యీ భాగం బైటపడితే, మిగతా శరీర మంతా తేలిగ్గా బైటపడగలదు.

సృష్టిలో మరో విచిత్ర మేమంటే సూది మొనలాటి రంధ్రంవున్న గర్భకోశ ముఖద్వారం గుండా శిశువు బైటికి రావటం. కండరాలకు సాగే గుణం ఉన్నప్పటికీ, అవి విపరీతంగా సాగటంలో బాధ వుంటుంది. అదీగాక పది నెలలపాటు గర్భకోశంలోనే రక్షించబడే సమయంలో, శిశువు భూమ్యాకర్షణ శక్తికి కిందికి జారకుండా వుండేందుకే గర్భకోశ ముఖద్వారం సన్నదిగా వుంటోంది. ఇక కాన్పు సమయంలో గర్భకోశం ముడుచుకొని శిశువుమీద వొత్తిడి కలిగిస్తుంది. యీ వొత్తిడే కాకుండా, శిశువుకూడా తన శక్తిని ఉపయోగించి బైటపడాలి. యీ కింది మూడు బొమ్మల్లోనూ శిశు జననం ఏ విధంగా జరిగేదీ చూపబడింది:



శిశువు తలతో గర్భకోశ ముఖద్వారానికి వొత్తిడి కలిగిస్తున్నాడు. యీ జల చాలా గట్టిది కనుక, తలతోనే చొరుచుకొని రావటం సాధ్యమౌతోంది. బిడ్డ తలలో మూడు ఎముకలు పెరిగి వుండి, అవి ఒకదాని కొకటి కొ స్త దూరంలో ఉం టవి; అంటే పెరిగి పెద్దయ్యాక ఉన్నట్లుగా ఇవి కలిసి ఉండవు. కొన్ని సమ యంలో బిడ్డ చేసే వొత్తిడికి యీ ఎముకలు సహాయపడుతవి. అందుకనే చిన్న బిడ్డ తలమీది మధ్య భాగంలో గట్టి కాన్వాస్ పరిచినట్లుంటుంది. యీ ఎముకలు కలిసేం దుకు తలమీదపెట్టే ఆముదం కొంత వరకూ ఉపకరిస్తుందని భావించబడుతోంది.

యీ పై కారణాలవల్ల తలే ముందుగా బైటికి వొస్తోంది. తల కాకుండా శరీరంలోని వేరే భాగమైనా ముందుగా బైటికి వొచ్చినట్లయితే, ఆ కొన్ని జర గదు. తల్లి ప్రాణానికే మోసం. అలాటి సమయంలో డాక్టర్ శిశువును లోపలికి తోసేసి, జాగర్తగా తలను కిందికి వొచ్చేట్లు తిప్పుకొని, తలే ముందుగా వొచ్చేట్లు శంటాలు పడతాడు.

## 2. సృష్టి విస్తరణ శక్తి స్త్రీ పురుషులలో ఎవరికి ఎక్కువగా వుంది? కారణం ఏమిటి?

ప్రతి 28 రోజులకూ స్త్రీ ఒకే ఒక గుడ్డును విడుదల చేస్తూంటుంది. కాని పురుషుడు ప్రతి స్కలనంలోనూ కొన్ని లక్షల వీర్యకణాలను విడుదల చేస్తాడు. ఒక స్త్రీ సంవత్సరంలో ఒకే బిడ్డను ఇవ్వగలదు. కాని పురుషుడు అనేకమంది స్త్రీలకు అదేకాలంలో గర్భధారణ చేయగలడు. సృష్టి విస్తరణను అధికభాగం పురుషపరంగానే ప్రకృతి శాశించిందేమో ననిపిస్తుంది.

సాధారణంగా మొగవాడు 13-16 సం. ల మధ్య యువ్వనుడవుతాడు. యీ సమయంలోనే అతని బీజాలలో వీర్యకణాలు తయారవసాగుతవి. అంటే యీ వయ స్సులోకూడా మొగవాడు గర్భాన్ని ప్రసాదించగలడు. ఈ గర్భధారణ శక్తి పురు షునిలో చాలాకాలం వుంటుంది; 60-70 సం. ల వయస్సుల్లోకూడా పితృత్వాన్ని పొందిన వారున్నారు. కాని ఇంతపెద్ద వయసుల్లో స్త్రీ మాతృత్వాన్ని పొందలేదు. చివరకు 97 సం. ల వయస్సు పురుషుడుకూడా పితృత్వాన్ని పొందటం వైద్యచరి త్రలోవుంది. దీన్నిబట్టి సృష్టి విస్తరణశక్తి స్త్రీకన్న పురుషునికే ఎక్కువగా వుందని చెప్పగలం.

## 3. స్త్రీలో రతివిముఖత, నిశ్చలతలకు ముఖ్యకారణ మేమిటి?

ఇది ఆయా స్త్రీలపట్ల భేదిస్తూవుంటుంది. ఒకో కేసుకుఒకో కారణంవుంటుంది. అందరికీ కలిపి ఒకే కారణాన్ని చెప్పలేం.

ఐతే ముఖ్యమైన కారణమంటూ వొస్తే, వివాహానికి పూర్వమే ఆమెమీద పనిచేసే వాతావరణాన్ని చెప్పుకోవొచ్చు. చిన్నతనంలో ఆమె మనోఫలకంమీద గాఢంగా పడిన ముద్రలు, విచిత్రాభిప్రాయాలు చాలావరకు పనిచేస్తవి. పెరిగి

పెద్దయాక, యీ అభిప్రాయాలను మార్చుకో గలిగినట్లు తోచినప్పటికీ, అవి అవ్యక్తావస్థలోవుండి, తెలియకుండానే తమ పలుకుబడులను ప్రదర్శిస్తూంటవి. అందులోనూ అతి సున్నితమైన లైంగిక యంత్రాంగం చాలా తేలిగ్గా సంచలనాలకు గురవుతూ వుంటుంది. ఏదో, ఎప్పుడో, ఎక్కడో భయపడటం లాంటిది, దాన్ని గూర్చిన జ్ఞాపకమే లేనట్లుగా ఉన్నప్పటికీ, అది వేధిస్తూవుంటుంది. యీ భయం దేనికి సంబంధించివున్నప్పటికీ కామవాంఛలమీద దెబ్బతీస్తుంది.

చిన్నతనంలో పెరిగిన వాతావరణ లోపంవల్లనే నిశ్చలత అధిక మౌతుందనేది నిర్వివాదం. ఉదాహరణకు లైంగిక విషయాలు ఏవగించుకొని తీరవలసినవి, అపవిత్రమైనవి; వీటివల్లనే ప్రపంచం పాపభూయిష్ఠంగా తయారవుతోంది అనే విషయాల్ని రకరకాలుగానూ, కట్టుకథలద్వారానూ, పుక్కిటిపురాణాల పరంగానూ అందివ్వటం ఒక సాంప్రదాయమైంది. ఇందువల్ల పవిత్రను ఆరాధిస్తున్నామనీ, ఆరాధింపచేస్తున్నామనుకోవటం శుద్ధపొరపాటు. యవ్వనం ప్రవేశించినప్పటినుంచీ, ప్రకృతి శాశించిన కామవాంఛలు తీవ్రరూపాల్ని దాల్చసాగుతవి. మరోపక్క వాటిని ద్వేషింటం, తను నమ్మించిన పవిత్రతకు దెబ్బ తగులుతోందని బాధపడటం మొదలవుతుంది. సహజవాంఛ ఒకపక్కా, అసహజమైన తలుపులతాకిడి మరోపక్కా తయారై, ఘర్షణ ఆరంభమౌతుంది. దీని కంతకూ వ్యక్తే యుద్ధరంగం కనుక; శారీరకంగానూ, మానసికంగానూ కూడా కుంగిపోవటం జరుగుతుంది.

నిశ్చలతను ప్రదర్శించే స్త్రీల భావాలు చాలా విచిత్రంగా ఉంటవి. రతి అంటేనే భయం—అదేదో చేయరాని పననే భావనలో వొణికి పోవటం, తన వ్యక్తిత్వాన్నే కోల్పోతూ లొంగిపోవటం జరుగుతోందనే బాధ, ఏదో హాని జరుగుతోందనే అనుమానం, శారీరకంగా గాయపడుతాననే భయం, గర్భం వొస్తుందేమోననే సంశయం.. ఇలాటి కారణాలు విముఖతకు దారితీస్తవి. ఇదంతా చిన్నతనంలో పొందిన శిక్షణ, యవ్వన ప్రాంగణంలో ఎంతో తెలుసుకోవాల్సింది వున్నా తెలుసుకునే అవకాశం లేక, వేగిపోతూ, తనకు తానుగా వూహించుకొన్న పిచ్చి వూహల ఫలితమే!

కామవాంఛ పశుత్వమనీ, తనను తాను నీచపరుచుకోవటమే దాన్ని తీర్చుకోవటమనీ, శారీరకమైన ప్రణయం అపవిత్రమైనదనీ ఆమెకు బోధించినట్లయితే పెరిగి పెద్దయాకకూడా సంసారంలో ఆమె నిశ్చలతనే చూపుతుంది. ఆమె ఎంత తెలివిగలదైనా, ఎంతగా తన చిన్ననాటి అభిప్రాయాల్ని మార్చుకోగలిగినా అంతరాంతరాల్లో వుండే ఆమె భయం నిశ్చలత్వానికే దారి తీస్తుంది.

ఒకానొక విద్యాధికురాలు తన దాంపత్య జీవితాన్ని గూర్చి చెప్పిన యీ మాటలు ఇక్కడ అప్రస్థుతం కావు.

'రతి పాపహేతువనీ, మానవుని దౌర్బల్యమనీ, పతనమనే భావనలో ద్వేషించేదాన్ని. నాకు పదహారో ఏడు వచ్చేవరకూ స్త్రీకి మాతృత్వం అత్యవసరమనీ,

దానికీ ఒక హద్దంటూ వున్నదనీ తెలియదు. ఆ తరువాత దాంపత్యం వ్యక్తిగత వాంఛల్ని తీర్చుకునేందుకు కాకుండా, వంశోద్ధరణకే ఏర్పడిందనే భావం గాఢంగా నాటుకుంది; యీ ఉద్దేశ్యంతో జరిగే రతి, ఒక్కసారే చాలుననే అభిప్రాయం కూడా బలపడింది.

'నా తల్లిదండ్రులు చాలా బీదవారు. ఐనప్పటికీ వారు సంతానాన్ని కనటంలో అందెవేసిన చేతులు. ఇంటిలోని యీ బీదరికమూ, వొద్దన్నా వొచ్చిపడే పిల్లలూ, యీ బాధలన్నీ చూశాక, వివాహమంటేనే భయం, చిరాకు, అసహ్యం కలిగినవి...తర్వాత దాంపత్య జీవితంలో ప్రవేశించినప్పటికీ, ఆనాటి ఆ భావాల తాలూకు సంచలనం నా మీద మరింత తీవ్రంగా పనిచేయ సాగింది. దాంపత్యమంటే ఏర్పడిన వికారంవల్ల నేను సుఖపడలేక, నా భర్తను సుఖపెట్టలేక బాధపడుతున్నాను. దాంపత్య సౌఖ్యం ఎప్పటికీ నాకు అందుబాటులోకి రాదనే నమ్మకం...'

యవ్వనంలో నాగరికుల మనుకునే వారు పొందవలసిన లైంగిక విజ్ఞానావశ్యకతను గూర్చి వేరుగా చెప్పనవసరం లేదు.

**4. గుడ్డును పొదగబడటమనేది అండ వాహికల్లోనే జరుగుతుందని లోగడ తెలుసుకున్నాను. ఐతే యీ పొదగబడటం, వేరొక తావులో—ఉదాహరణకు ఏ గర్భకోశంలోనో జరిగేందుకు వీల్లేదా? ఎందుకంటే గుడ్డు ఎక్కడ పొదగబడినా, ఆ పిండం పెరుగుదలంతా గర్భకోశంలోనే జరుగుతుందిగా మరి?**

పొదగబడిన గుడ్డు పెరిగే అనుకూల వాతావరణం, దానికి ఏర్పరచబడిన స్థానం గర్భకోశమేననేందుకు సందేహం లేదు. ఐతే ఇది పొదగబడటం మాత్రం అండ వాహికల్లోనే జరిగి తీరాలి. గర్భకోశంలో పొదగబడదు. దీనికి కారణం ఇది:

ప్రతి 28 రోజులకూ, సాధారణంగా, స్త్రీ రెండు ఓవరీలలోనూ, ఒక ఓవరీ ఒకే గుడ్డును విడుదల చేస్తుంది. యీ గుడ్డు విడుదలయ్యాక, సజీవంగా ఉండేకాలం అతి స్వల్పమైనది—48 గం.లు మాత్రమేనని శాస్త్ర పరిశోధకులు అంచనా వేశారు. యీ గుడ్డు పొదగబడనీ, పొదగబడకుండనీ ఓవరీనుంచి, గర్భకోశంలోకి వొచ్చేందుకే కనీసం వారం, పదిరోజులు పడుతుంది. అండవాహికలో గాక, ఏ గర్భకోశంలోనో వీర్యకణం గుడ్డులోకి ప్రవేశించగలిగినా, అప్పటికే గుడ్డులో శక్తి ఉండనందువల్ల అది పిండమవదు. యీ కారణంగా గుడ్డు పొదగబడటం అండ వాహికల్లో తప్ప వేరెక్కడా జరిగేందుకు వీల్లేదు. పోతే పిండం పెరుగుదల గర్భకోశంలో గాక, వేరెక్కడైనా జరగవొచ్చు; అది వేరొక విషయం.

**౫. నేనొక కుటుంబాన్ని ఎరుగుదును. ఆ దంపతుల ఆరోగ్యం చాలా బాగుంటుంది. వారి సంతానంలో నాలుగో ఆమె పైకి దృఢం గా కనిపించినా, మూర్ఛల వ్యాధికి గురవుతూ వుంటుంది. ఇది ఆమె పన్నెండో ఏటనుంచే ఆరంభమైంది. దీనికీ వంశపారంపర్యానికీ ఏమైనా సంబంధంవుందా? లేక ఇతర కారణాలు చెప్పుకోదగినవి ఏమిటి? యీ వ్యాధి తరువాతి తరందాకా పోతుందా?**

ఇలాటి దానికి కారణాలు వంశ పారంపర్యతను కలిగివుండొచ్చు; లేదా భూమిమీద పడేప్పుడు మెదడుకు తగిలిన దెబ్బవల్లనన్నా కావొచ్చు; లేదా చిన్న తనంలో తలకు తగిలే దెబ్బలు, లేదా ఏ అంటువ్యాధన్నా మెదడు వరకూ పాకటం మొదలైన కారణాలుకూడా కావొచ్చు. వంశ పారంపర్యతలేనివైతే, అవతలి తరానికి పాకుతవనే భయంలేదు.


ఆధునిక పరిశోధనల్తో మెదడు శక్తిని కొలవవొచ్చు. ఇలా మూర్ఛల వ్యాధి వున్నవారి తల్లి దండ్రుల్ని పరీక్షించినప్పుడు, సరిగ్గా వంశపారంపర్యత కారణం గానే, అదేవ్యాధి పాకిందని నిర్ధారణ అవలేదు. ఆ లక్షణాలున్నప్పటికీ ఆ ఉన్నవాటిని, తరువాతి తరంవాళ్లు ఇతర పరిసరాల ప్రభావంవల్ల పెంచుకుంటున్నారు.

అందుకని ఆయా వ్యక్తులు డాక్టర్ పరీక్షలు పొందుతేనే కాని సరైన కారణాన్ని నిర్ధారణ చేయలేము.



సీరియల్ నవల:

# మగువ మనసు



రచన.. ధనికొండ

‘వొస్తానండీ...వొస్తాను ..లలితకుకూడా చెపుదామనుకున్నాను...మీరన్నా చెప్పండి’ అని నమస్కరించి, రెండడుగులు వేశాడు. పద్మనాభంగారి పిలుపు విని ఆగిపోయి, వెనక్కు తిరిగాడు.

ఆయనే ముందుకునడిచి, మూడు పదిరూపాయల కాగితాల్ని చేతికి అందించాడు!

యీ సొమ్ము అక్రమమైనదనీ, తను స్వీకరించటం అన్యాయమనీ అనిపించింది. నిజానికి జీతంకూడా, అందులోనూ యీ పదిరోజులకూ, కాదు. ఇందులో మానుకున్న మూడురోజులూ పోను, వారానికి ఏ మొహంపెట్టుకొని అడగగలడు? అడగకుండానే ఇచ్చినా తీసుకో గలడు?

‘వొద్దండీ...నాకేమీ ఇవ్వొద్దు’ అన్నాడు.

‘కాదు వుంచండి ..మీరేదో ట్యూషన్ చెప్పారని కూడాకాదు...’ అని బలవంతాన ఆయనే జేబులోపెట్టాడు. తర్కాలతో లాభంలేదు. వాతావరణమంతా కేవలం తనను పిండి పిప్పిచేసి పారేసేదిగానేవుంది. ఇక ఆ ప్రదేశంలో నిలువలేక, పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ గదికి జేరాడు.

యీ నాడు జరిగిన సంఘటనలన్నీ వరసాగ్గా జ్ఞాపకం చేసుకుంటూంటే, పెనుగాలిలో కొట్టుకునే చిగురుటాకల్లే హృదయం కొట్టుకోసాగింది. ప్రపంచంలో ఎంత క్రౌర్యంవుందో, అంత దయకూడా వుంది; ఎంత అన్యాయం, అక్రమంవుందో, అంత న్యాయమూవుంది. ఎటొచ్చీ యీ రెండూ కలగాపులగంగా ఉండటంవల్ల,

ఎక్కడ ఏది దొరుకుతుందో తెలియకుండా వుంది. యీ కలిసిపోవటం కూడా బియ్యమూ, నల్లరాళ్ళవలె గాకుండా, పాలూ నీళ్ళవలె ఉండటంవల్ల—హంస పద్ధతిని అనుసరిస్తేనే కాని విడదీయలేకుండా తయారైంది.

ముఖ్యంగా తను లలితకు చెప్పలేక పొయ్యాడు. మిగతా వాళ్ళమాట లన్నీ ఒక ఎత్తూ, ఆమె మాట లొకఎత్తూను. ఆమె సలహాచేసేది; కాదు—తన ఆదర్శాన్ని హృదయ పూర్వకంగా మెచ్చుకున్నది కనుక, దాన్ని సాధించేందుకు చేసిన యీ ప్రయత్నాన్ని తప్పకుండా ప్రోత్సాహపరిచేది. మిగతావాళ్లకు తను అర్థంకాడు. అర్థమైన వ్యక్తికి చెప్పకో పోయినందుకు విచారం.

ఏమో—ఇప్పుడు ఆమెకూడా పూర్తిగా మారిపోయింది. వినీవిననట్లు, పట్టించీ పట్టించుకోనట్లు వుంటుందేమో? ఆమె అనుభూతులు ఎలా వున్నప్పటికీ, తాను బాహ్యతగా భావించేది సఫలమవలేదు కదా!

ఆమెనిక బహుశా జీవితంలోనే కలుసుకోలేడు. యీ నాడు చివరిసారి కలుసు కొని ఉండవలసింది! అది పొసగలేదు. ఆమె తనకిక కనిపించదనే ఆలోచన రాగానే శూలం గుచ్చుకున్నంత బాధ కలిగింది...కాదు...ఎప్పుడన్నా, ఎక్కడన్నా కలుసు కుంటేమాత్రమేం? రోడ్డుమీద ఎదురయ్యే అనేక ముఖాల్లో ఆమె ముఖంకూడా ఒకటవుతుంది. కొద్దిరోజుల్లో బహుశా ఆమెకు వివాహమై అత్తవారింటికి వెళ్ళి, లోకాచారంగా పిల్లలతల్లి అవుతుంది. తన చేయిజారి పొయ్యాక, ఆమె ఏమైతే తనకేం?...ఛీ...ఛీ...ఏమిటీ పాడు ఆలోచనలు? తనకు దక్కలేదని ఆమెమీద కోపమా? ఏహ్యభావమా? ఎందుకు?

'లలిత సుఖపడుగాక' అనుకున్నాడు అంతరాత్మలో. నిజంగానే ఆమె సుఖపడి, పదికాలాలపాటు బీడకూ, బక్కకూ ఆసరాగా వుండగలదు. ఆమె స్వభా వమే అంత! అలాటివ్యక్తులు యీ బాధిత ప్రపంచానికి కల్పతరువులు. ఆమె తనపట్ల అనురాగాన్ని వర్షించకుంటేనేం? తన స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకోవటంవల్ల ఇలా దిగజారి పోతున్నాడేకాని, ఆమె తత్వాన్ని విశాలభావంతో చూసినట్ల యితే, మానవుల మధ్యవుండే దేవకన్యే కాగలదు. ఇక యీ ఎడబాటనేది ఎటూ తప్పదు కనుక, అది ఎంత త్వరగా జరిగిపోతే అంత మంచిది.

తాను లలితకు స్వయంగా చెప్పలేక పోయినా రవణమ్మగారే యీ వార్తను ఆమెకు జేరుస్తారు. బహుశా విని వూరుకుంటుంది...ఊరుకుంటుందా? తనను వెతు క్కుంటూ వొచ్చి, మాట్లాడదా? తానామెకు ఎలాటి హానీ చేయలేదు; ఆమె నుంచి ఏమీ అర్థించలేదు. నిజానికి మొదట్లో ఆమెనుకూడా తప్పించుకునే తిరిగాడు. కాని ఆమే కావాలని తన దరిదాపులకు వొచ్చి ఆత్మీయతను సాధించు కుంది. ఆమె సాధించుకున్న దాన్ని, ఆమె వొదులు కోవటం న్యాయమే! తానం దుకు బాధపడటం కేవలం తన దుర్బలత్వం.

అనేక ఇతర కష్టాల వలెనే, తనూ క్రమంగా కష్టపడి లలితను మరి పోగలడు-మరువక తప్పదు. అది ఉభయులకూ క్షేమకరమైన మార్గం. ఐనా లలిత తనకు ఏ ఆశలుచూపి మోసం చేసిందని ఆమెను నిందించగలడు? ప్రపంచంలోని వ్యక్తులమీదపడి ఏడుస్తాం కాని, నిజానికి తనకు తాను చేసుకున్న దానికి ఎవరు బాధ్యులు? గోరంతలు కొండంతలుగా ఊహించుకొని, విధి తనకేదో ద్రోహం చేస్తుందని నమ్మటం మూఢ్యమే అవగలదు. ఇక తన తప్పును తానొక్కడే భరించలేక, వారా వీరా అని తలా కొస్తా పంచేందుకు సిద్ధమై, ఇందులో లలితకు ఎక్కువ భాగాన్ని పంచేందుకు చూశాడు. పాపం ఇదంతా ఆమెకు తెలియదు. మంచి మన సుగల మగువ. ఆమెను గూర్చి ఏమేమో అనుకోవటం తన అల్పత్వం.

తనను తానే నిందించుకుంటూ, క్రమంగా నిద్రకు లొంగి పొయ్యాడు.

## 21

ప్రగటిపూట బొత్తిగా తీరిక వుండదు. ఆఫీసులో చేతులు పడిపోయేట్లు రాస్తేనే కాని పని తెమలదు. ఏం రాస్తున్నాననేది కాకుండా, ఎంత రాస్తున్నాననేదే లెక్క. అంతరాత్మ గొంతు పిసికేసి, భుజబలాన్ని ప్రదర్శించటమే బతుకుబాటగా తయారైంది. తనస్థితి తల్చుకుంటే ఆపుర్నా ఎడవాలనిపిస్తుంది. ఉద్యోగి నయ్యాననే ఉత్సాహాన్ని కళకు ద్రోహం చేస్తున్నాననే బాధ దిగమింగింది. గొప్ప నేరం చేసి, పట్టుబడక, తప్పించుకొని తిరుగుతూ తను అంతరాత్మకు చేసుకున్న గాయంతో ప్రతి క్షణమూ గిలగిలా తన్నుకుంటూన్న స్థితిలో పడ్డాడు. చూస్తూ చూస్తూ సాలెగూడులో ఇరుక్కున్నట్లయింది. దీనికి వేరొక మార్గమనేది లేదు. క్రమంగా అలవాటైతే తప్ప యీ బాధ తగ్గదు.

పగలు ఊపిరి తిరగదు కనుక అమ్మసంగతికానీ, లలితసంగతి కానీ గుర్తుకు రాదు. ఇక రాత్రి, ఎంత అలసివున్నప్పటికీ, శరీరం విశ్రాంతికోరుతూన్నా, మనసు మాత్రం తన ఆత్మబంధువు లిద్దర్నీగూర్చి తర్కిస్తూంటుంది.

తన యీ ఉద్యోగం సంగతి లలితకు తప్పకుండా తెలిసేవుంటుంది. తనే చెప్పేవాడు - కాని, ఆమె కనిపించకపోవటం తనతప్పుకాదుకదా! ఐతే ఆమె ఏమనుకుందో? తనొక అగాధంలో పడిపోయిన సంగతి తెలివిగల లలిత గ్రహించి, పలకరిస్తేనే తను బాధపడతాడని మెదలకుండా వూరుకుందా? లేక తన మాతృమూర్తికి సేవచేసే ఉద్దేశంలో, తన సర్వస్వాన్నీ, చివరకు పవిత్రమని భావించి ఆరాధించే కళనుకూడా వెలగట్టి అమ్మేసినందుకు మెచ్చుకుందేమో? లేక యీ నీచకార్యానికి తలపడటం కావల్ని కొట్టి గద్దలకు వేయటంగా భావించి బాధపడిందేమో?...ఆమె అభిప్రాయం ఏమన్నా కానీ, అది తెలుసుకొనివుంటే ఎంతో తృప్తివుండేది. కేవలం ఊహించటంవల్లనే అసలు విషయాన్ని దూరతీరాలకు విస్తరింపజేసి, ఆ వైశాల్యానికి ఆశ్చర్యపోతున్నాడు.

లలిత తనను కలుసుకోలేక పోయి ఉండొచ్చు. ఆమె తన యీ ఓటి కొంపకు రావాలనికూడా తను కోరడు. నిజానికి తనను కలవకుండటమే ఉభయులకూ క్షేమకరమని తనే ఆదేశించాడు...కాని తన యీ కొత్త జీవితాన్ని గూర్చి ఒక్క ముక్క ఉత్తరం ద్వారా తెలియపరుస్తుందని తను ఆశించటం ఏమంత పెద్దకోర్కె? కనీసం పెదవులు కదిపి సానుభూతన్నా చూపలేదాయె! తన మేలుకోరే వ్యక్తిగా తనను హృదయ పూర్వకంగా నమ్మించి, ఇప్పుడు తనకేమీ పట్టనట్లు, తనెవరో తెలియనట్లుగానే ఆమె ధోరణి వుండగలదని నిరూపించటం, ఏదో నమ్మకద్రోహమే ఐనంత బాధపడేందుకు అవకాశాన్నిచ్చింది. ఇందువల్ల తనకూ, తన ఆశయాలకూ వొచ్చిన ప్రమాదమంటూ లేక పోగాక; కాని తానొక దేవతనే పోగొట్టుకొన్న బాధ వేధిస్తూవుంది. లలిత తనపట్ల ఇంత కఠినంగా వుంటుందనుకోలేదు; అందులోనూ అంత కరుణను వర్షించాక! ఆమె హృదయం సముద్రమంత విశాలమని తానొకనాడు నమ్మాడు. ఐతే ఆ సముద్రంలోవున్న అపార జలానికి తోడుగా, హాలాహలంకూడా వున్నదనే సంగతి ఇప్పుడిప్పుడే అర్థమౌతోంది.

లలిత చూపిన నిర్లక్ష్యత లాటిదే, తానుకూడా ఆమె పట్ల చూపగలుగుతే అసలు సమస్యే తీరిపొయ్యేది. ఆమె ఎంత తీవ్రంగా తనను ఆకర్షించగలిగిందో, అంతే తీవ్రతతో తాను ఆకర్షించి ఉండలేక పోవొచ్చు. లేదా ఆమె ఆలోచనలు కూడా తన ఆలోచనలవలెనే ఉండక, విరుద్ధంగా తయారై ఉండొచ్చు. ఏమైతేనేం, ఆమె తనను విడనాడిందనేది తెలుస్తూనే వుంది. తనే ఇంకా బుద్ధి హీనుడివలె, సర్వస్వాన్నీ పోగొట్టుకొని, ఏదో దివ్యశక్తులమీది నమ్మకంతో చేతులెత్తి ఆకాశంలోకి చూస్తూ ప్రార్థించే హీనస్థితికి దిగజారాడు. ఎంత నచ్చచెప్పుకొని నిలవ దొక్కుకోవాలన్నా కుదరటం లేదు. పూర్వం తెలియలేదు కాని లలిత ఇంత గొప్ప స్థానాన్ని తన హృదయంలో సంపాయించిందనే సంగతి ఇప్పుడే నసాళానికి అంటేట్లు అర్థమైంది. అపేక్ష తీవ్రత, మనుషులు దూరమైతేనే కాని తెలియదేమో?

లలితను గూర్చి తానీ తహతహకు గురవటమే ఒక గొప్ప సమస్య! ఆమె తనతో పోట్లాడి, తిట్టి దూరమైనట్లయితే ఒక కారణమంటూ వున్నదనే తృప్తన్నా మిగిలేది. ఏమీ లేకుండానే అకాత్తుగా ఆమె తప్పుకోవటంతో తన ఆధారాలన్నీ తెగిపోయి, మళ్ళీ వెనక్కు రాలేని ఎత్తులో వదిలివేయబడిన వానివలె బాధ కలుగుతోంది. కనీసం ఆమె తానీ ఉద్యోగాన్ని ఒప్పుకోవటం మీదన్నా తన అభిప్రాయాన్ని చెప్పివుంటే, ఆ అభిప్రాయం ఏదైనప్పటికీ బాధలేదు-లలిత కనీసం తననింకా పూర్తిగా విడనాడలేదనే ధైర్యమన్నా వుండేది. ఆమెలో ఏదో గొప్ప మార్పు వొచ్చింది. ఎందుకొచ్చిందో, ఏమిటో తెలియక తను తలక్రిందులవుతున్నాడు.

—ఇంకో విధంగా ఆలోచిస్తే ఒకానొక సత్కార్యం కోసమే యీఅవస్థలన్నీ పడుతున్నాడు. తాను ప్రపంచంలో ఎవరికీ, ఎప్పుడూ కారణాలూ, తన యీ ప్రవర్తనకు విశదీకరణల్ని చెప్ప నవసరంలేదు; అదంతా తన బతుక్కు సంబంధిం

చిన వ్యక్తిగత విషయం కనుక! కాని తనను తాను సమాధాన పరుచుకోవాలి కదా! అది జరుగుతూన్నప్పటికీ, ఏదో లోపించిన అసంతృప్తి ఎందుకు కలగాలి? యీ లలితమీద తాను మూఢుడై, కాదు, తనకు తెలియకుండానే ఆధారపడినట్లు అర్థమైంది. ఏనాడైతే తన జీవితభారాన్ని ఆమె పంచుకోసాగిందో, ఆనాటినుంచీ ఆ బరువు తగ్గినప్పటికీ, యీనాడు ఆమె తనను విడనాడేప్పటికి, తిరిగి ఆ బరువంతా తనమీదనే పడింది. ఇందులో న్యాయాన్యాయాలు కాదు విచారించాల్సింది; తన యీ సమస్యా రూపమే!

తల్లిని సుఖపెట్టేందుకై తాను చేస్తున్న యీ త్యాగం అత్యుత్తమమైనదిగా, ఉజ్వలమైనదిగా తోచకపోలేదు. కాని లలితకూడా ఆమాట అన్నట్లయితే, తన వెనుక ఉన్నాననే విషయాన్ని తెలియచెప్పినట్లయితే, తన ఉత్సాహం రెండింతలయ్యేది...పోనిమ్మనుకోవటమా కుదరకుండా వుంది. ఐతే పట్టుకు వేళ్ళాడేందుకు ఆధారం లేనప్పుడు, అది వున్నదనుకోవటం తన పతనానికి కారణమౌతుంది. కనుక ఏనాటికైనా నమ్మదగిన తన శక్తిమీదనే, తను ఆధారపడటం సమంజసం.

—మూడు వారాలు గడిచినవి. క్రమంగా లలిత విషయంకూడా మరిచిపోసాగాడు. మొదట్లో తను అనుకున్నంత తీవ్రంగా యీ ఆలోచన లిప్పుడు బాధించటంలేదు. రాత్రికూడా ఏదో రాసుకుంటూ గడపటంవల్ల, కార్యభారం ముంచెత్తటంలో ఇతర సమస్యలన్నీ ఆ బరువుకింద అణగిపోతూన్నవి.

ఒకనాటి రాత్రి ఇంటికొచ్చేప్పటికి ఎనిమిది గంటలయింది. గది గుమ్మంలో చీరకుచ్చెళ్ళు కనిపించి అమ్మ వొచ్చివుంటుందని ఆతృతతో ముందుకు నడిచాడు. తీరా దగ్గరకొచ్చిచూస్తే లలిత! ఒక్క క్షణం తనకళ్లను తాను నమ్మలేకపొయ్యాడు; మరుక్షణంలో 'షాక్' తగిలినట్లయి వొణికిపొయ్యాడు; ఆ తరువాత మరిచిపోతూన్న జ్ఞాపకాలన్నీ ఒక్క సారిగా ప్రవాహంగా ముంచెత్తి ఊపిరాడనట్లు చేసినయ్. పలకరించేందుకుకూడా నోటమాట రాలేదు. దిమ్మెరపోయి ఆమెను ఎగాదిగా చూస్తున్నాడు.

'నేను లలితను మాష్టారూ! గుర్తుపట్టలేదా?' అందామె, ఖేదంలో మోదాన్ని ధ్వనింపజేస్తూ.

నిజమే—తన యీ ఆశ్చర్యానికి కారణం, వెంటనే ఆమెను గుర్తుపట్టలేకపోవటమే. ఆమెలో ఎంతమార్పు వొచ్చింది! పరిశీలించిచూస్తే ఆమె ఎంత చిక్కి—శల్యమై పోయిందో, నీరసంగా, జబ్బుస్థితిలో పాలిపోయివుందో చప్పున అర్థమైంది. ఆమె మొహంచూస్తేనే ఏదో వ్యాధిపీడిత అని తెలుస్తోంది. యీ సంగతులన్నీ తరువాత మాట్లాడవొచ్చు. యీామెను ఇంకా వీధిలో నిలబెట్టటం ఏమిటి? చప్పున తెలివి తెచ్చుకొని, గది తాళం తీసి ఆమెను లోనికి ఆహ్వానించాడు.

'దీపం వెలిగించండి...నాకేం కనిపించటం లేదు' అందామె.

అగ్గిపెట్టె వెతికి, దీపం వెలిగించాక ఆమె గదిలోకి వొచ్చింది. దుమ్ము దులిపి చాప పరిచాడు. ఆమె కాళ్ళు ముడుచుకొని కూర్చుంది. తను నిలబడే, తీవ్రంగా ఆలోచిస్తూ గదిలో అటూ, ఇటూ పచార్లు చేస్తున్నాడు. ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో అర్థంకాకుండావుంది. చిక్కుపడిన దారపు కొనను ఓపిగ్గా, లలితే వెతికి అందిస్తే బాగుండుననుకొన్నాడు.

అను అనుకున్నట్లుగానే లలితే మొదలు పెట్టింది: 'మీరింకా అమ్మగార్ని తీసుకొని రాలేదా?' అందామె.

'లేదు... నేను ఉద్యోగం చేస్తున్న సంగతి ఆమెకు చెప్పలేదు. అవసరమైనప్పుడు చెపుదాం కదానని వూరుకున్నాను.'

లలిత తనకు దూరమైపోయిందని చేసుకున్న నిర్ణయం అర్థంలేనిదని తేలిపోయింది. యీ రోజుల్లో ఆమెను కలుసుకోలేక పోతూన్నప్పటికీ, ఒకరి విషయాలు వేరొకరికి తెలిసే అవకాశం ఏమీ లేక పోయినప్పటికీ, ఆమే తన దగ్గిరికి వొచ్చింది. లలిత తనను విడనాడిందని పొరబడ్డాడు కాని, నిజానికి తనే లలితను విడనాడాడేమో? ఐతే లలిత ఆ విధంగా ఆలోచించనందువల్ల, తమ స్నేహంలో ఏర్పడిన పగులు, నిజంగా పగులే కాదు.

ఎన్నో సంగతులు అడుగుదామనుకున్నాడు. ఏది ముందు అడగాలో అర్థం కాలేదు. అసలు తను కుశల ప్రశ్నకూడా వేయనందుకు సిగ్గు పడ్డాడు.

'లలితా! చాలా సేపయిందా వొచ్చి?' అన్నాడు.

'ఒక గంటవుతుంది...మీరింత ఆలస్యంగా ఇంటికి వొస్తారని అనుకోలేదు'

'పని అలా వుండక్కడ...రోజూ ఇంతే!' అని నిట్టూర్చాడు.

'యీ ఉద్యోగం దొరికినందుకు మీరు చాలా సంతోషిస్తారనుకున్నాను మాష్టారూ!' అందామె, నీరసంగా.

'ఒక విధంగా అంతేననుకో. కాని మరో విధంగా చూస్తే, సృజనాత్మక శక్తి సామర్థ్యాలు పోయి, భుజబల ప్రదర్శన మాత్రం మిగిలిందనిపిస్తోంది' అన్నాడు.

ఆమె ఒక క్షణంలో తన పరిస్థితినంతనూ గ్రహించ గలిగిందన్నట్లు ఇలా అంది: 'ఏమిటో మాష్టారూ! జీవితానికీ, ఆదర్శాలకూ ముడిపెట్టి, వాటిని సాధించాలనుకుంటాం కాని, నిత్య జీవితంలో అవి కుదరవు. బతికేందుకూ యీ ఆదర్శాలకూ సంబంధంలేదు. ముందు బతికేట్లు చూసుకోవాలి కనుక, యీ ఆదర్శాలను బలి పెట్టకా తప్పదు. బతకటమా, ఆదర్శమా అనే ప్రశ్నవొస్తే, మొదటిదే గెలుస్తుంది ...అదంతా పోనీండి.. మీరు అనవసరంగా మనస్సు పాడుచేసుకోవటం దేనికి? వృద్ధాప్యంలో తల్లిని సుఖపెట్టేందుకు మీరు చేసే ఏ పనయినా చెల్లుబడి అవగలదు. ఆ ఆదర్శం కోసం, వేరొక ఆదర్శాన్ని వొదులుకుంటే మాత్రమేం? చిన్న చేపను ఎరగావేసి, పెద్ద చేపను పట్టినట్లుగా భావించండి. యీ ఆదర్శవాదులు ఇంతకన్న పొడిచేసేది మాత్రం ఏముంటుంది?'

లలిత మాటల్తో తనలోవున్న దుర్బలత్వాలన్నీ వొదిలిపోయినయ్. ఏదో శక్తి బైటినుంచి వొచ్చి తనకు తెలియకుండానే తనలో ప్రవేశించినట్లనిపించింది. తను వెళ్తూన్నమార్గం, రాజమార్గం. తన ఆదర్శం ఉజ్వలమైంది. లలిత అన్నట్లు ఆదర్శాలను వల్లించేవాళ్ళు ఇంతకన్న గొప్ప ఆదర్శాన్ని సాధించారా అనేది ప్రశ్నే మరి.

తన యోగక్షేమాలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ, యీనాడు లలిత తన ఇంటికి వొచ్చింది. ఆమె ఎలావుందో, ఏమిటో, ముఖ్యంగా ఆమె ఆరోగ్యాన్ని కోల్పోయిన సంగతి చూడగానే గ్రహించికూడా ఒక్కమాటన్నా అడగ లేదుకదా!

'లలితా! అలా వున్నావేమిటి?' అన్నాడు.

వెలవెలబోతూ నవ్విందామె.

'ఏం లేదు...యీ మధ్య పథ్యాలుగు లంకణాలు పడినయ్...మొన్ననే పత్యం తీసుకున్నాను...ఇవాళే బైటికి రావటం'

తన గుండె గుభేలుమన్నది. లలిత జ్వరపడినందువల్ల తనకు దర్శనమవలేదు. అంతేగాక, బైటికి రాగల్గానే, ముందుగా తన ఇంటికేవొచ్చి, గంటసేపట్నుంచీ వాకిటిముందు పడిగాపులుకాచింది. తనపట్ల ఆమె ఇంకేవిధంగా ఇంతకన్న ఎక్కువ అభిమానాన్ని చూపగలదు? ఆమె జబ్బు పడనట్లయితే, ఆనాడే, తనకు ఉద్యోగ మయిందని తెలిసిననాడే పరుగెత్తుకుంటూ వొచ్చి పలకరించేది. తనకు జ్వరమొస్తే సకలసేవలూ చేసిన ప్రాణదాత యీమె! యీమె జ్వరపడితే తను వెళ్ళిచూసి, ఆమెను కనీసం పలకరించనన్నా పలకరించలేదు సరికదా, ఆమె తనపట్ల ఏదో అన్యాయంగా, కఠినత్వాన్ని పూనిందని బాధపడ్డాడు. నిజం తెలుసుకోకుండా చేసే ఆలోచనలు తనకే కాకుండా ఇతరులకుకూడా ఎంత బాధావహమో అర్థమౌతోంది. తను యీమధ్య పొందిన యీ తలపుల తాపులన్నీ వివరించి లలితకు చెప్పి, తనామెను ఎందుకు అపార్థం చేసుకున్నాడో వివరించి, క్షమాపణ కోరుదామని పించింది. కాని తన యీ అనుభూతుల్ని పైకి చెప్పగలగటం మాటలు కాదు.

'లలితా! ఇంకా యీ జబ్బు స్థితిలో ఇంతసేపు ఇక్కడ ఉండటం మంచిది కాదు. బైట మంచు కురుస్తోంది. కొన్నాళ్ళపాటు వేళకు తిండితిని, విశ్రాంతి తీసు కోంటే తిరిగి ఆరోగ్యాన్ని పొందలేవు' అన్నాడు.

'స్వానుభవం కదా?' అందామె కిలకిలా నవ్వుతూ.

తిరిగి ఆమెలో పూర్వపు ఉత్సాహం మొలకలెత్తుతోంది. దెబ్బతిన్న జీవాలేవో తిరిగి స్వశక్తిని పొందుతూన్నవి. తనకూ అలాగేవుంది.

'నన్ను మరిచిపొయ్యావేమో ననుకున్నాను లలితా!...అప్పుడు ట్యూషన్‌కు కూడా రాక, దూర దూరంగా వెళూవుంటే, ఏదన్నా అపరాధం చేశానేమోనని బాధపడ్డానుసుమా!' అన్నాడు.

క్షణంలో ఆమె ముఖం ముడుచుకుంది.

'మంచి స్నేహితుల్ని అంత తేలిగ్గా మరిచిపోగలమా మాస్టారూ? కాని ప్రపంచంలో స్నేహితులు ఒకభాగమే. ఒక్కొక్కప్పుడు ఇతర శక్తుల ప్రోద్బలంవల్ల చేయరాని పనులుకూడా, ఇష్టంలేని పనులుకూడా చేయవలసి వుంటుంది కదా!...మీకు జ్ఞాపకం లేదా? ఆనాడు నర్సింగ్ హోంలో, మీకు దూరంగా ఉండమని బోధించింది మీరే, తీరా తప్పుకు తిరుగుతే తప్పు పట్టింది మీరే కదా!' అందామె.

ఇదంతా తన నేరమేనని తెలుసుకోగానే తను ఆపాదమస్తకమూ వొణికిపోయ్యాడు. కేవలం తన యీ వెధవ ఆలోచనలవల్లే తను యీ గోతుల్లో పడుతున్నాడు.

'క్షమించు లలితా!' అన్నాడు 'నేను చాలా అపార్థం చేసుకున్నాను. ఆనాడు ఏదో ఉద్రేకంలో నర్సింగ్ హోంలో మాట్లాడాను...నిజమే...దాన్నే నీవు శిరసావహించావు. ఇది ఉభయులకూ సురక్షితమైన మార్గం. కాని కఠిన సత్యం ఎప్పుడూ మనసును కష్టపెట్టేదిగానే వుంటుందనే సంగతి మరిచి పొయ్యాను—అంతే!'

'అదే కాదనుకోండి మాస్టారూ!' అంది లలిత 'ఇంట్లోకూడా కొంత తర్జన భర్జనలయినయ్. యీడొచ్చిన ఆడపిల్లల్ని సమాజం నమ్మదు; మరి మొగాళ్ళను ఎందుకు నమ్ముతుందో నాకు తెలియదు. తమాషా-నేను ఏ ధనిక యువకుడితోనన్నా కలిసి మెలిసి స్నేహంచేస్తే, అదంతా ఆదర్శ ప్రణయమని మా వాళ్ళందరూ భావించగలరు! తలా తోకా వుందా యీ అభిప్రాయాలకు?'

సమాజమనేది రక్తమాంసాలతో ఎదుటవుంటే తల నేలకేసి కొట్టుకోవాల్సి వొచ్చేది; కాని అది మనుషుల కూడలిగా, ఏ ఒక్కరికీ సంబంధించకుండా, మళ్ళీ అందరికీ సంబంధించేదిగా ఉండటంవల్ల బతికి పోయింది. ఏమైనా ఉన్న యీ సమాజం నుంచి ఎవ్వరూ, ఎప్పుడూ బైటపడలేరు. ఏకాడికైనా దాని కన్నుకప్పి పనులు చేసుకోవటం, లేదా వినయాన్ని చూపుతూ అణిగి మణిగి ఉండటం తప్ప, మధ్యే మార్గమంటూ లేదు. దానికి యీనాడు లలిత కానీ, తను కానీ చేయగలిగిందేమిటి?

'పోనీ లలితా! మీ వాళ్లు అన్నారంటే, నీ మేలు కోరేకదా! యీ తర్కాలతో జరిగేదేమీలేదు. తర్కించిన కొద్దీ, మళ్ళీ పైకి రాలేని లోతులకు పోవటమే జరుగుతుంది...జీవితాంతం ఆలోచించినా ఒక నిర్ణయానికి రాలేని సమస్యలివి... అన్నట్లు లలితా! ఇక నీవు వెళ్ళటం మంచిది...కారులో వొచ్చావా?'

'ఉహుఁ...నేను వెళ్ళగలను లెండి' అందామె.

ఇక ఆమెతో మాట్లాడుతూ కూర్చుంటే, తనకు పొయ్యేదేమీ లేక పోవొచ్చు కాని, లలిత ఎంతనష్టపడుతుందో గ్రహించలేని స్థితిలోలేడు తాను. అందుకని ఆమెను తొందరపెట్టే విధంగా దిక్కులు చూడసాగాడు.

'సరే...నేను వొస్తాను మాస్టారూ!' అందామె, లేచి నిలబడుతూ

'వెప్పుడవన్నా వొస్తాండు' అని నోటిదాకా వొచ్చింది కాని, ఎలాగో అన కుండా ఉండగలిగాను. చూస్తూచూస్తూ తనలాగే ఆమెనుకూడా అధఃపాతాళానికి లాగేందుకు మనసు ఒప్పలేదు.

ఒక్కసారి నమస్కరించి ఆమె చరచరా వెళ్ళిపోయింది. క్షణాల్లో జరిగిన యీ గాథనంతనూ మింగి జీర్ణంచేసుకోలేని స్థితిలో, తోడుగా సందుచివరకు కాదు కదా, గుమ్మందాకాకూడా ఆమెవెంట వెళ్ళలేదు. ఆపేక్షతో వొచ్చి నామెను, మొదబట్టి గొంతేసేవిధంగా ప్రవర్తించాడు తను. యీ సంగతి, అంతామించి పొయ్యాక గ్రహించాడు...ఐతే ఒక్కటే ధైర్యం: లలిత ఏనాటికీ తనను అపార్థం చేసుకోదు. తనే ఆమెను అపార్థం చేసుకున్నాడు.

యీ నేరానికిగాను ఆ రాత్రంతా తలగడ తడుస్తూనే వుంది. ఐతే అవి ఆనందబాష్పాలో, విషాద బాష్పాలో యీనాటికీ అర్థంకాని విషయమే!

## 22

రోజులు దొర్లుతూన్నవి. బతుకు భారమనిపించేవారికి రోజులు గడవటమే కావాల్సింది. ఐతే అవి తాము కోరినంత వేగంతో పరుగెత్తవు.

'ఎందుకొచ్చిన ఖర్మ?' అనిపించినప్పుడూ, పనిలో విసుగు కలిగినప్పుడూ, ఒక్కక్షణం కళ్ళుమూసుకొని ఆనాటి రాత్రి లలిత అన్న మాటల్ని మననం చేసుకొని, వెంటనే కొత్త ఉత్సాహంతో పనిసాగించటం పరిపాటయింది. రోగికి మందు వలె, కాదు - చికిత్సవలెనే ఆమె మాటలు పనిచేస్తున్నవి. కాని జీవితానికంతకూ సరిపడే మోతాదులో ఆ మందు తనకు లభ్యమయ్యే ఆశలు లేవు. దొరికినంతవరకే ఆ సే తృప్తి మాత్రమే మిగిలింది.

లలిత తనకింక కనిపించదు. సమాజపు ఆంక్షలూ, ఒత్తిడీ తనకు తెలియనివి కావు. కొంతమంది వ్యక్తులుచేసే కొన్ని నేరాలను, కొంతవరకూ సమాజం పట్టించుకోదు. మరికొంతమంది చేసే చిన్న నేరాలుకూడా దుర్భిణిలోవలె, క్షమించరాని నేరాలుగా రూపొందుతవి. తను యీ రెండో తెగకు చెందినవాడు. లలిత మొదటి తెగకు చెందినప్పటికీ, తనతోటి స్నేహంవల్ల, ఆమె తన హక్కుల్నికూడా కోల్పోతుంది.

లలిత తనకు కనిపించకుండటమే మంచిది. ఎక్కడవున్నా ఆమె సౌఖ్యపడితే, తన దేవత యీ ప్రపంచంలోనే, తనకు దూరంగా ఉన్నప్పటికీ, దేవత్వాన్ని విడనాడకుండావుంటే; అదే పదివేలు. గత ఐదారు నెలలుగా ఆమె తనపట్ల చూపిన అభిమానమే, మానవత్వం మీది తన నమ్మకాల్ని బలవత్తరంచేసింది. ఎన్ని గొప్ప గ్రంథాలు చదివినా, ఎంతతీవ్రంగా, విశాలంగా ఆలోచించినా దొరకని సారాన్ని ఆమె ఒక్క తియ్యనిమాటతో, పలకరింపుతో తనకు తేలిగ్గా అర్థమయేట్లు చేసింది.

తను యీ బోడి ఉద్యోగాన్ని స్వీకరించకుండా ఉంటే బాగుండేదనిపిస్తోందిప్పుడు. కాలేజీలోవుంటేఒకపక్క తన హీనత్వానికి కుంగిపోతూన్నప్పటికీ, మరో

వైపు లలితను చూస్తూ కొత్తశక్తిని పొందగలుగుతూండేవాడు. నిస్సారమైన తన బతుకు బాటను దివ్యజ్యోతితో వెలిగించగల వెన్నెలలను విరజిమ్మే ఆమె నవ్వు ఒక్కటే తనకు గొప్ప ఉత్సాహాన్నిచ్చేది. తను సుఖపడకపోయినా, సుఖపడేవాళ్ళను చూసి, వాళ్ళందరూ ఆనందంగా ఉన్నారు కదానని, తనకు తెలియకుండానే, తనూ తన ధోరణిని మార్చుకునేవాడు.

ఇదేవిధంగా మరో మూడేళ్లు తంటాలుపడి నట్లయితే, తను డిగ్రీపుచ్చుకొని, బహుశా ఆ కాలేజిలోనే ఉద్యోగం సంపాయించ గలిగేవాడు. అలాటి ఉద్యోగంలో తనకుఆసక్తివుండేది; పరమార్థమూ ఉండేది. కాని యీ జీవితాన్ని మూడేళ్ళ వరకూ గడపటం అసంభవ మనిపించిందప్పుడు. ఏళ్ళ తరబడి ఓర్చుకొని, అలవడిన జీవితమే ఒక్కక్షణంలో వెగటనిపించింది. ముందు రాబొయ్యే శాశ్వతత్వంకోసమై, అందుబాటులోవున్న తాత్కాలికాన్ని వొదులుకోలేక పొయ్యాడు. ఇప్పుడు ఆలోచిస్తే ఇంకోసారి జీవితంలో తప్పటడుగువేసి బోర్లాపడ్డాననిపిస్తోంది... కాని మళ్ళీ లేచి నిలబడేందుకు వీల్లేని కత్తెరబోనులో ఇరుక్కున్నాడు.

ఇలా ఎందుకనుకోవాలనేది సమన్వయించుకోలేకపొయ్యాడు. జీవితం చిక్కుపడిన దారపుబంతి లాటిది. ఓపిగ్గా ఆ ముడులన్నీ విప్పి చిక్కుతీసుకో గలగటమే జీవితానికి పరమావధి: తను సుఖపడి, ఇతరులను, ఆప్తులను సుఖపెట్టేమార్గం. కాని విసుగుపుట్టి దారాన్ని ఎక్కడికక్కడికి తెంచుకోవటంవల్ల చివరికి మిగిలేది ముక్కలు ...ఎందుకూ పనికిరాని ముక్కలు! ఎవరో అదృష్టవంతులకు చిక్కులన్నీ వాటంతటవే చాలా తేలిగ్గావొస్తవి. కాని తనలాటి అభాగ్యులకు మాత్రం ఆ వెధవముక్కలే దక్కుదల!

ఐందేమో ఐంది. ఐనదాన్నిగూర్చి విచారించి లాభంలేదు. మళ్ళీ ఇంకోసారి కత్తిరించుకోవటంవల్ల ఇంకోముక్క లభ్యంకావొచ్చు. అదీ నిష్ప్రయోజనమే కాగలదు. కనుక, ఇకముందన్నా యీ ఉన్నదాన్ని పట్టుకొని వేళ్ళాడటమే మంచిది. తన మొహానికి ఇంతకన్న మంచి ఉద్యోగం, ఇంతకన్న సుఖంగా ఉండగలిగేది కలలో మాత్రమే దొరుకుతుంది.

యీ విధంగాకూడా సరిపెట్టుకోలేకుండా ఉండటంవల్లే మనస్సు కలుక్కుమంటూ వుంటుంది. కింద ముద్రణాలయంలో తిరిగే అనేక మరల్లాగే, పైన సంపాదకవర్గంలో వారుకూడా తిరుగుతున్నారు. ఐతే కిందవున్న యంత్రాలు చాలా వెలగలవి. మానవ యంత్రాల్లో మేధస్సువున్నప్పటికీ, దానివిలువ చాలా తక్కువే! అసలు ఆ మేధస్సును ఉపయోగించి కళలోని కొత్తరీతుల్ని పరిశోధించి, ఆలోచించి సృష్టించ వలసిన పనేమిటి? ఏదోవిధంగా పేజీలు నింపడమూ, కంపోజిటర్లకు పని కలిగించటమూ, కాగితాన్ని నలుపుచేయటమే అవసరం. తనలోవున్న కళాహృదయమంటూ ఏమన్నావుంటే అది ఏనాడో ఆ సీసపు అచ్చుల బరువు కింద శాశ్వతంగా అణగారిపోయింది...నయం-అది పోయినా, తనింకా బతకగలిగాడు!

యీ మధ్య జన్మదినసంచిక వేసే హడావిడిలో క్షణంకూడా తీరిక ఉండటం లేదు. ఆలోచించి రాయటం మానుకొని చాలాకాలమైంది; రాసి అచ్చయిం తర్వాత ఆలోచించటం అసలే అనవసరం. సిరా ఎంత ఖర్చయిందో లెక్కకట్టుకో వటం మినహా మరేమీలేదు. యీ కారణంవల్లనే అమ్మను చూసేందుకూడా గత రెండు వారాలనుంచీ వెళ్ళటంలేదు. జీవితాన్ని సాధించుకునేందుకు చెరో కొన లోనూ వుండి కష్టపడుతున్నామనే అభిప్రాయంతో, ఎవరి కష్టం వారి కుండగా, ఒకరు మరొకరికి సానుభూతి చూపటం హాస్యాస్పదమని సరిపెట్టుకున్నాడు.

ఒకనాటి మధ్యాహ్నం, అడుగుల చప్పుడువిని తలెత్తిచూశాడు. ఎదురుగా నవ్వుతూ లలిత కనిపించేప్పటికి రాస్తూన్న కలం తనకు తెలియకుండానే జారి కింద పడింది. లలిత తనకోసం ఆఫీసుకు వొస్తుందని ఎన్నడూ అనుకోలేదు. ఐతే చీకటి పడ్డాక ఇంటికిరావటంకన్న, పట్టపగలు ఆఫీసుకు రావటమే చాలా మంచిది.

ఇప్పుడు లలిత పూర్వపు ఆరోగ్యాన్ని పొందింది. జీవితం బాధపడేందుకు కాదనే సత్యాన్ని నిరూపించేందుకు కొంతమంది వ్యక్తులు ఉంటారనేది నిజమైతే, లలిత అలాటి వ్యక్తుల్లో ఒకరని తేలిగ్గా గ్రహించవొచ్చు.

'చాలా తీవ్రంగా రాస్తున్నట్లున్నారేమాష్టారూ!' అందామె, నవ్వుతూ, తనకు ఎదురుగావున్న కుర్చీలో కూర్చొని.

'ఆఁ...ఏదో...' అని నీళ్లు నమిలాడు తను.

'ఎలావున్నారో, ఏంచేస్తున్నారో చూసిపోదామని వొచ్చాను'

ఎంత అల్పులకుకూడా ప్రపంచంలో ఎవరో ఒకరు భక్తులు, లేదా అనురాగాన్ని వర్షించగల వారుంటారనీ, వాళ్లు తోడునీడలవలె, ఒకకంట కనిపెట్టేవుంటారనీ లలిత మొదటినుంచీ రుజూచేస్తూనే వుంది. కాని తన కృతజ్ఞతను వెల్లడించే అవ కాశం మాత్రం ఆమె ఏనాడూ ఇవ్వటంలేదు; ఒకవేళ ఇచ్చినా తాను ఉపయో గించుకోలేని నిస్సహాయస్థితిలో కూడా ఉన్నాడు.

'కాలేజి లేదా లలితా!' అన్నాడు, తను.

'నాకు క్లాసుకు వెళ్ళబుద్ధి కాలేదు. మిమ్మల్ని చూసి చాలా రోజులైందని ఇలా వొచ్చాను...మీ అమ్మగారు కులాసాగా ఉన్నారా?'

తను యీ మధ్య అమ్మనుగూర్చి ఆలోచించనందుకు సిగ్గుపడ్డాడు. లలిత అమ్మనుగూర్చి అడిగి, తన ఆత్మబాంధవికన్న అధికురాలనే అభిప్రాయాన్ని కలిగిం చింది. యీ విధంగా లలిత తనకు ఆప్తురాలవుతూండటం ఒక రకంగా ఆత్మతృప్తికి దోహదంచేసినా, మరోరకంగా ఏదో ప్రమాదానికి నాంది ప్రస్తావనగా తయారవు తుందేమోననే బెరుకుకూడా వుంది.

'...కులాసాగానే వుందనుకుంటాను. వెళ్లేందుకు నాకూడా తీరటంలేదు లలితా!' అన్నాడు.

కొన్సేపు ఆమె ఏమీ మాట్లాడలేదు. శర్మగారు భోజనానికి వెళ్ళి ఇంకా రాలేదు. ఆయన రాకముందే లలితను పంపేస్తే బాగుంటుంది. కాని వెళ్ళిపొమ్మని నోరారా ఎలా అనగలడు?

'మాస్టారూ! యీ మధ్య కథలు అసలు రాయటం లేదేం?' అంది లలిత.

ఆవుర్న ఏడవాలనిపించింది; తను ఏడవటం చూడాలనే లలిత ఆ గాయాన్ని రేపిందేమో? తనెందుకు రాయలేక పోతున్నాడో తప్పకుండా లలితకు తెలిసివుంటుంది. ఐనప్పటికీ ఎందుకు అడిగింది? శూలంలాగు గుచ్చుకున్న ఆమె రిమార్కును ఎలాగో తట్టుకున్నాడు. కుంటి గుడ్డి జవాబులు లలిత ముందు పనికిరావని తెలుసు.

'ఏం రాసేది లలితా?' అన్నాడు దీనాతి దీనంగా 'యీ వెధవ పనిలో క్షణం తీరిక లేకుండా వుంది.'

ఆమె నిట్టూర్చి, దిగాలుపడి చూసింది. కళ్ళ ఎదుట కళాకారుడొకడు, అన్యాయంగా దహించుకొని పోతూండగా, ఆ మంటల వేడి, వెలుగు, ఆమె ముఖంలో ప్రతిఫలించినట్లే తోచింది తనకు. కాని ఆ మంటల్ని ఆర్పి కళను రక్షించగల దివ్య శక్తులేవీ తామిద్దర్లోనూ లేవనే సత్యంకూడా వెనువెంటనే తెలియవొచ్చింది.

'పోనీండి—మాస్టారూ! బతికి బాగుంటే సాహిత్యాని కేమొచ్చె?' అందామె, ఊరడింపుగా.

బతికి బాగుంటే! ఇది ఎన్నటికన్నా సాధ్యమా అనిపిస్తుంది తనకు! ఏమో లలిత ఆశించినట్లు సాధ్యమైతే, ఆనాటికి తనలోని కథకుడింకా బతికివుంటే, అప్పుడు చూసుకోవొచ్చు.

యీ ఆలోచనలో ఉండగానే శర్మగారు వొచ్చారు. తనకు ఎదురుగా ఒక సుందరాంగి ఉండటాన్ని చూసి ఆశ్చర్యపడి, ఆయన తప్పుకొని, తన గదిలోకి వెళ్ళబోయ్యాడు. ఇక బాగుండదని తను లేచి నిలబడి 'వీరు సంపాదకులు లలితా!' అని పరిచయం చేశాడు. లలిత నమస్కారాన్ని అందుకుంటూ శర్మగారు నిలబడి పొయ్యారు.

'నా క్లాస్ మేట్—లలిత!' అన్నాడు తను. లలిత అంతకన్న ఎంతో అధికురాలైనప్పటికీ, బైటి ప్రపంచానికి అంతకన్న తెలియనీకూడదనే జ్ఞానం వుంది తనకు. శర్మగారు నవ్వి తన గదిలోకి వెళ్లి పొయ్యారు.

పరాయివ్యక్తికి తమ సంభాషణ వినిపిస్తుందని లలితకూడా గ్రహించిందల్లే వుం[illegible]. రెండుమూడు నిమిషాలసేపు మెదలకుండా ఊరుకుంది.

'ఏమీ తోచటంలేదు మాస్టారూ! మీ దగ్గిర ఏమన్నా పుస్తకాలుంటే ఇవ్వండి' అంది.

'ఇక్కడేమీ లేవు లలితా! రేపు తీసుకొస్తాను. గోపయ్యను ఇక్కడికి పంప[illegible].' అన్నాడు తను, ఆమె మళ్ళీ రాకుండా జాగ్రత్తపడే ధోరణిలో.

'అట్లాగే పంపుతాను లెండి... వెళ్ళొస్తాను, అని నమస్కరించి నిష్క్రమిం

చింది. లలిత మెరుపల్లేవొచ్చి, మెరుపల్లేనే మాయమైంది. ఎన్నో సంగతులు, రవణమ్మగారి ఆరోగ్యం మొదలూ, చిట్టి చదువువరకూ అడిగి తెలిసికుందామనుకున్నాడు. ముఖ్యంగా లలిత లెక్కల్లో ఏమన్నా ప్రోగ్రెస్ చూపుతోందో-లేదో? ఏదీ అడిగే సావకాశమే లేదు.

నిట్టూర్చి, మళ్ళీపనిలో పడేందుకు సిద్ధపడే సమయంలో శర్మగారు నవ్వుకుంటూ వొచ్చారు.

'భలేపిల్లను పట్టావయ్యా!' అని తనను అభినందించా డాయన. అప్పుడే, ఆయన మొహం పగలగొడదామన్నంత ఆవేశం వొచ్చిందికాని, తమాయించుకున్నాడు. ప్రపంచంలో తామిద్దరూ కలిసిఉండటం చూసిన వాళ్ళెవరైనా సరే అలాగే అంటారని తెలుసు. కాని విజ్ఞానవంతుడూ, విశేషించి సంపాదకుడుగా చలామణీ అవుతూన్న ఈయనే ఇలా మాట్లాడటం చాలా దారుణ మనిపించింది. మనుషులు తాము అనుకోకుండానే, తమకు తెలియకుండానే, ముందు వెనుకల ఆలోచనన్నా లేకుండా ఎంత పెద్దగాయాల్ని చేస్తారో? లలిత తనకు ప్రియురాలనే ఉద్దేశ్యంతోనే తానేదో ఘనకార్యం చేసినందుకు ఆయన అభినందించ వొచ్చు కాని, దానివెనుక దాగిన నైచ్యం, లలితలాంటి వ్యక్తిని అనవసరంగా, అన్యాయంగా దిగజార్చిన వైనం, ఆయన బుద్ధికి తోచకుండటం విచారించాల్సిన సంగతే!

'శర్మగారూ! ఆమెకూ నాకూ స్నేహం, అంతే!' అన్నాడు తలవొంచుకొని. దాదాపు కళ్ళనీళ్ళు తిరిగినవి. కలిగిన ఉద్రేకాలు తీరే సావకాశం లేనప్పుడు, అవి ఆ వ్యక్తినే బాధిస్తవి.

'సారీ! ఏమనుకోవోక___' అని శర్మగారు వెళ్ళిపొయ్యారు.

బాధపెట్టటం, దానికి సానుభూతి చూపటం సంస్కారుల పద్ధతి కాబోలు! ఐతే ఆయన తనమాటల్ని నమ్మలేదు; నమ్మిఉండడు. ఎవరు నమ్మగలరు? ప్రతివార్నీ నమ్మించేందుకు తను ప్రయత్నంచేసి నెగ్గటం అసలే కుదరదు. బహుజనాభిప్రాయం, ఎంత అర్థరహితమైన దైనప్పటికీ, దాని శక్తి తనకు తెలుసు; ఆ శక్తికి కట్టుబడని అసామాన్యుడా తనేమన్నా? ప్రపంచం తమ స్నేహాన్ని అపార్థం చేసుకున్నప్పటికీ, దాని తీర్పును శిరసావహించక తప్పేదీలేదు. తన సంగతికాదు___లలిత సంగతే తనకు బాధగావుంది. యీ సారి లలిత కనిపిస్తే అసలు కలుసుకో నేవొద్దని చెపితే బాగుండని పించింది.

చేయదగిన పనులూ, చేయదగనివీ అని ప్రపంచం విభజించటంలో ఎంత పొరబడుతుంటుందో, దాని తీర్పులకు, అమాయకులుకూడా ఎలా శిక్షార్హులౌతారో బాగా తెలిసివొచ్చింది. ఇలాంటి విషయాలకు ప్రక్రియలులేవు. ప్రపంచాన్ని తెలుసుకున్న కొద్దీ హృదయవేదన అధికమవటం తప్ప మరేం లేదేమో? ఒకపక్క ఎవరో కొంతమంది మహానుభావులు సమాజాన్ని మరామత్తు చేస్తూన్నప్పటికీ, మరోపక్క కుళ్ళుతూనేవుంది. అందరితోపాటు తను కూడా ఆ కుళ్లులోనే కాలం గడపాలి.

యీ రకం ఆలోచనలతో పనిసాగటంలేదు. మనసు బాగుంటేనే దేనిమీదన్నా నిలుస్తుంది; దానికి దెబ్బతగులుతే మొండికేసి, పాకుడు నేలమీద నడిచినట్లు జారిపోతూ వుంటుంది. అలాగని దాని గాయం మానే వరకూ విశ్రాంతి ఇచ్చే అవకాశం అసలేలేదు. ఏదో యాంత్రికంగా తనకు తెలియకుండానే కలం పాళీని కాగితాలమీద అరగదీయటంతో ఆ సాయంత్రంవరకూ గడిపాడు.

యీ మధ్య కాస్త తగ్గిన మనోవేదనంతా మళ్ళీ వేధిస్తోంది. మనిషిని ప్రశాంతంగా ఉండనివ్వకూడదనే భావమే, చుట్టూ వొత్తిడిచేస్తూన్నట్లు తోస్తుంది. యీ వేదనల్ని, కష్టాల్ని, సమస్యల్ని ఏవగించుకుంటాం కాని, జాగ్రత్తగా ఆలోచిస్తే అసలు ఇవే జీవితాన్ని ముందుకు సాగేట్లు చేస్తున్నవేమో ననిపిస్తుంది. ఇవేమీ లేకుంటే బతుక్కి అర్థంలేదు; అవసరంకూడా లేదు. ఏదో ఒక గురి లేకుండా విలువిద్య నేర్చుకోవటం లాంటిదే అవగలదు.

అందుకని ఎంత వేదాంతి ఐనా కావాలని యీ బాధల్ని తెచ్చుకోలేడు; వొచ్చినవే వొదలక ఛస్తూంటే, రాలేదని ఏడు పెందుకు? యీ మనుషుల మధ్య బతకటం కన్న ఏ అడవిలోనో బతకటం హాయి అనిపిస్తుందంటే ఆశ్చర్యమేమిటి? అడవిలో వన్యమృగాలు ఉంటవి. దూరాన పులిని చూడగానే, పులి అని గ్రహించుకొని ప్రాణ రక్షణ కోసం ఏ చెట్టో ఎక్కవొచ్చు; సింహ మున్నదంటే దాని గర్జన వినగానే అది సింహమని ఇట్టే తెలుస్తుంది...కాని మనుషులుఅలా కాదు. వారికంఠస్వరాల్లోనూ ప్రవర్తనలోనూక్రూరత్వం ఎంతమాత్రమూ కనిపించదు. ఇక రూపాల్లో అసలేకనుక్కోలేం. పులులు ఉన్నవంటే అన్నీ ఒకే మాదిరిగా ఉంటవి. అన్నిటి నైజమూ ఒక్కటే. వాటిల్లో మంచివి, చెడ్డవి అనే భేదంలేదు కనుక ఒకోదాన్నే పరీక్షించి ఏరవలసిన పనిలేదు...మనుషులుకూడా ఉండటానికి అందరూ ఒకే మాదిరిగా వుంటారు కాని, వారి నైజాల్లో ఎంత భేదం! అందరూ పెద్ద మనుషులు నీతిపరులు, పరులకు హాని చేయనివారు, అన్యాయాల్ని ఖండించి, ఎదిరి నిలవగల వారుగానే కనిపిస్తారు. సమయం వొచ్చినప్పుడు కాని, వాళ్ళ నైజం బైటపడదు కదా! అడివిలో లాగు వీళ్ళను తప్పించుకొని తిరగటం ఎలా కుదురుతుంది? శర్మగారు ఎంత మంచివాడని తను అనుకున్నాడు! తీరా సాయింత్రం ఆయన, బహుశా తనకు తెలియకుండానే నోరు జారాడు. ఆయన తమాషాకు అని వున్నప్పటికీ, అది పిల్లికి చలగాటం, ఎలుక్కి ప్రాణ సంకటంగానే పరిణమించింది కదా!

—ఇదంతా తనకు సంబంధించినవిషయాలూ కావు నిజానికి! తన బతుకు వరకూ పరిధి ఏర్పరుచుకుంటే చాలా తేలిగ్గా, హాయిగా బతకవొచ్చు. ఏనాడైతే లలితతో పరిచయమైందో, ఆ పరిచయం క్రమంగా స్నేహంగా మారసాగిందో, ఆనాటి నుంచే ఆమెకు చెందిన సమస్యల భారంకూడా తనమీద పడుతోంది. తన బరువుతోనే కుంగిపోతూ, ఆమె బరువుకూడా మోయటం ఎంత కష్టం! దాన్ని వొదిలించుకోలేని అశక్తతలోనే రోజులు గడుస్తూన్నవి...తమాషా!-తను పొందే వేదన లాంటిదే లలిత

కూడా పొందుతోంది. తన తోడి స్నేహంవల్లనే కదా ఆమెకు ఇంట్లో వొత్తిడి అధికమైంది! అంటే తన బరువుకూడా ఆమె మోయటం లేదని ఎలా అనగలడు? ఎవరికి వారుగా బతికేందుకేనా యీ సమాజం? సామాజిక జీవనమే లేకుంటే మానవుడు ఇంత ముందుకు సాగగలిగేవాడా? సమాజం కావలసిందే, కాని యీ ఉన్నది చాలా మార్పులు చెందుతేనే తప్ప లాభంలేదు...

తనదగ్గిర మొదలై, తనను తాను ఉద్ధరించుకోలేక, తన సమస్యలన్నిటినీ, సమాజపరంగాచూసి, సమాజాన్నే ఉద్ధరించే విధానాల్ని అన్వేషించటం వరకూ వెళ్తున్నాడు. ఇలాక్కూడా ప్రతి చిన్న విషయాన్నీ తాను పెంచుకొని మెలితిరిగి పోతోంది! ఎవరు ఏమనుకోనీ, ఏది ఏమవనీ తన లక్ష్యాన్ని మాత్రమే దృష్టిలో ఉంచుకొని, దాన్ని సాధించుకుంటే సరిపోదా? అసలు ఆలోచనా రహితంగానే జీవితాన్ని గడపటం చాలా మంచిపద్ధతనిపిస్తుంది...పశు పక్ష్యాదులకు మానవుల కున్నన్ని బాధలు లేవు కదా! వాటినుంచి వేరుపడే ఉద్దేశ్యంతో మానవుడు తన గొయ్యి తానే తవ్వుకుంటున్నాడేమో?...

అనేక నగ్నసత్యాల్నిగూర్చి ఆలోచిస్తూనే నిద్రపొయ్యాడు. భయానకమైన కలలేవో వొచ్చి, రెండుమూడుసార్లు నిద్రాభంగమైంది. కాని వాటినిగూర్చి ఆలోచించటం, మరింతబాధని తెలిసే వూరుకున్నాడు; ఊరుకోగలిగాడు!

## 23

మర్నాడు ఆఫీసుకు బయలుదేరేవేళ గోపయ్య వొచ్చాడు. పుస్తకాలు ఇస్తానని గత సాయింత్రం లలితతో అన్నమాట చప్పున జ్ఞాపకం వొచ్చింది. ఇంకా నయం - లలితే రాలేదు.

కొన్నాక చదివేందుకూడా తీరికలేక పడివున్న పుస్తకాల్ని తీసి దుమ్ముదులిపాడు. గోపయ్యను కుశలప్రశ్నలు వేశాడు. ఇంట్లో అందరూ బాగానే వున్నారట. చిట్టికింకా మంచి మాష్టరు ఎవరూ దొరకలేదట. లలితమ్మగారు ఇదివరకంత తరుచుగా రవణమ్మగారింటికి రావటం లేదట.

అంతా చెప్పి 'మీకు మంచి ఉద్యోగం దొరికిందంట బాబూ?' అన్నాడు వాడు.

వాడిదృష్టికి తనది చాలా గొప్ప ఉద్యోగమే మరి! తను కుర్చీలో కూర్చుని, పైన పంకా తిరుగుతూంటే కలంతో పనిచేయటమాయె! పారతీసుకొని నేల తవ్వటానికి పోల్చి చూసుకుంటున్నాడు వాడు...కాని తను పడే బాధ ఎవరికి తెలుసు?

'ఏదోలే!' అని చప్పరించి పుస్తకాలిచ్చాడు.

'వొస్తాను బాబూ!' అని వాడు వెళ్ళిపొయ్యాడు.

యీ పుస్తకాలిచ్చే వొంకతో లలిత మళ్ళీ తనను వెతుక్కుంటూ వొస్తుందేమోనని భయంవేసింది. 'పుస్తకాలు నీవే తీసుకొనిరా'అని గోపయ్యతో చెప్పివుంటే బాగుండేది...కాని అంతా మించిపోయింది.

ఐనా లలితకు లేనిభయం, తనకుదేనికి? తనకే తగినంత డబ్బువుంటే యీ

లలితను వేసుకొని పట్టణమంతా ఊరేగి, యీ జనాభామీద తన కసితీర్చుకునే వాడు కదా! అప్పుడు తానొక ఆదర్శజీవిగాకూడా పేర్కొన బడేవాడనేందుకు సందేహంలేదు. మనిషి వ్యక్తిత్వం అతని ప్రవర్తనమీద ఆధారపడి వుంటుందనుకుంటాం కాని, దూరం ఆలోచిస్తే ఎక్కువభాగం అతని సామాజిక స్థితిగతులమీద ఆధారపడి వుంటుందేమో!

యీ తర్కాలకూ, గడియారాలకూ సంబంధంలేదు కనుక త్వరత్వరగా ఆఫీసుకు వెళ్లాడు. సాధ్యమైనంతవరకూ శర్మగారిని తప్పించుకొని తిరగాలని నిశ్చయించుకున్నాడు. ఆయనమీద మండిపోతోంది కాని, పోట్లాడితే యీ ఉద్యోగం కాస్తాపోయి ఉభయభ్రష్టుత్వ మౌతుందని చచ్చినట్లు పడివున్నాడు; కాదు—అలా నటించేందుకు సిద్ధమయ్యాడు.

తనను చూడగానే శర్మగారు 'అట్లా ఉన్నారేం?' అన్నాడు మృదువుగా. గాయపరిచినవాళ్ళు మరిచిపోయినంత తేలిగ్గా, గాయపడిన వారు మరువలేరని ఆయనకు తెలియదేమో?

'ఏంలేదు...' అని నసిగాడు తను.

ఆ తరువాత పనిలో నిమగ్నమయ్యాడు. జన్మదిన సంచిక కాదుకాని, అది తన స్మృతి సంచికలాగేవుంది. ఎంతరాసినా తరగదు. ఏం రాయాలో తెలియదు. తెలుసుకునే వ్యవధి లేదు. ఒకపక్క విరగతొక్కుకుంటూ రావాలి. అలాగే యీ బండను లాగసాగాడు.

నాలుగు రోజులయ్యాక, ఒకనాడు తను వొస్తూండగా అవతలి పేవ్మెంట్ మీద లలిత కనిపించింది. ఆమె నవ్వుతూ, జారిపోతూన్న పమిటను సరిచేసుకుంటూవుంది; ఆమె పక్కనే నవనాగరికుడైన యువకుడు ఉన్నాడు. వెళ్తున్నవాడల్లా ఆగి, ఆ దృశ్యాన్ని పరిశీలనగా చూశాడు...సందేహం లేదు; లలిత అతన్ని రాచుకొని తిరుగుతోంది. ఆమె జీవితంలోకి వేరొక యువకుడొకడు ప్రవేశించాడని అర్థమైంది...ఇద్దరూ చెట్టాపట్టాలు వేసుకొని, అల్లంత దూరంలోవున్న కారులో కూర్చున్నారు...కారు కదలిపోయింది. అదృష్టవశాత్తు ఆమె తనను చూడ లేదు. ప్రపంచాన్నే మరిచి పోయినట్లుందామె!

నెత్తిన పిడుగుపడినట్లు, ఠప్పగా కూలిపోయినట్లయింది, తనపని. ఎన్నడూ చూడనంత జాజ్వల్యమానంగా వుందీనాడు లలితమొహం...కాని, వాడు...ఆయువకుడే అందుకు కారణమై వుంటాడనేది తెలుసుకో లేనంత దద్దమ్మకాదు తాను!

—లలితమీద మనసు మండిపడుతోంది. లలిత - తన స్వంతమని., ఆత్మబంధువని నమ్మిన లలిత, తన కళ్ళఎదుటనే పరాయి సొత్తుగా మారిపోతుందని ఎన్నడూ అనుకోలేదు కదా! మగువలు తమ మనసుల్ని ఎంత తేలిగ్గా, అనవసరంగా మార్చుకుంటారు! లలిత ఆత్మీయురాలు కాదని తాను నిర్ణయించుకున్న అనేక సమయాల్లో, తన అభిప్రాయం తప్పుగా నిరూపించిందామె. అందుకనే తానా భ్రమకు లోబడ్డాడు: అదే ఇప్పుడు బాధావహమైంది.

కాని తను నిజంగా లలిత బాగునే కోరినట్లయితే, ఆమె తనకు దూరమవటమే, కాకుండా, వేరొకరికి దగ్గరవటంకూడా అవసరమే! అలా జరిగినందుకు తాను ఆనందించాల్సిందిపోయి, యీర్ష్యతో కుమిలిపోతున్నాడు. ఇదివరలో ఆమెలో తాను చూడగలిగిన ఉన్నతాశయాలన్నీ నైచ్యంగా మారిపోతూన్నట్లు తోచటం, నిజానికి హాస్యాస్పదమే!

ఆమె తనకేమీ వాగ్దానాలు చేయలేదు; తననుంచి ఏ ప్రతిఫలాన్నీ ఆశించకుండానే తనలాటి నిరాధారుడికి అండగావుంది. ఆ నేరానికిగాను ఆమెను అపార్థం చేసుకొని తప్పుపట్టటం న్యాయమా? ఏమన్నా అర్థమున్నదా? తన ఇష్టప్రకారం చేసుకునేహక్కు ఆమెకు లేదా?

ఇలా ఆలోచిస్తూ నడిబజార్లో విగ్రహంలాగు నిలబడి పోవటం హాస్యాస్పదమనే సంగతి, తనను రాచుకుంటూ, తోసుకుంటూ చకచకా సాగిపొయ్యే మనుషులే జ్ఞాపకం చేస్తున్నారు. చప్పున తెలివి తెచ్చుకొని ఆఫీసుకు పరుగెత్తాడు. ఇక ఆనాడు ఏం రాశాడో తనకే తెలియదు; ప్రూఫుల్లో ఎన్ని తప్పులు దొర్లినవో, అసలు తనకింకా మతిపోకుండా ఎందుకున్నదో అర్థం కాకుండా నేగడిపాడు. (ఇంకావుంది)


నేడే చదవండి! అపూర్వమైన నవల!!

# కామేశ్వరి కథ

(ద్వితీయ ముద్రణ)

...'ఈ పుస్తకాన్ని చదివాక నీలాకాశంలోని నక్షత్రాలకు మల్లే నల్లని మెరసే పువ్వులతో కామేశ్వరి కనిపిస్తుందా అని లోకాన్ని ఆశగా గాలిస్తాము'

త్రివర్ణ ముఖచిత్రంతో 120 పేజీలు. అర్థరూపాయి. కొద్ది ప్రతులే వున్నవి. పధ్నాలుగణాలు మనియార్డర్ చేయువారికి రిజిస్టర్డు పోస్టులో పంపబడును. ముందు మీ అభిసారిక ఏజెంటును అడగండి.

కళాకేళీ ప్రచురణలు, సామర్లకోట.


Edited & Published by Dhanikonda Hanumantha Rao at Abhisarika Office, 4, Balu Mudali St., Madras-17. and Printed by M. Venkateswarlu at M. V. S. Press, 72, Govindappa Naicken St., Madras-1.

Regd No. M. 6516 ABHISARIKA (Telugu Monthly) Oct. '55

# అభిసారిక

సచిత్ర విచిత్ర మాసపత్రిక

సంపాదకుడు :

ధనికొండ హనుమంతరావు

★

శాస్త్రీయమైన లైంగిక వ్యాసాలతో, అత్యుత్తమ కథలతో, మనస్తత్వ వివరణలతో, శారీరక శాస్త్ర చర్చలతో, మీరు తెలుసుకోదగ్గ అనేక విషయాలతో, అందాలు చిందే త్రివర్ణ ముఖచిత్రంతో నెలనెలా వెలువడుతుంది.

ప్రతి సంచికా ఒక ప్రత్యేక సంచికే!

★

| | |
|---|---|
| సంవత్సర చందా : | రూ 6-0-0 |
| 6 నెలలకు చందా: | రూ 3-8-0 |

★

లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.

వివరాలకు :

అభిసారిక కార్యాలయం,
4, బాలుమొదలి వీధి,
మద్రాసు-17.

C. NARA... NAIR,
SHOP MERCHANT
36, HALLS RD EGMORE,
MADRAS-3.

Wrapper Printed at the Asian Printers, Madras-5.